ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



విశాఖ సిటీ

గురువారం 17 ఆగస్టు 2017



మహా సంగ్రామం

జీవీఎంసీ ఎన్నికలకు సన్నాహాలు • 81 వార్డులుగా విభజన • గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం

ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న మహా విశాఖ నగర పాలక సంస్థ (జీవీఎంసీ) ఎన్నికలకు రంగం సిద్ధమైంది. ఐదున్నరేళ్లుగా ప్రత్యేక అధికారి పాలనలో వున్న జీవీఎంసీలో కొత్తపాలక వర్గం కొలువుదీరబోతున్నది. అనకాపల్లి, భీమిలి మునిసిపాలిటీల విలీనంతో మొదలైన వివాదానికి రాష్ట్ర ప్రభుత్వం ఎట్టకేలకు ముగింపు పలకబోతున్నది. 2011 జనాభా లెక్కల ప్రకారం భీమిలి, అనకాపల్లితో కూడిన జీవీఎంసీ పరిధిలో వార్డుల సంఖ్యను నిర్ధారిస్తూ రాష్ట్ర పట్టణాభివృద్ధి, పురపాలకశాఖ బుధవారం జీవో నంబర్ 311 జారీ చేసింది. దీంతో ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో తొలి అడుగు పడినట్ట యింది. తాజా పరిణామంతో ఆశావహుల్లో ఒక్కసారిగా కోలాహలం ప్రారంభమైంది.



- అనకాపల్లి వైపు వున్న ఐదు గ్రామాలు విలీనం
- నగరానికి భీమిలికి మధ్య వున్న ఐదు గ్రామాలకు మినహాయింపు
- వార్డుల పునర్విభజనకు కసరత్తు మొదలు
- ఫైళ్ల బూజు దులుపుతున్న టౌన్‌ప్లానింగ్ అధికారులు
- అక్టోబర్ లేదా నవంబర్‌లో ఎన్నికలు?
- ఆశావహుల్లో కోలాహలం

(ఆంధ్రజ్యోతి/విశాఖపట్నం)

జీవీఎంసీకి చివరిసారిగా 2007లో ఎన్నికలు జరిగాయి. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మేయర్ పీఠాన్ని కైవసం చేసుకుంది. ఆ పాలకవర్గం గడువు 2012 ఫిబ్రవరి 25తో ముగిసింది. తర్వాత ఎన్నికలు నిర్వహించాల్సి వున్నప్పటికీ భీమిలి, అనకాపల్లి మునిసిపాలిటీలతోపాటు పది పంచాయతీలను జీవీఎంసీలో విలీనం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. అయితే విలీనాన్ని వ్యతిరేకిస్తూ ఆ రెండు మునిసిపాలిటీలకు చెందినవారితోపాటు అనకాపల్లి వైపు వున్న సలాపువానిపాలెం, వల్లూరు, తాడి, రాజులపాలెం, కొప్పాక పంచాయతీలు, భీమిలి వైపు వున్న కాపులుప్పాడ, చేపలుప్పాడ, జేవీ అగ్రహారం, నిడిగట్టు, నగరపాలెం పంచాయలకు చెందిన కొందరు కోర్టులో కేసులు వేశారు. దీంతో ఎన్నికల ...మిగతా 14వ పేజీలో

విశాఖ జనాభా 17,30,320	
అనకాపల్లి మునిసిపాలిటీ జనాభా 86,612	
భీమిలి మునిసిపాలిటీ జనాభా 54,865	
విలీనమైన ఐదు గ్రామాల జనాభా 9,889	
మొత్తం జీవీఎంసీ జనాభా 18,81,686	
వార్డులు 81	



14న 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన కథనం

భీమిలి నుంచే వార్డుల విభజన? గతంలోనే ప్రతిపాదనలు -వార్త 14లో..



ఇప్పటికే వెలసిన నిర్మాణాలు..

ప్రభుత్వ భూమికి ఎసరు

- కొండ పోరంబోకు స్థలం ఆక్రమణ
- నెల రోజులుగా పెరుగుతున్న నిర్మాణాలు
- పట్టించుకోని రెవెన్యూ అధికారులు
- చక్రం తిప్పుతున్న అధికార పార్టీ చోటా నేతలు
- రూ.కోట్లు విలువ చేసే స్థలం హాంఫట్

6

గణేష్‌పై సిట్ గురి

అనుచరుడికి 3.5 ఎకరాలు

అదుపులోకి తీసుకున్న సిట్



చంద్రశేఖర్‌రావు


ఒకటి, రెండు రోజుల్లో మరికొందరి అరెస్టుకు సిద్ధం

-వార్త 6లో..

- విచారణ అనంతరం మరికొందరి అరెస్టులు వుండే అవకాశం
- అతని ఆస్తులపై దృష్టిసారించాలని ఏసీబీకి లేఖ
- ఓ మంత్రి ఆశీస్సులతో 2005లో సర్వే శాఖ ఏడీగా నియామకం
- కుల ధ్రువీకరణపై ఫిర్యాదులు అందడంతో 15 రోజుల్లోనే పక్కనపెట్టిన ఉన్నతాధికారులు

(ఆంధ్రజ్యోతి/విశాఖపట్నం)

విశాఖ భూకుంభకోణంలో ఇప్పటికే సర్వే ఇన్‌స్పెక్టర్ గణేశ్వరరావును అరెస్టు చేయించిన సిట్ ఆ శాఖలో మరికొందరిపై దృష్టిసారించింది. భీమిలి మాజీ తహసీల్దారు బీటీవీ రామారావును ఇటీవల కస్టడీకి తీసుకుని నాలుగు రోజుల పాటు విచారించిన సిట్ అధికారులు సర్వే శాఖలోని ...మిగతా 6వ పేజీలో



కొడుకు గర్ల్‌ఫ్రెండ్ తల్లికి ప్రభుత్వ భూమి ఇదీ సర్వేయర్ గణేశ్ ఘనకార్యం -వార్త 6వ పేజీలో..

అర్హులకే అందేలా చూడాలని వినతి

నేతల సిఫారసులు నిలువరించాలంటున్న యువత

(ఆంధ్రజ్యోతి/విశాఖపట్నం)

రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తీపి కబురు అందించారు. నిరుద్యోగ యువతకు దసరా నుంచి భృతి అందించనున్నట్టు స్వాతంత్ర్య దినోత్సవ వేదికగా ప్రకటించారు. రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో దూసుకుపోయేలా చేస్తున్న సీఎం.. తమపైనా దృష్టిసారించడం ఎంతో ఆనందాన్నిచ్చిందని నిరుద్యోగ యువతీయువకులు పేర్కొంటున్నారు. భృతిని అందించే ప్రక్రియను వేగవంతం చేయాలని కోరుతున్నారు.



భృతితో భరోసా..

ముఖ్యమంత్రి ప్రకటనపై నిరుద్యోగుల్లో ఆనందం

నిరుద్యోగులకు వరం..



నిరుద్యోగ భృతి వల్ల రాష్ట్రంలోని నిరుపేద యువతకు ఎంతో మేలు జరుగుతుంది. ఆర్థిక ఇబ్బందులతో సతమత మవుతూ ప్రభుత్వోద్యోగాలకు ప్రయత్నిస్తున్న నాలాంటి వారికి కొండంత అండనిస్తుంది. నిరుద్యోగ యువకుడి కనీస అవసరాలను తీర్చేలా ఆ మొత్తం ఉంటే చాలా బాగుంటుంది.

ఎన్.మోహన్, బీటెక్, విజయనగరం

అర్హులకే అందాలి..



విద్యార్హలతను పరిగణనలోకి తీసుకుని అర్హులైన ప్రతి నిరుద్యోగికి భృతి అందేలా చూడాలి. రాజకీయ నాయకుల ప్రమేయం ఉండకూడదు. ఎటువంటి రికమండేషన్‌లకు తావు లేకుండా చూస్తే సీఎం ప్రకటన చరిత్రలో నిలిచిపోతోంది.

పి.కిశోర్, బీటెక్, శ్రీకాకుళం

సిఫారసులకు చోటుండకూడదు..



ప్రభుత్వ ఉద్యోగం కోసం ప్రయత్నిస్తున్నాను. నెలకు రూ.3000-5000 ఖర్చు పెట్టుకుని బయట చదివేందుకు ఇబ్బంది పడుతున్నాను. మాలాంటి వాళ్లకు భృతి అందిస్తే ఇబ్బందులు తప్పుతాయి. అయితే.. ప్రభుత్వ పథకాల్లో మాదిరిగా నేతల సిఫారసులకు తావు లేకుండా చూడాలి.

టి.ఝాన్సీ, బీటెక్, హెచ్‌బీ కాలనీ

నిరుద్యోగులకు తీపి కబురు



తల్లిదండ్రులపై ఆధార పడుతున్న మాకు దసరా నుంచి సీఎం అందించనున్న నిరుద్యోగ భృతి చేతి ఖర్చులతోపాటు ఉద్యోగ ప్రయత్నాలకు ఎంతగానో ఉపయోగపడుతుంది. పేద తల్లిదండ్రులకు భారం తగ్గుతుందని ఆశిస్తున్నాం. ప్రజా సంక్షేమం కోసం టీడీపీ పలు ప్రణాళికలను సిద్ధం చేసి వాటిని అమలు చేయడం ఆనందదాయకం

ప్రేమ్‌కిరణ్, ఆటోనగర్

నిరుద్యోగ భృతి వల్ల తన లాంటి ఎంతో మంది నిరుపేదలు స్వశక్తితో మరింతకాలం ప్రభుత్వ ఉద్యోగాలకు ప్రయత్నించే అవకాశం ఉంటుందని శ్రీకాకుళం జిల్లాకు చెందిన ఆర్.నాగరాజు అభిప్రాయపడ్డాడు. వయసు మీద పడుతున్న తల్లిదండ్రులపై ఆధారపడుతుండడం ఎవరికైనా ఇబ్బందిగా ఉంటుందని, సీఎం నిర్ణయం వల్ల ఎంతోమందికి కొంతలో కొంతైనా ఇబ్బంది తప్పుతుందని పార్వతీపురానికి చెందిన స్నేహాలత చెబుతున్నారు.



అర్హులకే అందాలి..

అర్హులకు మాత్రమే నిరుద్యోగ భృతి అందేలా చూడాలని పలువురు పేర్కొంటున్నారు. అనర్హులకు లబ్ధి చేకూరకుండా ఆధార్ లింక్ చేయాలని, బ్యాంక్ అకౌంట్ వివరాలు కూడా తీసుకోవాలని సూచిస్తున్నారు. ఉన్నత చదువు పూర్తి చేసి ఖాళీగా ఉన్న ప్రతి నిరుద్యోగికి భృతి ఇస్తే వారికి కొంత ఆధారం లభిస్తుందని పేర్కొంటున్నారు. కుటుంబ ఆర్థిక పరిస్థితిని కూడా పరిగణనలోకి తీసుకుంటే చాలావరకు అర్హులందరికీ మేలు చేకూరుతుందని అభిప్రాయపడుతున్నారు. అర్హులకు సక్రమంగా అందిస్తే ముఖ్యమంత్రికి రుణపడి ఉంటామని రాష్ట్రంలోని నిరుద్యోగ యువత చెబుతున్నారు.



ప్రైవేటు ఉద్యోగాలు చేసేవారు కూడా నిరుద్యోగులుగా నమోదు చేసుకునే ప్రమాదం ఉన్నందున నేపథ్యంలో అత్యంత పకడ్బందీగా వ్యవహరించి అసలైన నిరుద్యోగులకు న్యాయం చేయాలని వారంతా కోరుతున్నారు.

చాలా ఆనందంగా ఉంది



ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్న గొప్ప నాయకుడిగా చంద్రబాబునాయుడు చరిత్రలో నిలిచిపోతారు. నిరుద్యోగ యువతకు భృతి అందిస్తాననడం చాలా ఆనందంగా ఉంది. నిరుద్యోగ సమస్య కారణంగాకనీస అవసరాలకు కూడా తల్లిదండ్రులపై ఆధారపడుతున్న విద్యావంతులు ఎందరో ఉన్నారు. వారందరికీ భృతితో మేలు చేకూరుతుంది. **కె.శంకర్, గాజువాక**

తల్లిదండ్రులకు ఊరట



ఐటీఐలూ, ఇంజనీరింగ్, డిగ్రీలు, పీజీలు పూర్తి చేసి నిరుద్యోగ సమస్యతో సతమతమవుతున్న చదువుకున్న యువకులు ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసుకునేందుకు కూడా తల్లిదండ్రులపై ఆదారపడుతున్నారు. ముఖ్యమంత్రి అందజేసే భృతి బడుగు, బలహీనవర్గాలకు చెందిన తల్లిదండ్రులకు ఊరటనిస్తుంది.

కాకి మధు, వడ్లపూడి

సర్వే చేసి గుర్తించాలి..



నిరుద్యోగ భృతి అందించేందుకు సర్వే చేసి అర్హులను గుర్తించాలి. ఆధార్, బ్యాంకు ఖాతాల వివరాలను పరిగణనలోకి తీసుకునిఎంపిక చేయాలి. ప్రైవేటు ఉద్యోగాలు చేస్తూ నిరుద్యోగులమని చెప్పుకొనే ప్రమాదం ఉంది.

ఐ.హరీష్, పీజీ, విశాఖపట్నం

చరిత్రలో నిలిచిపోతారు..



కొన్నేళ్లుగా ఉద్యోగ ప్రయత్నంలో ఉన్నాను. ఇప్పటికీ ఇంటి వద్ద నుంచే కొంత మొత్తం తెచ్చుకుని వాడుకోవాలంటే ఇబ్బందిగా ఉంది. సీఎం నిరుద్యోగ భృతి వస్తే కొంతవరకైనా ఇంటిపై ఆధారపడడకుండా ఉండవచ్చు. నిరుద్యోగ భృతిని సక్రమంగా అందిస్తే దేశంలోనే గొప్ప సీఎంగా చంద్రబాబు చరిత్రలో నిలిచిపోతారు.

మజ్జి రాజశేఖర్, డిగ్రీ, విజయనగరం

ఆర్థిక ఇబ్బందులున్నవాళ్లకే..



ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నవారికే నిరుద్యోగ భృతిని అందించాలి. నిరుద్యోగి అన్న అంశమే కాకుండా వారి ఆర్థిక, జీవన స్థితిగతులను కూడా పరిగణనలోకి తీసుకోవాలి. ధనికుల పిల్లలకు నిరుద్యోగ భృతిని ఇవ్వడం వల్ల కలిగే ఉపయోగమేమీ ఉండదు.

బి.కవిత, బీఎస్సీ-బీఈడీ, కంచరపాలెం

పరిశీలించి అమలు చేయాలి..



ఇతర ప్రాంతాల్లో నిరుద్యోగ భృతిని అమలు చేస్తున్న తీరును పరిశీలించాలి. అక్కడ ఉన్న లోపాలు, లోటు పాట్లును గుర్తించి ఇక్కడ అవి తలెత్తకుండా కట్టుదిట్టంగా అమలు చేయాలి. అసలైన నిరుద్యోగులకు, పేదలకు న్యాయం జరగాలి.

పి.తేజేశ్వరి, బీకాం, అక్కయ్యపాలెం

రిజర్వేషన్లు పెట్టొద్దు.



నిరుద్యోగ భృతిలో కూడా రిజర్వేషన్లు పెట్టకుండా చూడాలి. రిజర్వేషన్లు పెడితే చాలామందికి అన్యాయం జరుగుతుంది. ప్రతిఒక్కరికీ న్యాయం జరిగేలా ముఖ్యమంత్రి చొరవ తీసుకోవాలి. సక్రమంగా అమలు చేస్తే ఈ నిర్ణయం చిరస్థాయిగా నిలిచిపోతుంది

పి.మౌనిక, ఎంబీఏ, మద్దెలపాలెం



ఆ ఒక్కడు సెలవు పెడితే తాళమే

ఆర్కైవ్స్ విభాగం ప్రాంతీయ కార్యాలయం పరిస్థితి



ఆర్కైవ్స్ విభాగం ప్రాంతీయ కార్యాలయం, ఇన్‌సెట్‌లో తాళం వేసి ఉన్న దృశ్యం

విశాఖపట్నం, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి) : ఒక ఉద్యోగి సెలవు పెడితే కార్యాలయం మూసేస్తారా... వినడానికి విచిత్రంగానే ఉన్నా.. నగరంలోని రాష్ట్ర ఆర్కైవ్స్ ప్రాంతీయ కార్యాలయం పరిస్థితి మాత్రం ఇదే. ప్రభుత్వ భూమి రికార్డులు భద్రపరచడానికి ఆర్కైవ్స్ విభాగం పనిచేస్తోంది. నగరంలోని ఈ విభాగం ప్రాంతీయ కార్యాలయం బుధవారం తెరుచుకోలేదు. ఇక్కడ పనిచేస్తోన్న ఒకేఒక్క ఉద్యోగి అతని సొంతూరు అనంతపురం వెళ్లడమే ఇందుకు కారణం. ప్రాంతీయ కార్యాలయంలో పని చేస్తున్న ఆ ఒక్క ఉద్యోగి సెలవు పెడితే కార్యాలయం తలుపులు తీసే నాథుడు కూడా లేడు. విచిత్రమేమిటంటే సదరు ఉద్యోగి అనంతపురం నుంచి విశాఖకు డిప్యూటేషన్‌పై వచ్చారు. రాష్ట్ర విభజన తరువాత ఇక్కడ వున్న ఒక్క ఉద్యోగి 2014లో పదవీ విరమణ చేయడంతో తిరుపతి నుంచి ఓ మహిళా ఉద్యోగిని విశాఖకు బదిలీ చేశారు. ఆమె కూడా పదవీ విరమణ చేయడంతో అనంతపురం నుంచి మరో ఉద్యోగిని డిప్యూటేషన్‌పై పంపారు.

నేడు ఐటీఐ రెండో విడత కౌన్సెలింగ్

కంచరపాలెం : జిల్లాలో ఉన్న అన్ని ప్రభుత్వ, ప్రైవేటు ఐటీఐల్లో మిగులు సీట్లకు సంబంధించి గురువారంరెండో విడత కౌన్సెలింగ్‌ను నిర్వహించనున్నట్టు ఐటీఐ ప్రిన్సిపాల్ ఆర్వీ.రమణ పేర్కొన్నారు. గురువారం ప్రభుత్వ ఐటీఐలు, శుక్రవారం ప్రైవేటు ఐటీఐలకు కౌన్సెలింగ్ ఉంటుందన్నారు. కంచరపాలెంలోని ప్రభుత్వ పాత ఐటీఐలో కౌన్సెలింగ్ జరుగుతుందని, అభ్యర్థులు అన్ని ధ్రువపత్రాలతో హాజరుకావాలని రమణ సూచించారు.

ముగిసిన కృష్ణాష్టమి వేడుకలు



ఇస్కాన్ మందిరంలో దేవతామూర్తులు



అభిషేకం చేస్తున్న హరేకృష్ణ మూమెంట్ సభ్యులు

ఎండాడ : సాగర్‌నగర్ ప్రాంతంలో ఉన్న ఇస్కాన్‌లో మూడు రోజులుగా నిర్వహిస్తున్న శ్రీకృష్ణాష్టమి వేడుకలు బుధవారంతో ముగిశాయి. ఆఖరి రోజు బుధవారం ఇస్కాన్ సంస్థ వ్యవస్థాపకులు శ్రీల ప్రభుపాదుల జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తొలుత మందిరంలోని దేవతామూర్తులకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శ్రీల ప్రభుపాదుల వారు చేపట్టిన కార్యక్రమాలను ఇస్కాన్ నగర శాఖ అధ్యక్షుడు సాంబదాస్, మాతాజీ నితాయి సేవినిలు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రవచనకర్త ఎంవీ రాజశేఖర్, ఇస్కాన్ జీవితకాల సభ్యులు పాల్గొన్నారు.

హరేకృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో నందోత్సవం

ఎంవీపీకాలనీ : ఎంవీపీకాలనీ ఆళ్వార్‌దాస్ మైదానంలో హరేకృష్ణమూవ్‌మెంట్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన నందోత్సవం భక్తులకు ఆధ్యాత్మికానందాన్ని కలిగించింది. కార్యక్రమంలో శ్రీకృష్ణునికి మహా అభిషేకం చేశారు. పలు రకాల పిండి వంటలను నివేదించి నందోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్య భక్తులు పాల్గొన్నారు.

వాహనాలకు ప్రత్యేక స్థలం కేటాయించాలి

రోడ్డు భద్రతా కమిటీతో జరిగిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ ప్రవీణ్‌కుమార్



సమావేశంలో పాల్గొన్న కలెక్టర్, ఎస్పీ, జీవీఎంసీ కమిషనర్ తదితరులు

విశాఖపట్నం : జిల్లాలో రహదారులపై వాహనాలు నిలిపేయడంతో తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రతి మండలంలో వాహనాలు నిలిపేందుకు ప్రత్యేక స్థలాన్ని కేటాయించాలని కలెక్టర్ ప్రవీణ్ కుమార్ ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో ఆయన రోడ్డు భద్రతా కమిటీతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసు, జాతీయ రహదారులు, జీవీఎంసీ, ఆర్‌టీసీ, ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో వాహన డ్రైవర్లకు కనిపించే విధంగా ప్రత్యేక భద్రతా బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రోడ్డు పనులను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. జాతీయ రహదారుల పక్కన డాబాలవద్ద అనధికారంగా పెద్ద వాహనాలు నిలుపుతున్నారని, అటువంటి వాహనాలు నిలిపేందుకు ప్రత్యేక స్థలాలు కేటాయించాలని ఆయా మండలాల తహసీల్దార్లకు లేఖలు రాయాలన్నారు. రవాణాశాఖ ఉప కమిషనర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఏప్రిల్ నుంచి ఆగస్టు నెలలో వివిధ కేసులకు సంబంధించి అతివేగం, మొబైల్ మాట్లాడుతూ డ్రైవింగ్, హెల్మెట్ లేని ప్రయాణ, ఓవర్‌లోడ్, డ్రంక్ అండ్ డ్రైవ్, లైసెన్సు లేనివారిపై మొత్తం 16,116 కేసులు నమోదు చేశామని తెలిపారు. సమావేశంలో ఎస్పీ రాహుల్‌దేవ్ శర్మ, జీవీఎంసీ కమిషనర్ హరినారాయణ్, అడిషనల్ సీపీ ఫకీరప్ప, ట్రాఫిక్ అడిషనల్ సీపీ మహేంద్ర పాత్రుడు, ట్రామాకేర్ నోడల్ అధికారి డా.వరప్రసాద్, జాతీయ రహదారులు, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి, ఆర్‌టీసీ అధికారులు పాల్గొన్నారు.

వినాయక మండపాలకు అనుమతి తప్పనిసరి

- ఏసీపీ కార్యాలయాలు లేదా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు
- నగర పోలీసు కమిషనర్ యోగానంద్





మాట్లాడుతున్న సీపీ, పాల్గొన్న అధికారులు

అక్కయ్యపాలెం : వినాయక చవితి మండపాల ఏర్పాటుకు ఉత్సవ కమిటీలు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని నగర పోలీసు కమిషనర్ యోగానంద్ అన్నారు. నవరాత్రి ఉత్సవాలు సక్రమంగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై జీవీఎంసీ కమిషనర్, డీసీపీలు, ఏసీపీలు, ఇతర శాఖల అధికారులు, ఉత్సవ కమిటీలతో బ్యారెక్స్‌లోని పోలీసు సమావేశమందిరంలో బుధవారం ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక చవితి నిర్వహించేందుకు ఉత్సవ కమిటీ వారు సంబంధిత ఏరియా ఏసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రూమ్‌లో లేదా www.ganesh.vizag.co వెబ్‌సైట్‌లో ముందస్తు అనుమతి పొందాలన్నారు. ఈ నెల 18వ తేదీ నుంచి అనుమతులు జారీ చేస్తామని చెప్పారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి విగ్రహాలను ఉపయోగించాలని సూచించారు. పార్కు హోటల్ నుంచి కోస్టల్ బ్యాటరీ వరకు నిమజ్జనంపై నిషేధం ఉందన్నారు. బలవంతపు చందా వసూళ్లు, దర్శనం టికెట్ల విక్రయంపై ఫిర్యాదులు వస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఊరేగింపు సమయంలో అశ్లీల నృత్యాలు చేసినా, బాణసంచా కాల్చిన చర్యలు తప్పవన్నారు. ఫిషింగ్ హార్బర్, స్పిల్ వే జెట్టి, పెదవాల్తేరు జాలారిపేట, రుషికొండ, అప్పికొండ, భీమిలీ బీచ్, గోస్తని ప్రాంతాల్లో మాత్రమే నిమజ్జనం చేయాలని చెప్పారు.

పండిట్, పీఈటీ బదిలీల కౌన్సెలింగ్ రేపు

విశాఖపట్నం : తెలుగు, హిందీ పండిట్‌లు, పీఈటీల బదిలీలకు సంబంధించి శుక్రవారం జిల్లా పరిషత్‌లో కౌన్సెలింగ్ జరుగుతుందని జిల్లా విద్యాశాఖాధికారి నాగమణి తెలిపారు. ఉదయం పది నుంచి ఒంటి గంట వరకు తెలుగు పండిట్‌లకు, మధ్యాహ్నం రెండు నుంచి మూడు గంటల వరకు హిందీ పంటిట్‌లకు, తరువాత పీఈటీలకు కౌన్సెలింగ్ జరగనుందని పేర్కొన్నారు.

ఫీజు చెల్లింపునకు 31 తుది గడువు

విశాఖపట్నం : ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు హాజరు కావాలనుకునే ప్రైవేటు విద్యార్థులు హాజరు పట్టి కోసం ఈ నెల 31 లోగా వెయ్యి రూపాయలు రుసుము చెల్లించాలని బోర్డు ఆఫ్ ఇంటర్మీడియట్ ఆర్ఐవో ఓ ప్రకటనలో తెలిపారు. అపరాధ రుసుము రూ.200తో సెప్టెంబర్ 11వ తేదీ వరకు గడువు ఉందని పేర్కొన్నారు. వెయ్యి రూపాయల ఫీజును బోర్డు ఆఫ్ ఇంటర్మీడియట్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ పేరు మీద ఆంధ్రాబ్యాంకులో డీడీ తీయాలని సూచించారు. మరింత సమాచారం కోసం సమీపంలోని కళాశాల ప్రిన్సిపాల్‌ను సంప్రదించాలన్నారు.

ఏయూ ఓషనోగ్రఫీ విభాగానికి మూడు ప్రాజెక్టులు

ఎంవీపీకాలనీ : ఆంధ్రవిశ్వవిద్యాలయం మెటీరియాలజీ అండ్ ఓషనోగ్రఫీ విభాగానికి రూ.కోటి విలువైన మూడు ప్రాజెక్టులు లభించాయని ప్రిన్సిపల్ ఇన్విస్టిగేటర్ ఆచార్య కేవీఎస్ఆర్ ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. సాగరతీరంలో ప్రమాదకరమైన వాటర్ కరెంట్స్‌పై ఫోర్‌క్యాస్టింగ్ ఆఫ్ రిప్ కరెంట్స్, నాసా, ఇస్రో 2020లో ప్రయోగించే శాటిలైట్ లాంచ్ ప్రాజెక్టులతో పాటు సౌండ్ ప్రాపగేషన్ లూజెస్ టు అండర్‌స్టాండ్ ది మూవ్‌మెంట్ ఆఫ్ అండర్‌వాటర్ ఆబ్జెక్ట్స్ ఇన్ ది షాలో రీజియన్స్ ఆఫ్‌ది ఓషన్స్ ప్రాజెక్టును నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

నేడు ఇంటర్ నాలుగో విడత అడ్మిషన్లు

విశాఖపట్నం : ఇంటర్మీడియట్‌లో జనరల్, వృత్తి విద్యా కోర్సులలో నాలుగో విడిత అడ్మిషన్లు 17వ తేదీ నుంచి జరుగుతాయని బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఆర్ఐవో ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 31లోగా అడ్మిషన్లు పూర్తి చేస్తామన్నారు. ప్రభుత్వం కల్పించిన రిజర్వేషన్ల ప్రకారం అడ్మిషన్లు పూర్తి చేస్తామని తెలిపారు.

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, ఉత్సవాలు... తదితర కార్యక్రమాల వివరాలను మాకు తెలపండి

విలేకరుల ఫోన్ నంబర్లు

భీమునిపట్నం	9440608900	పద్మనాభం	9866067849
భీమిలి రూరల్	9490300587	తగరపువలస	9440527387
ఆనందపురం	9440133294	సాగర్‌నగర్	7396085775
మధురవాడ	9440326758	సింహాచలం	9397870137
ఎండాడ	7794841122	పీఎం పాలెం	9440131379
		కొమ్మాది	9441663044

హలో... ఆంధ్రజ్యోతి

మీ స్థానిక సమస్యలను ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు ఈ కింది నంబర్‌కు తెలియజేయవచ్చు.
9848212243 ikm.krishnamurty@gmail.com

డంపింగ్ యార్డులను తలపిస్తున్న ఖాళీ స్థలాలు

మధురవాడ దరి మిధిలాపురి వుడాకాలనీలోని ఖాళీ స్థలాలు డంపింగ్ యార్డులను తలపిస్తున్నాయి. స్థలాల యజమానులు వేరే ప్రాంతంలో ఉండడం వల్ల వీటిని పట్టించుకోకుండా అలాగే వదిలిపెట్టారు. దీంతో ఖాళీ స్థలాల్లో పిచ్చి మొక్కలు, ముళ్లతుప్పలు ఏపుగా పెరిగిపోయాయి. దీంతో విషపురుగులు రాత్రి వేళల్లో రోడ్డుపైకి వస్తున్నాయి. అధికారులు వీటిపై దృష్టి సారించి తగు చర్యలు చేపట్టాలని కోరుతున్నాను.

-టి.ఎల్.పార్వతి, వుడాకాలనీ

క్లిక్.. పోస్ట్

Click.. Post

మీ దృష్టికి వచ్చిన సామాజిక సమస్యను ఫొటో తీసి వాట్సాప్ ద్వారా ఆంధ్రజ్యోతికి పంపవచ్చు. సమస్య గురించి క్లుప్తంగా వివరాలతోపాటు మీ పేరు, ప్రాంతం తప్పనిసరిగా తెలియజేయాలి. వాట్సాప్ నంబర్: 7013642413

రహదారికి మరమ్మతులు చేపట్టాలి



జీవీఎంసీ నాలుగో వార్డు పరిధి పీఎంపాలెం ఆఖరు బస్టాపు దగ్గర షిప్ యార్డు కాలనీలో విద్యుత్తు పోల్ నంబర్ 93/ఎ8/1 నుంచి 93/ఎ8/4 వరకు రహదారి అధ్వానంగా ఉంది. కాలనీ ఏర్పాటు దశలో వేసిన మట్టి రోడ్డు పూర్తిగా శిథిలమైంది. రోడ్డుపై గోతులు పడి రాళ్లు తేలాయి. వర్షం కురిస్తే రోడ్డు బురదమయమవుతోంది. ఈ రోడ్డుపై రాక పోకలు సాగించేందుకు పాదచారులు, వాహనచోదకులు ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని మార్లు రోడ్డు ప్రమాదానికి గురవుతున్నారు. జీవీఎంసీ అధికారులు స్పందించి రహదారికి మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నాం.

-కె.ఉమామహేశ్వరి, షిప్‌యార్డు కాలనీ

నేడు స్వయం ఉపాధి రుణాల లబ్ధిదారుల ఎంపిక

పీఎంపాలెం : కాపు, మైనారిటీ, బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాల నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి రుణాలు అందించేందుకు లబ్ధిదారుల ఎంపిక కార్యక్రమం గురువారం నిర్వహిస్తున్నట్టు జోనల్ కమిషనర్ పి.ఎం.సత్యవేణి తెలిపారు. మధురవాడ జోనల్ కార్యాలయంలో ఉదయం 10 గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. ఎస్‌బీఐకు ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు విద్యార్హత, ఆదాయ, కుల ధ్రువీకరణ పత్రాలతో హాజరుకావాలని కోరారు.

నేడు భీమిలి మండల సమావేశం

భీమునిపట్నం: భీమిలి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం గురువారం మధ్యాహ్నం 3 గంటలకు నిర్వహిస్తున్నట్టు మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె.హరిప్రసాదరావు తెలిపారు.ఎంపీపీగా యరబాల కృష్ణవేణి పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారిగా జరుగుతున్న ఈ సమావేశానికి ఆమె అధ్యక్షత వహించనున్నారన్నారు.

శిల్పారామంలో నైట్ బజారుకు మంగళం

ఆదరణ లేక మూతపడిన స్టాళ్లు

మధురవాడ : పర్యాటక కేంద్రం మధురవాడ శిల్పారామంలో అట్టహాసంగా ప్రారంభమయిన నైట్‌బజార్ ఆదరణ లేక మూతపడింది.హైదరాబాద్ శిల్పారామంలో ప్రజాదరణ పొందిన నైట్‌బజార్ విశాఖకూ విస్తరింప చేయాలని అప్పటి శిల్పారామం అధికారులు సుమారు ఆరేళ్ల కిందట మధురవాడ శిల్పారామంలో దీన్ని ప్రారంభించారు. దీని కోసం 12 స్టాళ్లు నిర్మించారు. రాత్రివేళల్లో పాలనురుగు లాంటి వెలుతురు కోసం అధునాతన లైట్లు వేయించారు. శిల్పారామం మూసివేసే సమయాన్ని కూడా రాత్రి 10 గంటల వరకు పెంచినప్పటికీ ఆశించిన స్థాయిలో కొనుగోలుదారులు రాలేదు.దీంతో నైట్‌బజార్‌లో దుస్తులతో పాటు మహిళల అలంకరణ సామగ్రి, ఇంటీరియల్ డెకరేషన్ వస్తువుల విక్రయాలు నిలిచిపోయాయి.

ఐటీరంగంపై ఆధారపడడమే..

శిల్పారామంలో నైట్‌బజార్‌ను పూర్తిగా ఐటీరంగంపై ఆధారపడిన ఉద్యోగులు కోసమే ప్రారంభించారు. కాని నిర్వాహకుల అంచనాలు తారుమారయ్యాయి.శిల్పారామానికి ఐటీ నిపుణులు, ఉద్యోగుల తాకిడి తక్కువగా ఉండడంతో పాటు వీరుకూడా నగరంలోని షాపింగ్‌లకు వెళ్లడం తదితర కారణాలతో ఇది మూలకు చేరింది.దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో 12 స్టాళ్లలో ఎనిమిదింటిని వివిధ ఉత్పత్తుల విక్రయించేవారికి ఇచ్చారు. సక్రమంగా వ్యాపారం జరగకపోవడంతో ఆ స్టాళ్లు కూడా తెరుచుకోవడం లేదు.



శిల్పారాయంలో మూతపడిన స్టాళ్లు

రోడ్డుపైనే వంటా వార్పు... బస్సులోనే బస

అప్పన్న దూర ప్రాంత భక్తుల ఇక్కట్లు

వసతి కల్పించని అధికారులు

సింహాచలం,ఆగష్టు14: భక్తుల వసతుల కల్పనకే అధిక ప్రాధాన్యం ఇస్తున్నామంటూ ప్రకటనలు గుప్పిస్తున్న దేవస్థానం అధికారుల మాటలకు చేతలకు పొంతన ఉండడం లేదు. సింహాద్రినాథుడి దర్శనానికి దూర ప్రాంతాల నుంచి టూరిస్ట్ బస్సుల్లో వచ్చే భక్తులకు ఇబ్బందులు తప్పడం లేదు. సింహాచలం చేరుకుని వంటా వార్పు చేసుకుని కొండ మీదకు వెళ్దామనుకునే భక్తులకు కాస్తంత నీడను కల్పించడంలో దేవస్థానం అధికారులు పూర్తిగా విఫలమయ్యారు. కొండదిగువ వారాంతపు సంత జరిగే ప్రాంతంలో గతంలో ఉండే భవనాన్ని ఆంధ్రాబ్యాంకు, ఎస్‌బీఐలకు అద్దె ప్రాతిపదికన కేటాయించారు. దీంతో అప్పటి వరకు భక్తుల ఏకైక నీడ కాస్తా కోల్పోయారు. ఆ విధంగా జరిగి సుమారు రెండేళ్లు కావస్తున్నా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడంలో దేవస్థానం అధికారులు శ్రద్ధ చూపకపోవటంతో భక్తులు దుమ్ము,.దూళి మధ్య రోడ్లపైనే వంటా వార్పు చేసుకుని భోజనాలు చేస్తున్నారు. రాత్రి వేళల్లో బస్సులోనే బస చేస్తున్నారు. భక్తుల సంఖ్య గణనీయంగా పెరుగుతున్నా, హుండీలలో కానుకల రూపంలో నెలకు రూ.కోటికి తగ్గకుండా ఆదాయం వస్తున్నా, దూర ప్రాంత భక్తులకు వసతి కల్పించడంలో దేవస్థానం అధికారులు విఫలమయ్యారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.



ఆరుబయట భోజనాలు చేస్తున్న భక్తులు

రహదారిపై భవన నిర్మాణ సామగ్రితో ఇక్కట్లు

తగరపువలస : రాజవీధిలో భవన నిర్మాణ సామగ్రిని రోడ్డుపైన వేయడం వల్ల రాకపోకలకు ఆటంకాలు ఎదురవుతున్నాయి. రోడ్డుపై ఇష్టానుసారంగా ఇసుక, ఇటుక, పిక్క దిగుమతి చేయడంతో పాదచారులు, వాహనచోదకులు రాకపోకలకు అవస్థలు పడుతున్నారు. రాజవీధిలో ఉన్న అమ్మవారి సతకంపట్టు ప్రాంతంలో రోడ్డుపై డంప్ చేసిన భవన నిర్మాణ సామగ్రితో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ ప్రధాన రహదారిని ఆనుకుని సందుల్లో భవన నిర్మాణాలు చేపట్టినా ఇబ్బందులు తప్పడం లేదు. ఇక్కడ రోడ్డుపై భవన నిర్మాణ సామగ్రి డంప్ చేసి సందుల్లోకి పనివారి చేత తరలిస్తున్నారు. దీని వల్ల ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతుంది. జీవీఎంసీ అధికారులు స్పందించి రోడ్డుపై భవన నిర్మాణ సామగ్రి డంప్ చేయకుండా ఇళ్ల యజమానులను ఆదేశించాలని పలువురు కోరుతున్నారు.



రాజవీధి రహదారిపై భవన నిర్మాణ సామగ్రి

డీఈఐ సెంటర్‌లో ఎలక్ట్రానిక్స్ డిప్లొమా కోర్సు

విశాలాక్షినగర్: విశాలాక్షినగర్ దయాళ్‌బాగ్ ఎడ్యుకేషనల్ ఇన్‌ఫర్మే షన్ సెంటర్ (డీఈఐ)లో మూడేళ్ల డిప్లొమా ఇన్ ఎలక్ట్రానిక్ కోర్సును ప్రవేశపెడుతున్నట్లు సెంటర్ ఇన్ చార్జి టి.రమాసీత ఒక ప్రకటనలో తెలిపారు. 10వ తరగతి లేదా అంత కు మించి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు ఈ కోర్సులో ప్రవేశానికి అర్హులని తెలిపారు. ఈ నెల 20వ తేదీ ఉదయం 10 గంటలకు సెంటర్‌లో ప్రవేశ పరీక్ష, జరుగుతుందని తెలిపారు.

నేడు బంగారమ్మ పండగ

ఎండాడ : జీవీఎంసీ ఆరో వార్డు పరిధి దసపల్లా లేఅవుట్ ప్రాంతంలో గల బంగారమ్మ అమ్మవారి పండగను గురువారం నిర్వహిస్తున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు ఉప్పూలూరి నారాయణరావు తెలిపారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు.

పండ్లు, రొట్టెలు పంపిణీ

భీమునిపట్నం: చిట్టివలస క్రిస్టియన్ పేట లండన్ మిషన్ చర్చి ట్రస్ట్ నూతనంగా ప్రారంభించిన సందర్భంగా భీమిలి ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పాలు, పండ్లు, రొట్టెలు బుధవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ ఛైర్మన్ బిషప్, ట్రస్టీలు రెవరండ్ డాక్టర్ ఎం.సుబ్బారావు, జాకబ్, ఎస్.ఆశీర్వాదం, ఎస్.కృష్ణారావు, ఎస్.విలియమ్స్, సీహెచ్.థామస్, పులి ప్రకాష్, ఆస్పత్రి సిబ్బంది, సంఘ విశ్వాసులు పాల్గొన్నారు.

సెక్యూరిటీ గార్డుకు రక్షణేదీ?

ఎగిరిపోయిన షెల్టర్ పైకప్పులు

ఎండా వానలకు ఇక్కట్లు



ఘాట్‌రోడ్డులో గార్డు పాయింట్

సింహాచలం : సింహగిరికి వెళ్లే మార్గంలో తుది యూ మలుపు వద్ద విధులు నిర్వహించే గార్డు షెల్టర్ పైకప్పు రేకులు ఎగిరిపోవడంతో ఎండా వానలకు ఇబ్బందులు పడుతున్నారు. ఈ మలుపు వద్ద వాహనచోదకులకు సిగ్నల్ అందించే గార్డులు రెండు షిఫ్టుల్లో పనిచేస్తారు. పెద్ద వర్షం కురిస్తే నిలువ నీడ లేక తడిసిపోవాల్సిందే. దేవస్థానం సాంకేతిక శాఖ అధికారులు దీనిపై దృష్టిసారించాల్సి ఉంది.

నేడు లలితపీఠం లో కవితాగోష్ఠి

విశాఖపట్నం : విశాఖ సాహితి ఆధ్వర్యంలో ఈ నెల 17న సాయంత్రం 6 గంటలకు శ్రీలలితపీఠం ఆవరణలో దేశ భక్తిపై కవితా గోష్ఠి కార్యక్రమం నిర్వహించనున్నట్టు సంస్థ కార్యదర్శి ఒక ప్రకటనలో తెలిపారు.

సినిమా గైడ్

తగరపువలస

తాతా: మాయా మహల్

చిట్టివలస

సప్తగిరి: ఫిదా

గణేష్: గౌతమ్ నంద

మధురవాడ

దుర్గ: నక్షత్రం

కే 3 కాలనీవాసుల సమస్యలపై చర్చ

కొమ్మాది: స్థానిక కే 3 కాలనీలో నెలకొన్న సమస్యలపై బీజేపీ నేతలు సమావేశం నిర్వహించారు. కాలనీలో బుధవారం నిర్వహించిన ఈ సమావేశంలో బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రమోద్ చక్రవర్తి, పార్టీ నగర కార్యదర్శి రవీంద్ర రెడ్డి, పార్టీ నాలుగో వార్డు అధ్యక్షుడు మళ్ల రాంబాబు, నగర మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు ప్రశాంతి పాల్గొన్నారు. కాలనీవాసులు గతంలో వినాయక ఆలయం నిర్మించి పూజలు చేస్తున్నారు. ఆ స్థలంలో కమ్యూనిటీ హాల్ నిర్మించేందుకు నిధులు మంజూరు చేయడంతో కాంట్రాక్టర్ ఆలయాన్ని తొలగించే ప్రయత్నం చేశాడు.ఆ ప్రయత్నాన్ని కాలనీవాసులు అడ్డుకున్నారు. నిత్యపూజలు చేస్తున్న ఆలయాన్ని ఎలా తొలగిస్తారని ప్రశ్నించారు. సమావేశానికి వారు హాజరై ఆలయాన్ని తొలగించకుండా కమ్యూనిటిహాల్ నిర్మిచేలా చూడాలని బీజేపీ నాయకులను కోరారు. కాలనీకి కమ్యూనిటీ హాల్ ముఖ్యమేనని, అలాగే వినాయకుడి విగ్రహాన్ని తొలగించడానికి తాము వ్యతిరేకమని, ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి ఆలయాన్నితొలగించకుండా ప్రత్యామ్నాయ మార్గాలను చేపట్టాలని కోరారు. అపారిశుధ్యం పేరుకుపోవడంతో నానా ఇబ్బందులు పడుతున్నామని, దీనిపై దృష్టిసారించాలని కొందరు మహిళలు కోరారు.

బీఎన్‌ఆర్ కాలనీవాసుల ఆందోళన

పీఎంపాలెం : జీవీఎంసీ 3వ వార్డు తోటగరువు బీఎన్‌ఆర్ కాలనీ వాసులు మధురవాడ జోనల్ కార్యాలయం ఆవరణలో బుధవారం ఆందోళన చేపట్టారు. తమ కాలనీలో ఏ చిన్న పని మొదలుపెట్టినా అధికార పార్టీకి చెందిన కొందరు ముడుపులు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారని, లేకుంటే తమ కాలనీకి ప్రభుత్వపరంగా వచ్చే రాయితీలు నిలుపుదల చేస్తామని బెదిరిస్తున్నారని ఆరోపించారు. ఈ మేరకు కాలనీ ప్రతినిధులు శంకరరావు, వరదరాజులు, చిట్టి మణి తదితరులు జోనల్ కమిషనర్ సత్యవేణికి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు.

దళితులపై అనుచిత వ్యాఖ్యలు తగదు

భీమునిపట్నం(రూరల్): దళితులపై రాష్ట్ర మార్కెటింగ్ శాఖ మంత్రి ఆదినారాయణరెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదని దళిత కులాల సంక్షేమ సంఘం పేర్కొంది. మండలం తాళ్లవలసలో బుధవారం జరిగిన సమావేశంలో సంఘం అధ్యక్షుడు పతివాడ రాంబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దళితులతో ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తోందని దుయ్యబట్టారు. సమావేశంలో దళిత నాయకులు సామంతుల సత్తిరాజు, పందిరి కన్నారావు, గుడివాడ అప్పలరాజు, ఉప్పాడ నాగేశ్వరరావు బోని నర్సింగరావు, సియాద్రి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం



ఉపాధ్యాయులను సన్మానించిన దృశ్యం

పద్మనాభం: మండలంలోని మద్ది గ్రామం జడ్పీ ఉన్నత పాఠశాల నుంచి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు బుధవారం నిర్వహించిన వీడ్కోలు సభలో ఘనంగా సన్మానించారు. ఈపాఠశాలలో పని చేసిన కె.శ్రీను, బి.రామునాయుడు, ఎల్.అప్పారావు, ఎస్.నాయుడు, ఎం.విశ్వేశ్వరరావు, కె.ఉమామహేశ్వరరావు తదితర ఉపాధ్యాయులు ఇటీవల బదిలీపై పలు పాఠశాలలకు వెళ్లారు. ఇప్పటి వరకు తమ పాఠశాలలో వారు విశిష్టమైన సేవలు అందించినందున వారిని పూలమాలలు, దుస్సాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు కె.నగేష్‌కుమార్, వైసీపీ అధ్యక్షుడు కె.రాంబాబు, ప్రధానోపాధ్యాయుడు ఎం.సన్యాసిరావు, ఆసర స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకుడు ఆర్.జగదీష్‌బాబు, విద్యాకమిటీ చైర్‌పర్సన్ బి.ఈశ్వరమ్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



విగ్రహాలకు రంగులు అద్దుతున్న రాజస్థాన్ కళాకారులు

చవితికి వినాయక విగ్రహాలు సిద్ధం

సంగివలసలో రాజస్థాన్ కళాకారుల తయారీ

ఆర్డర్లకు అనుగుణంగా వివిధ సైజుల్లో ప్రతిమలు

తగరపువలస: అందమైన, ఆకర్షణీయమైన వినాయక విగ్రహాలు చవితి పూజలకు సిద్ధమయ్యాయి. రాజస్థాన్ నుంచి కుటుంబాలతో సహా వచ్చిన కళాకారులు తగరపువలస సమీప సంగివలస జాతీయ రహదారిని ఆనుకుని గుడారం ఏర్పాటు చేసుకున్నారు. రెండు నెలలుగా విగ్రహాల తయారీ పనిలో నిమగ్నమయ్యారు. చిన్న పిల్లల నుంచి పెద్దల వరకూ కుటుంబంతో సహా తయారీ పనిలో భాగస్వామ్యమవుతున్నారు. మట్టి సేకరించడం దగ్గర నుంచి వినాయక విగ్రహాలకు రంగులు అద్దే వరకూ చిన్నారులు చేయూతనందిస్తున్నారు. తమతో పాటు మరో 23 కుటుంబాలు రోడ్డు పక్కన శిబిరాలు ఏర్పాటు చేసుకుని గణపతి విగ్రహాలు తయారు చేస్తున్నారని రమాబాయి తెలిపారు. చవితి పందిళ్ల నిర్వాహకుల ఆర్డర్ల మేరకు వారికి కావల్సిన సైజుల్లో విగ్రహాలు సిద్ధం చేస్తున్నామన్నారు. పరిసర ప్రాంతాల వారు భీమిలి నుంచి కూడా చవితి పందిళ్ల నిర్వాహకులు విగ్రహాలు తీసుకెళతారని చెప్పారు. చవితి పండగ అయ్యాక తమ స్వగ్రామాలకు వెళ్లిపోతామని చెప్పారు.

ఏడాదిలో ఈ రెండు నెలలు విగ్రహాల తయారీ ద్వారా ఉపాధి దొరుకుతుందని చెప్పారు. మిగతా నెలల్లో తమ గ్రామాల్లో వ్యవసాయ పనులు, ఇతర పనులు చేసుకుంటూ కుటుంబాలను పోషించుకుంటామని చెప్పారు.

ఈఎస్‌ఐ ఆస్పత్రి పునఃప్రారంభం

తగరపువలస: కార్మిక రాజ్య బీమా ఆస్పత్రి (ఈఎస్ఐ) తగరపువలసలో బుధవారం నుంచి పుఃప్రారంభించారు. బైపాస్ రోడ్డులో ఉన్న పాత ఈఎస్ఐ ప్రాంగణంలో శిథిలమైన సిబ్బంది క్వార్టర్లకు మరమ్మతులు చేయించి ఆస్పత్రిగా దీనిని తీర్చిదిద్దారు. గతంలో ఇక్కడ ఆస్పత్రి భవనాలు, ఇతర కార్యాలయాలు ఉండేవి. అవి చాలాకాలం కిందటే శిథిలమయ్యాయి. ఈప్రాంగణమంతా రహదారిగా మారిపోయి ఆక్రమణల పాలైంది. జూట్‌మిల్లు మూత పడిన తరువాత చాలామంది కార్మికులు వలస పోవడంతో ఈ ఈఎస్ఐ ఆస్పత్రిని వినియోగించేవారు తక్కువ అయిపోయారు. ఈ నేపథ్యంలో ఇక్కడి సిబ్బందిని విశాఖపట్నం బదిలీ చేశారు. దీంతో ఇక్కడికి వచ్చే రోగులకు విశాఖ మల్కాపురం ఆస్పత్రికి తరలించేవారు. అయితే ఇటీవల కార్మికశాఖ అధికారులు ఈ ప్రాంతాన్ని పరిశీలించి తమ ఆధీనంలోకి తీసుకున్నారు. పాత భవనాలను ఎటువంటి మార్పులు చేయకుండా యథావిధిగా వదిలిపెట్టారు. ఓపీ కూడా తగ్గిపోవడంతో కేవలం ఒక క్వార్టరును మాత్రమే ఆస్పత్రిగా తీర్చిదిద్దారు. దీనికి రంగులు వేసి అందుబాటులోకి తీసుకు వచ్చారు. గత వారం రోజులుగా ఈ ఆస్పత్రిని పునఃప్రారంభిస్తున్నట్టు ప్రచారం నిర్వహించారు. బుధవారం దీనిని లాంఛనంగా ప్రారంభించారు. గతంలో పనిచేసిన వైద్యులలో ఒకరిని ఇక్కడ నియమించారు. పలువురు రోగులు బుధవారం ఈ ఆస్పత్రిని సందర్శించారు.



తగరపువలసలో ఈఎస్ఐ భవనం

10/10 విద్యార్థులకు రిస్ట్‌వాచ్‌లు

భీమునిపట్నం: ది సన్ స్కూల్‌లో 2016-17 పదో తరగతి బ్యాచ్‌లో అత్యధికంగా 10/10 జీపీఏ సాధించిన 18 మంది విద్యార్థులకు ఆ స్కూల్ యాజమాన్యం టైటన్ ఫాస్ట్‌ట్రాక్ రిస్ట్‌వాచ్‌లను పంపిణీ చేసింది. ఆ స్కూల్‌లో బుధవారం జరిగిన కార్యక్రమంలో డైరెక్టర్ కైతపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులు అంకితభావంతో విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.



'ఇన్సూరెన్స్ రెన్యువల్ చేసుకోండి'

భీమునిపట్నం: గత ఏడాది ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజనలో రుణాలు పొందిన రైతులు ఈ ఏడాది తిరిగి రుణాలు పొందడానికి రెన్యువల్ చేసుకోవాలని భీమిలి వ్యవసాయశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ సీహెచ్ సుబ్రహ్మణ్యం తెలిపారు. ఈనెల 21వ తేదీని రెన్యువల్‌కు తుది గడువుగా ప్రభుత్వం ప్రకటించిందన్నారు. రైతులు ఆ తేదీలోగా రెన్యువల్ చేసుకోవాలన్నారు. అలాగే, కొత్తగా రుణాలు పొందగోరు రైతులు, కౌలుదారులు లోన్ ఎలిజిబులిటీ కార్డును మండల తహసీల్దార్ వద్ద, వ్యవసాయశాఖాధికారి వద్ద సాగు అర్హత పత్రాలను పొంది బ్యాంకులకు అందజేయాలని కోరారు. దీనివల్ల రుణాలు పొందడానికే కాకుండా, వర్షాభావ పరిస్థితుల్లో పంట నష్టంపై బీమా సదుపాయం కూడా పొందవచ్చునని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

గణపతి ఉత్సవాలకు పందిరి రాట



పందిరిరాట వేస్తున్న కాలనీవాసులు

కొమ్మాది : సాయిరాం కాలనీలో నిర్వహించనున్న వరసిద్ధి వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం పందిరి రాట వేశారు. ఈ కార్యక్రమాన్ని ఆలయ ధర్మకర్త గుమ్మడి మధు పూజలు చేసి, పనులు ప్రారంభింపజేశారు. చవితి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్టు సాయిరాం కాలనీ ఫేజ్-1 అధ్యక్షుడు కురుమోజు గోవిందరావు తెలిపారు. కార్యక్రమంలో జి.యోగేశ్వరరావు, దుర్గారావు, చిరంజీవి, కాలనీవాసులు పాల్గొన్నారు.

నేటి నుంచి లబ్ధిదారుల ఎంపిక

పద్మనాభం: మండలంలోని వివిధ గ్రామ పంచాయతీల నుంచి బీసీ, ఎస్సీ, ఎస్టీ, కాపు కార్పొరేషన్ల ద్వారా స్వయం ఉపాధి పథకాలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులను గురువారం నుంచి బ్యాంకుల వారీగా ఎంపిక చేస్తామని ఎంపీడీవో సీహెచ్.నిర్మలాదేవి ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం ఉదయం 10.30 గంటల నుంచి పద్మనాభం ఆంధ్రా బ్యాంకు, ఏపీ గ్రామీణ వికాస బ్యాంకు పరిధిలోని వారికి, 18న రెడ్డిపల్లి, అనంతవరం ఎస్‌బీఐ పరిధిలోని వారికి, 19న మధ్యాహ్నం 2.30 గంటలకు తగరపువలస ఏపీ గ్రామీణ వికాస్ బ్యాంకు పరిధిలోని వారికి ఇంటర్వ్యూలు ఉంటాయన్నారు. ఆయా బ్యాంకుల పరిధిలోని లబ్ధిదారులు తమ దరఖాస్తుతో పాటు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రాల నకళ్లు మూడు కాపీలను తీసుకురావాలని ఆమె కోరారు.

19న పద్మనాభం మండల సమావేశం

పద్మనాభం: మండల పరిషత్తు సర్వ సభ్య సమావేశం శనివారం ఉదయం 11 గంటలకు నిర్వహిస్తున్నట్టు ఎంపీడీవో సీహెచ్.నిర్మలాదేవి తెలిపారు. ఎంపీపీ కె.పద్మ అధ్యక్షతన జరిగే ఈసమావేశంలో వివిధ శాఖల పనితీరును సమీక్షించడంతో పాటు పలు అంశాలను చర్చిస్తారన్నారు. ఈసమావేశానికి అధికారులు, ప్రజాప్రతినిధులు అందరూ తప్పక హాజరు కావాలని ఆమె కోరారు.

ఇండియన్ బ్యాంక్ ఆధ్వరంలో రక్తదానం శిబిరం

సీతంపేట: ద్వారకానగర్‌లో గల ఇండియన్ బ్యాంక్‌లో బుధవారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. బ్యాంక్ 111వ వార్షికోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసినట్టు బ్యాంక్ డెప్యూటీ జనరల్ మేనేజర్ కేఎస్ సుధాకర్‌రావు తెలిపారు. బీజేపీ నాయకుడు పరుశురామ్‌రాజు ముఖ్య అతిథిగా విచ్చేసి శిబిరాన్ని ప్రారంభించారు. రోటరీ క్లబ్ బ్లడ్ బ్యాంక్ డాక్టర్ రాజా, టెక్నీషియన్ ఆర్బీఎల్ కృతార్థ, డీఎస్ ప్రకాష్ దాతల నుంచి రక్తాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ బ్యాంక్ చీఫ్ మేనేజర్ కె.కృష్ణమోహన్, ఎం.సంతోష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆక్టోపస్ అదరహో



ఆపరేషన్‌లో శత్రువుల కదలికలను గుర్తించడం కీలకం. ఈ 'స్పాటర్'తో వారి కదలికలను గుర్తిస్తూ.. స్పాట్‌లో తమ కమెండోలకు వైర్‌లెస్‌లో ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తారు.



ఇవి పిల్లల బొమ్మలు కాదు. శత్రు స్థావరాల్లోకి వెళ్లి అక్కడి రహస్యాలు పసిగట్టే ఫైబర్ ఆప్టికల్ స్కోప్ నిఘా పరికరాలు.

●గురి తప్పదు



ఆక్టోపస్ వద్ద ఉన్న స్నిపర్ రైఫిల్‌ను పరిశీలిస్తున్న సీఎం. పక్కనే... ఆక్టోపస్ దళపతి సురేంద్ర బాబు. దీనికి అమర్చిన బైనాక్యులర్ కిలోమీటరు దూరంలోని లక్ష్యాన్ని కూడా చూపిస్తుంది.

●పట్టిందంటే ఫట్



ఈ జాగిలాలు వెరీ స్పెషల్. ఉగ్రవాదులపై విరుచుకుపడతాయి. పైగా... ఆయుధం పట్టుకున్న చేతినే తొలుత పట్టుకుంటాయి.

●తూనీగ.. తూనీగ





తూనీగలా రయ్యుమని దూసుకుపోతుంది. వ్యూహాత్మక ప్రాంతాలను చిత్రీకరిస్తుంది.



ఇది బాంబులను నిర్వీర్యం చేసే సిబ్బంది వాడే అత్యాధునిక సూట్. దీని బరువు 28 కిలోలు. దీనిని అరగంటకు మించి ధరించడం దాదాపు అసాధ్యం.

●ఎటైనా ధనాధన్!



ఏ రైఫిల్ అయినా... సూటిగా ఉన్న టార్గెట్‌నే హిట్ చేస్తుంది. ఈ 'కార్నర్ షూట్' మోడల్‌తో ఆయుధంతో అటూ ఇటూ ఉన్న లక్ష్యాలనూ ఛేదించవచ్చు.



ఉగ్రవాదుల ఏరివేతలో ప్రత్యేక శిక్షణ పొందిన 'ఆక్టోపస్' సిబ్బంది వీరు. బుధవారం మంగళగిరిలో ఏపీ పోలీస్ ప్రధాన కార్యాలయం ప్రారంభం సందర్భంగా తాము వాడే అత్యాధునిక ఆయుధాలను, పలు విన్యాసాలను ప్రదర్శించారు. ఆక్టోపస్ చీఫ్ సురేంద్ర బాబు వాటి గురించి సీఎంకు వివరించారు.

గణేష్‌పై సిట్ గురి

... మొదటి పేజీ తరువాయి

అక్రమార్కుల వివరాలను రాబట్టినట్టు తెలిసింది. భీమిలి తహసీల్దార్‌గా రామారావు పనిచేసిన సమయంలో మాన్సాస్ భూములకు సంబంధించిన రెవెన్యూ రికార్డులే కాకుండా సర్వే శాఖకు సంబంధించిన ఎఫ్ఎంబీలు, గ్రామపటాలను కూడా ఇష్టానుసారంగా మార్పులు చేర్పులు చేసినట్టు సిట్ గుర్తించింది. ఈ సందర్భంలోనే రెవెన్యూ శాఖతో కలిసి అనేక భూ అక్రమాలకు పాల్పడిన సర్వే ఇన్‌స్పెక్టర్ గణేశ్వరరావు చిట్టాను సేకరించినట్టు తెలిసింది. విశాఖలోని సర్వే ఏడీ కార్యాలయంలో సర్వే ఇన్‌స్పెక్టర్‌గా పనిచేసిన సమయంలో గణేశ్వరరావు భీమిలి, విశాఖ గ్రామీణ తహసీల్దారు కార్యాలయంలోని కొందరు సిబ్బందితో కలిసి పెద్దఎత్తున అక్రమాలకు పాల్పడినట్టు తెలిసింది.

మాజీ మంత్రి దన్ను

విశాఖలో పనిచేసిన కాలంలో గణేశ్వరరావుకు విజయనగరం జిల్లాకు చెందిన ఒక మంత్రి ఆశీస్సులు పుష్కలంగా వుండేవని తెలిసింది. ఆయన దన్నుతోనే గణేశ్వరరావు సర్వే ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తూనే ఏకంగా ఏడీ కుర్చీపై కన్నేసినట్టు సిబ్బంది చెబుతున్నారు. డబ్బు, రాజకీయ బలం మెండుగా వున్న ఆయన ఏడీగా పూర్తి అదనపు బాధ్యతలు చేపట్టేలా 2005 డిసెంబర్ పదవ తేదీన ఉత్తర్వులు తెచ్చుకున్నారు. అయితే గణేశ్వరరావు కులధ్రువీకరణ పత్రం, అనర్హతపై సర్వే శాఖ ఉన్నతాధికారులకు ఫిర్యాదులు అందడంతో ఆయన్ను అదే నెల 25వ తేదీ వరకూ అంటే కేవలం 15 రోజులు వరకు మాత్రమే ఏడీగా కొనసాగించారు. తరువాత యథావిధిగా సర్వే ఇన్‌స్పెక్టర్‌గా విశాఖలోనే బాధ్యతలు నిర్వహించిన ఆయన అనేక భూరికార్డుల ట్యాంపరింగ్‌కు పాల్పడినట్టు తెలిసింది. నకిలీ ఎఫ్ఎంబీలు, గ్రామ పటాలు సృష్టించి గణేశ్వరరావు అప్పట్లోనే భీమిలి, కొమ్మాది, మధురవాడ ప్రాంతాల్లో సుమారు 150 ఎకరాలకు పైగా మాన్సాస్ భూములకు నకిలీ రికార్డులు సృష్టించినట్టు సిట్ గుర్తించింది.

గణేశ్వరరావుపై ఏసీబీకి ఫిర్యాదు

ఇప్పటికే ఒకసారి ఏసీబీ కేసులో పట్టుబడిన సర్వేయర్ గణేశ్వరరావుపై మరోసారి దృష్టిసారించాలని అధికారులను సిట్ కోరినట్టు తెలిసింది. ఇటీవల అరెస్టు అయిన గణేశ్వరరావును తమ కస్టడీకి ఇవ్వాలని కోరుతూనే మరోవైపు ఆయన అక్రమ సంపాదనపై వివిధ జిల్లాల్లో తనిఖీలు నిర్వహించాలని ఏసీబీని కోరుతూ సిట్ అధికారులు లేఖ రాసినట్టు సమాచారం. గణేశ్వరరావును విచారించిన అనంతరం ఆయన అక్రమ వ్యవహారాలలో పాలుపంచుకున్న మరికొందరు రెవెన్యూ, సర్వేశాఖ సిబ్బందిపై క్రిమినల్ కేసులు పెట్టించి అరెస్టులు చేయించాలని సిట్ భావిస్తోంది.

అనుచరుడికి 3.5 ఎకరాలు

అదుపులో తీసుకున్న సిట్

ఒకటి, రెండు రోజుల్లో మరికొందరి అరెస్టుకు సిద్ధం

విశాఖపట్నం, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): విశాఖ భూ కుంభకోణంపై విచారణ జరుపుతున్న సిట్ విజయనగరం సర్వే ఇన్‌స్పెక్టర్ గణేశ్వరరావ ప్రధాన అనుచరుడు డాక్యుమెంట్ రైటర్ అయిన దామోదర చంద్రశేఖర్‌రావును బుధవారం అదుపులోకి తీసుకుంది. వివిధ మండలాలకు చెందిన తహసీల్దార్ల సంతకాల ఫోర్జరీ, నకిలీ పాస్ పుస్తకాల తయారీ, రెవెన్యూ రికార్డుల తారుమారు వంటి అక్రమ వ్యవహారాల్లో గణేశ్వరరావుకు చంద్రశేఖర్ సహకరించినట్టు తెలిసింది. పందిమెట్ట ప్రాంతానికి చెందిన చంద్రశేఖర్‌రావు పేరుతో మధురవాడ మండలంలో రెండు ఎకరాలు, ఎండాడలో ఎకరన్నర భూమి వున్నట్టు అధికారులు గుర్తించి అందుకు సంబంధించిన పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. డాక్యుమెంట్ రైటర్ అయిన చంద్రశేఖర్‌రావు సర్వేశాఖలోని ఎఫ్ఎంబీ, వన్‌బీ రికార్డుల్లో మార్పు చేర్పులు చేసినట్టు అధికారులు గుర్తించారు. ఒకటి, రెండు రోజుల్లో ఆయన నుంచి పూర్తి వివరాలు రాబట్టిన తరువాత గణేష్ గ్యాంగ్‌లో మరికొందరిని అరెస్టు చేయాలని సిట్ సిఫారసు చేయనున్నట్టు తెలిసింది.

ప్రభుత్వ భూమికి ఎసరు

కొండ పోరంబోకు స్థలం ఆక్రమణ

నెల రోజులుగా పెరుగుతున్న నిర్మాణాలు

(ఆంధ్రజ్యోతి/విశాఖపట్నం)

ప్రధాన రహదారికి కూతవేటు దూరంలో వున్న విలువైన ప్రభుత్వ భూమి అది. అధికార యంత్రాంగం నిమ్మకునీరెత్తినట్టు వ్యవహరిస్తుండడంతో కబ్జాకు గురవుతోంది. వేపగుంట రెవెన్యూ మండలం సర్వే నంబర్ 22లో సుమారు ఐదెకరాల కొండ పోరంబోకు స్థలం వుంది. దాని చుట్టూ వుడా గతంలో సేకరించిన భూములుండగా, మరోవైపు దేవస్థానం భూములున్నాయి. మధ్యలో వున్న ఈ కొండపోరంబోకుపై అధికారులు దృష్టిసారించకపోవడం అక్రమార్కులకు వరంగా మారింది. గత కొద్దిరోజులుగా ఇక్కడ పక్కా నిర్మాణాలు వెలుస్తున్నాయి. ఈ అక్రమ నిర్మాణాల వెనుక అధికార పార్టీ స్థానిక నేతలు కొందరు కీలకంగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే కొందరికి ప్రభుత్వం జారీచేస్తున్న పట్టాలు సైతం మంజూరయ్యాయి. ప్రభుత్వ జీవో నిబంధనలకు విరుద్ధంగా రెవెన్యూ సిబ్బంది పట్టాల మంజూరులో అక్రమార్కులకు సహకరిస్తున్నారు.

గతంలో ఆక్రమణల తొలగింపు

ఇక్కడ ఆరు నెలల క్రితం వెలసిన కొన్ని ఆక్రమణలపై దేవస్థానం అధికారులకు ఫిర్యాదు అందడంతో పరిశీలించి ఆయా నిర్మాణాలను కూల్చివేశారు. ఆ స్థలాన్ని ఆనుకుని దేవస్థానానికి చెందిన భూములు వున్నాయి. అయితే స్థానిక నేతలు అది దేవస్థానం స్థలం కాదని వాదనకు దిగడంతో సర్వే చేపట్టారు. ఆ స్థలానికి దేవస్థానానికి సంబంధం లేదని తేలడంతో అప్పటి నుంచి దేవస్థానం సిబ్బంది పట్టించుకోవడం లేదు. దీంతో ఆక్రమణదారులను అడ్డుకునే నాథుడే లేకుండా పోయారు. వుడా అధికారుల దృష్టికి కొందరు తీసుకెళ్లారు. అయినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో అక్రమార్కులకు మరింత బలం వచ్చినట్లైంది.

స్థలాలు చదును

ఇప్పటికే ఇక్కడ పలు ఆక్రమణలు చోటుచేసుకోగా..తాజాగా మరిన్ని స్థలాలు చదును చేసే ప్రక్రియ మొదలైంది. ప్లాట్లుగా విభజించుకుని సొంతం చేసుకుంటున్నారు. ఇక్కడకు చేరుకునేందుకు సరైన పక్కా రోడ్డు లేకపోవడం, స్థలానికి సమీపంలో భారీ తోటలు వుండడంతో బయట ప్రపంచానికి ఇక్కడ ఏం జరుగుతున్నదో తెలియడం లేదు. దీంతో పట్టపగలే నిరంతరాయంగా పనులు చేసుకుపోతున్నారు.

రూ.కోట్లు విలువైన భూమి

ఈ ప్రాంతంలో భూముల ధరలు నింగిని తాకుతున్నాయి. ప్రధాన రహదారికి సమీపంలో వుండడంతో ఈ స్థలం విలువ కోట్లు పలుకుతోంది. గజం కనీసం రూ.ఇరవై వేలు వేసుకున్నా..ఒక్కొక్కరు వంద గజాలు చొప్పున ఆక్రమిస్తూ రూ.ఇరవై లక్షల విలువైన ప్రభుత్వ భూమిని సొంతం చేసుకుంటున్నారు. విశాఖలో భారీ భూ కుంభకోణాలు వెలుగు చూస్తుండడంతో ఉన్నతాధికారులకు ఈ భూముల స్థితిగతులు పట్టడం లేదు. ఇదే అదనుగా ప్రభుత్వ స్థలాలను కొల్లగొట్టేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆయా భూములను పరిరక్షిస్తారో లేదో వేచిచూడాలి.

కొడుకు గర్ల్‌ఫ్రెండ్ తల్లికి ప్రభుత్వ భూమి

ఇదీ సర్వేయర్ గణేశ్ ఘనకార్యం

విశాఖపట్నం, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): భూ కుంభకోణంలో అరెస్ట్ చేసిన సర్వేయరు గేదెల లక్ష్మీ గణేశ్వరరావు కేసులో కొత్త కొత్త విషయాలు బయటకు వస్తున్నాయి. ఆయన ప్రభుత్వ భూములను ఇష్టమొచ్చినట్టు బంధువులు, స్నేహితులకు రాసిచ్చేశాడు. కొన్ని భూములను కుమారుడు పేరు మీద, అతడితో షార్ట్ ఫిల్మ్ తీసిన వ్యక్తికి మరికొన్ని భూములు రాసేశాడు. ఆ కుమారునికి ఓ గర్ల్‌ఫ్రెండ్ వుందని, ఆమె తల్లి పేరిట కూడా కొన్ని భూములకు డాక్యుమెంట్లు రూపొందించి రిజిష్టర్ చేసినట్టు దర్యాప్తు అధికారులు గుర్తించారు. అవి ఎక్కడున్నాయి? వాటి వివరాలు ఆరా తీస్తున్నారు.

ఫ్యాన్సీ ఆదాయం రూ.5.34 లక్షలు

ఫలించని పైరవీలు

నేడు మరిన్ని ఫ్యాన్సీ నంబర్ల వేలం



ఆర్టీవో చాంబర్‌లో ఫ్యాన్సీ నంబర్ల కోసం వచ్చిన వాహనదారుల రద్దీ

విశాఖపట్నం, (ఆంధ్రజ్యోతి): రవాణా శాఖలో ఫ్యాన్సీ నంబర్ల ద్వారా రూ.5.34 లక్షల ఆదాయం బుధవారం లభించింది. మరో మూడు రోజులపాటు ఫ్యాన్సీ నంబర్ల వేలం కొనసాగనుంది. తొలి రోజు నిర్వహించిన వేలంలో పన్నెండు నంబర్లకుగాను ఈ మొత్తం ఆదాయం లభించింది. వాహన రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఆన్‌లైన్ చేసిన తర్వాత డీలర్ల వద్దే నంబర్ల కేటాయింపు జరుగుతూ వస్తోంది. ఇదిలావుండగా ఫ్యాన్సీ, లక్కీ నంబర్ల విషయంలో ఆన్‌లైన్ ప్రక్రియ నేటికీ అందుబాటులోకి రాకపోవడంతో అనేక సీరీస్‌లు పెండింగ్‌లో వుండిపోయాయి. దాని వల్ల శాఖకు భారీగా రావాల్సిన ఆదాయం నిలిచిపోయింది. ఆన్‌లైన్‌లో ఈ విధానం అందుబాటులోకి వచ్చేందుకు మరికొంత సమయం పట్టనున్న నేపథ్యంలో ఆఫ్‌లైన్‌లో ఒక్కో సీరీస్‌ను అందుబాటులోకి తేవాలని నిర్ణయిచారు. అందులో భాగంగా బుధవారం నుంచి ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. ఏపీ 31 డీఎఫ్ 005కు రూ.10వేలు, 007కు రూ.10వేలు, 0099కు రూ.10వేలు, 0123కి రూ.20 వేలు, 0234కు రూ.10వేలు, 0369కి రూ.20వేలు, 0405కి రూ.10 వేలు, 0555కి రూ.30వేలు చెల్లించి వాహనదారులు సొంతం చేసుకున్నారు. మరో నాలుగు ఫ్యాన్సీ నంబర్లకు ఒకరు కన్నా ఎక్కువమంది పోటీపడడంతో వేలం నిర్వహించారు. 0111 నంబరు రూ.25 వేలకు, 0333 నంబరు రూ.68,300కు, 0006నంబరు రూ.1.51లక్షలకు, 0789 నంబరు 1.6లక్షలకు సొంతం చేసుకున్నారు. కాగా ఉదయం నుంచి లక్కీ, ఫ్యాన్సీ నంబర్ల కోసం భారీ సంఖ్యలో వాహనచోదకులు రావడంతో ఆర్టీవో చాంబర్ కిటకిటలాడింది. ఈ క్రమంలో పలువురు రాజకీయ ప్రముఖులు పైరవీల ప్రయత్నాలు చేసినప్పటికీ పోటీ అనివార్యం కావడంతో ఆర్టీఏ అధికారులు చేతులు ఎత్తేశారు. గురువారం నిర్వహించే వేలంలో ఫ్యాన్సీ నంబర్లు అధికంగా వుండడంతో పోటీ తీవ్రంగా వుంటే సూచనలు కనిపిస్తున్నాయి.

నేడు వేలం వేయనున్న ఫ్యాన్సీ నంబర్లు..

0009, 0444, 0666, 0777, 0888, 0567, 0786, 0818, 0909, 1188, 1234, 1314, 1818, 1899, 2277, 2772

రవాణా కార్యాలయం కిటకిట



బారులు తీరిన వాహనదారులు

విశాఖపట్నం, ఆంధ్రజ్యోతి): రవాణా శాఖ కార్యాలయం బుధవారం కిటకిటలాడింది. నాలుగు రోజుల వరుస సెలవులతో లావాదేవీలన్నీ నిలిచిపోవడంతో కార్యాలయం తెరవగానే వందల సంఖ్యలో వాహనదారులు వివిధ పనుల నిమిత్తం కార్యాలయానికి చేరుకున్నారు. ప్రాంగణంలోని పార్కింగ్ ప్రదేశం పూర్తిగా నిండిపోవడంతోపాటు బయట పదుల సంఖ్యలో వాహనాలు పెట్టాల్సి వచ్చింది. అదేవిధంగా ఉదయం నుంచి కౌంటర్లన్నీ రద్దీగా కనిపించాయి. దానికితోడు ఇంటర్‌నెట్ కనెక్షన్, విద్యుత్ కనెక్షన్ పదేపదే కట్ కావడంతో సేవలు నిలిచిపోయాయి. దీంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. ఫ్యాన్సీ నంబర్ల కోసం భారీ సంఖ్యలో వాహనచోదకులు తరలిరావడంతో కార్యాలయంలోని ట్రాన్స్ పోర్టు, నాన్ ట్రాన్స్‌పోర్టు విభాగాల్లో రద్దీ కనిపించింది.

సర్వేశాఖ రికార్డులు డిజిటలైజేషన్

విశాఖపట్నం: జిల్లాలో సర్వేశాఖలో భూ సంబంధిత అన్నిరకాల రికార్డులను డిజిటలైజేషన్ పనులు చేపట్టామని ఏడీ మనిషా త్రిపాఠి తెలిపారు. బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటికే అన్ని మండలాల్లో సర్వేశాఖ కార్యాలయాల్లో ఎఫ్ఎమ్‌బీలు, గ్రామ పటాలను డిజిటలైజ్ చేస్తున్నామని చెప్పారు. ఇప్పటివరకు కొన్ని మండలాల్లో 60 శాతం, మరికొన్ని మండలాల్లో 70 శాతం పనులు పూర్తయ్యాయన్నారు. ముందుగా కొన్ని మండలాను ఎంపిక చేసి నూరుశాతం రికార్డుల డిజిటలైజేషన్ చేసేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.

మంత్రి దేవినేని క్షమాపణ చెప్పాలి

పీసీసీ ప్రధాన కార్యదర్శి ద్రోణంరాజు శ్రీనివాస్



సమావేశంలో ద్రోణంరాజు, భాస్కరరావు

జగదాంబ సెంటర్: పోలవరం ప్రాజెక్టు విషయంలో ఎంపీ కేవీపీ రామచంద్రరావుపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు క్షమాపణ చెప్పాలని పీసీసీ ప్రధాన కార్యదర్శి ద్రోణంరాజు శ్రీనివాస్ డిమాండ్ చేశారు. నగరంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేవీపీని విమర్శించే స్థాయి దేవినేనికి లేదన్నారు. 'కేవీపీ ఏమీ పీకలేరు' అని అనడం సరికాదన్నారు. పోలవరం ప్రాజెక్టుకు కేంద్రం నుంచి నిధులు తేవడంలో కేవీపీ ఎంతో కృషి చేశారన్నారు. మూడేళ్లలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏం పీకాయి అని ప్రశ్నించారు. బీజేపీ, టీడీపీతోపాటు వైసీపీ కూడా తమకు శత్రువేనని ద్రోణంరాజు స్పష్టం చేశారు. సమావేశంలో నగర అధ్యక్షుడు బెహర భాస్కరరావు, నేతలు పేడాడ రమణికుమారి, గుత్తుల శ్రీనివాస్, సుధాకర్, కె.తాతారావు తదితరులు పాల్గొన్నారు.

'ఉక్కు' అభ్యర్థులకు ఉపాధి కార్డులు పంపిణీ ప్రారంభం

అక్టోబర్ 31 వరకు ప్రక్రియ

కంచరపాలెం: విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో జూనియర్ ట్రైనీ ఉద్యోగాల కోసం వెలువడిన నోటిఫికేషన్ కోసం నిరుద్యోగులకు ఉపాధి రిజిస్ట్రేషన్ కార్డుల పంపిణీని జిల్లా ఉపాధి అధికారులు బుధవారం ప్రారంభించారు. సాధారణంగా ప్రతిరోజు 70 నుంచి 120 వరకు ఉపాధి కార్యాలయంలో నూతన రిజిస్ట్రేషన్లు, అదనపు విద్యార్హతుల జోడింపునకు దరఖాస్తులు వస్తాయి. ఏడాదికి 9000 నుంచి 10000 రిజిస్ట్రేషన్లు జరుగుతాయి. ఈ ఏడాది స్టీల్‌ప్లాంట్‌లో ఉద్యోగాలకు ప్రకటన వెలువడిన నేపథ్యంలో ఇంతవరకు 17,700 మంది రికార్డు స్థాయిలో రిజిస్ట్రేషన్లు చేశారు. జూన్ నెలలో దరఖాస్తు గడువు ముగియడంతో అప్పటికప్పుడు తాత్కాలిక ఉపాధి కార్డులు మంజూరు చేసి ప్రస్తుతం శాశ్వత కార్డులను పంపిణీ చేస్తున్నారు. కాగా.. జూన్‌లో రిజిస్ట్రేషన్లకు హాజరైన 13702 మంది నిరుద్యోగులు ఒక్కసారిగా రాకుండా ఈ ఏడాది అక్టోబర్ 31లోగా ఎప్పుడైనా కార్డులు పొందవచ్చని జిల్లా ఉపాధి కల్పనాధికారులు ఇ.వెంకటరత్నం, సీహెచ్.సుబ్బిరెడ్డి తెలిపారు. ఉపాధి కార్యాలయంలో సిబ్బంది కొరత తీవ్రంగా ఉన్నప్పటికీ మూడు షిఫ్టులుగా ఏర్పడి నిరుద్యోగ యువతకు కార్డులు మంజూరు చేయడం జరిగిందన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు దరఖాస్తులు ఆహ్వానం

వెంకోజిపాలెం: జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని జిల్లా విద్యాశాఖాధికారి జి.నాగమణి తెలిపారు. జిల్లాలోని మండల పరిషత్, జిల్లా పరిషత్, ఎయిడెడ్, మున్సిపాలిటి, ప్రభుత్వ యాజమాన్యంలోని పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల్లో పదేళ్ల సర్వీసు పూర్తి చేసిన వారు దరఖాస్తుకు అర్హులని ఆమె తెలిపారు. అభ్యర్థులు తమ దరఖాస్తులను సంబంధిత మండల విద్యాశాఖాధికారులకు, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సంబంధిత ఉపవిద్యాశాఖాధికారి కార్యాలయంలో ఈ నెల 22లోపు సమర్పించాలని కోరారు. నేరుగా ఈ కార్యాలయానికి పంపిన ప్రతిపాదనలు పరిగణలోకి తీసుకోమన్నారు. సంబంధిత మండల విద్యాశాఖాధికారులు, ఉప విద్యాశాఖాధికారులు ఈ నెల 26వ తేదీ లోపు తమ కార్యాలయానికి ప్రతిపాదనలు సమర్పించాలని సూచించారు. దరఖాస్తులను www.deovsp.net లో పొందవచ్చని చెప్పారు.



బ్యాంక్ లాకర్.. భలే క్రేజీ

ఇటీవల కాలంలో పెరుగుతున్న మోజు

ఇబ్బడిముబ్బడిగా వస్తున్న దరఖాస్తులు

చిన్న సైజు లాకర్లకు ఎక్కువ డిమాండ్

బ్యాంక్ లాకర్...ఇప్పుడు అందరికీ సుపరిచితమైన పదం...బ్యాంకు ఖాతా ఉన్న వారు తమ విలువైన వస్తువులు, డాక్యుమెంట్లు భద్రపర్చుకునేందుకు బ్యాంకులు అందజేసే సదుపాయం ఇది. విలువై ఆభరణాలు, డబ్బు ఇంట్లో కంటే లాకర్‌లో ఉంటే సురక్షితం కావడంతో కాస్త ఖర్చయినా వీటి వినియోగానికి ఎంతోమంది ఆసక్తి చూపుతుంటారు. ఇటీవల కాలంలో లాకర్లకు విపరీతంగా డిమాండ్ పెరిగిందని బ్యాంకర్లు చెబుతున్నారు.

ఆభరణాలు, డాక్యుమెంట్లకు భద్రత దృష్ట్యా ఖాతాదారుల ఆసక్తి ● ఒకసారి లాకర్ పొందితే వదులుకునేది చాలా తక్కువ ● దీంతో పెరుగుతున్న నిరీక్షణ జాబితా ● చిన్న లాకర్ల సంఖ్య పెంచుతున్న కొన్ని బ్యాంకులు

భీమునిపట్నం(రూరల్), ఆగస్టు 16:

బ్యాంక్‌లో నగదు దాచుకోవడమే కాదు, మన విలువైన వస్తువులు, డాక్యుమెంట్లు కూడా దాచుకోవచ్చు. కాకుంటే నగదు ఖాతాలో జమ చేస్తే విలువైన వస్తువులు, డాక్యుమెంట్లు దాచుకునేందుకు బ్యాంకు మనకు ఇచ్చే అద్దె గది 'లాకర్'. బ్యాంకు సిబ్బందికి కూడా తెలియని విధంగా ఇందులో ఏ వస్తువులైనా (నిషేధితం కానివి) దాచుకునే సదుపాయం ఖాతాదారునికి ఉంటుంది. బ్యాంక్ ఖాతా ఉన్నా కొంతకాలం వరకు చాలా మందికి లాకర్ సదుపాయంపై అవగాహన లేదు. ప్రసార మాధ్యమాలు, పత్రికల పుణ్యాన ఇటీవల కాలంలో లాకర్‌పై అవగాహన పెరిగిందనేందుకు వీటికోసం పెరుగుతున్న డిమాండ్ కారణం. ఉదాహరణకు భీమిలి నియోజకవర్గం పరిధిలో మొత్తం 26 బ్యాంకు శాఖలు ఉండగా వేలాది మంది లాకర్ సదుపాయం కలిగి ఉన్నారు. ఇంకా రెండువేల మంది వెయిటింగ్‌లిస్ట్‌లో ఉన్నారంటే పెరుగుతున్న డిమాండ్‌ను అర్థం చేసుకోవచ్చు. సాధారణంగా ఏ బ్యాంకు శాఖలోనైనా ఫిక్స్‌డ్‌గా లాకర్లు ఉంటాయి. ప్రత్యేక పరిస్థితుల్లో తప్ప వీటి సంఖ్య పెరిగే అవకాశం ఉండదు. దీంతో ఒకసారి లాకర్ సదుపాయం పొందినవారు మళ్లీమళ్లీ రెన్యువల్ చేసుకుంటుండడంతో కొత్తవారికి అవకాశం అంతగా ఉండడం లేదు. బదిలీలు, ఇతరత్రా కారణాల వల్ల లాకర్ సదుపాయాన్ని రద్దు చేసుకున్న సందర్భాల్లో వెయిటింగ్ లిస్ట్‌లో ఉన్న ఏ కొద్దిమందికో లాకర్లు లభిస్తున్నాయి. అయినప్పటికీ దరఖాస్తు చేసుకునే వారు ఉండనే ఉంటుండడం విశేషం. ఈ నేపథ్యంలో లాకర్ సదుపాయం, అందుకు సంబంధించిన అంశాలపై అందిస్తున్న కథనం ఇది.

వాడకుంటే తెరిచే అధికారం

ఖాతాదారులు ఏదైనా కారణం వల్ల బ్యాంకు లాకర్‌ను ఎక్కువ కాలం తెరవకున్నా, అనుమానం వచ్చినా లాకర్లను బలవంతంగా తెరిచే అధికారం బ్యాంకు అధికారులకు ఉంటుంది. మూడేళ్ల కాలపరిమితిలో ఒకసారి కూడా ఓపెన్ చేయకుంటే ఖాతాదారునికి బ్యాంకు అధికారులు నోటీసు జారీ చేస్తారు. నోటీసు జారీచేసినా ఖాతాదారుడు స్పందించకున్నా, బ్యాంకర్లకు అందుబాటులోకి రాకున్నా పెద్ద మనుషుల సమక్షంలో పంచనామా నిర్వహించి లాకర్‌ను బ్యాంకు అధికారులు నేరుగా తెరిచే అధికారం ఉంది. అందులోని వస్తువులను నోటీస్ చేసి ఖాతాదారుని వారసులకు అందిస్తారు. బ్యాంకు ఖాతాదారు లాకర్ తీసుకున్నాక మృతి చెందినా ఇదే విధానాన్ని అనుసరిస్తారు. లాకర్‌లో నిషేధిత వస్తువులు ఉంచినట్లు అనుమానం వచ్చినా ఖాతాదారుని రప్పించి లాకర్ ఓపెన్ చేయిస్తారు. అతను రాకుంటే బలవంతంగా తెరుస్తారు. ఏసీబీ అధికారులు ఎవరిపైనైనా రైడ్ చేసినప్పుడు వారి లాకర్లు తెరిచి చూడాలనుకున్నా బ్యాంకు అధికారులు సహకరిస్తారు.



లాకర్ పొందాలంటే..

- ఏ బ్యాంకులో సేవింగ్స్ ఖాతా ఉంటుందో ఆ బ్యాంకు శాఖలోనే లాకర్ సదుపాయం పొందాలి.
- శాఖ మేనేజర్‌ను సంప్రదించి దరఖాస్తుతోపాటు ఆధార్, నిర్దేశిత పత్రాలు అందజేయాలి. మరో ఇద్దరు ఖాతాదారుల సంతకం దరఖాస్తుపై ఉండాలి.
- సాధారణంగా బ్యాంకుల్లో మూడు రకాల సైజుల్లో లాకర్లు ఉంటాయి. చిన్నవి, పెద్దవితోపాటు మధ్యస్థంగా ఉండేవి. ఏది కావాలలో దరఖాస్తులో పేర్కొనాలి.
- ఖాళీలను అనుసరించి ప్రాధాన్యత క్రమంలో బ్యాంకులు లాకర్‌లు కేటాయిస్తాయి.
- లాకర్ ఉన్నా కేటాయించకున్నట్టయితే అర్హులైన ఖాతాదారులు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయొచ్చు.
- లాకర్ కేటాయించినప్పుడు మూడేళ్లకు సరిపడే సెక్యూరిటీ డిపాజిట్ ముందుగా చెల్లించాలి. కొన్ని బ్యాంకులు డిపాజిట్‌తోపాటు బ్రేకింగ్ చార్జీలు కూడా వసూలు చేస్తాయి.
- లాకర్లలో నిషేధిత పదార్థాలు తప్ప ఏమైనా దాచుకోవచ్చు.



చార్జీలు ఇలా ఉంటాయి

సాధారణంగా లాకర్లకు ఏడాదికి ఇంత చార్జి అని ఉంటుంది. మూడేళ్ల చార్జి మొత్తాన్ని ముందుగా డిపాజిట్ చేయాలి. లాకర్‌ను నియమిత కాలం (సాధారణంగా మూడేళ్లు) తరువాత రెన్యువల్ చేయించుకోవాలి. లేదంటే సదుపాయం రద్దవుతుంది. కొన్ని బ్యాంకుల లాకర్ చార్జీలు ఇలావున్నాయి.

బాంకు	చిన్నది	మధ్యరకం	పెద్దది
ఇండియన్ బ్యాంకు	900	3,000	5000
బ్యాంక్ ఆఫ్ బరోడా	1000	3,000	5,000
స్టేట్ బ్యాంక్	1,000	1,500	5,000
యూనియన్ బ్యాంక్	1,100	2,750	3,300
కెనరా బ్యాంకు	700	1,300	3,500
పంజాబ్ నేషన్‌బ్యాంక్	800	ఉండదు	3000

అందుబాటులో లాకర్ అద్దెలు



లాకర్ అద్దెలు సాధారణ ఖాతాదారులకు కూడా అందుబాటులో ఉండడం డిమాండ్ పెరగడానికి కొంత కారణం. ఖాతాతెరిచేటప్పుడే చెక్‌బుక్ కావాలన్న ఆప్షన్‌తోపాటు లాకర్ కావాలన్న ఆప్షన్‌ను దరఖాస్తులో నింపుతున్నారు. ప్రస్తుతం పెరుగుతున్న డిమాండ్ నేపథ్యంలో చాలా బ్యాంకులు లాకర్ల సంఖ్యను పెంచుతున్నాయి. ముఖ్యంగా చిన్న లాకర్లకు డిమాండ్ పెరుగుతుండడంతో వాటిని ఎక్కువగా ఏర్పాటు చేసే ప్రయత్నం బ్యాంకు శాఖలు చేస్తున్నాయి.

-ఆర్.జె.స్నేహ, స్టేట్ బ్యాంక్ లాకర్ల అధికారి

డిమాండ్ పెరిగింది..



ఇటీవల కాలంలో బ్యాంక్ లాకర్‌లకు డిమాండ్ బాగా పెరిగింది. చాలామంది తమంతట తాముగా లాకర్ కావాలని అడుగుతున్నారు. కొందరు ఖాతాదారులు లాకర్ సదుపాయం ఉంటేనే ఖాతా తెరుస్తున్నారు. బ్యాంక్ సిబ్బంది కూడా వారికి అన్నివిధాల సహాయ సహకారాలు అందిస్తున్నారు. ఒకసారి లాకర్ సదుపాయం పొందితే దాన్ని రెన్యువల్ చేయించుకోవడం తప్ప విడిచిపెడుతున్న వారి సంఖ్య తక్కువగా ఉంది.

-వెంకటేశ్వరదాసు, స్టేట్ బ్యాంక్ మేనేజర్, విశాఖపట్నం

డాక్యుమెంట్లకు అవకాశం



గతంలో నగదు దాచుకోవడానికే ఈ లాకర్లను వినియోగించే వారు. ఇప్పుడు ముఖ్యమైన డాక్యుమెంట్లు, కాగితాలు కూడా దాచుకుంటున్నారు. చాలామంది రైతులు కూడా లాకర్లను తీసుకుంటున్నారు. అందుకే దరఖాస్తుదారుల సంఖ్య ఇబ్బడిముబ్బడిగా పెరుగుతోంది.

-కె.చంద్రమౌళి, ఆంధ్రాబ్యాంకు మేనేజర్, ఆనందపురం

ప్రఖ్యాత ఫొటోగ్రాఫర్ సురేష్‌శర్మ నేడు రాక



కెప్టెన్ సురేష్‌శర్మ తీసిన ఫొటో

విశాఖపట్నం, ఆగస్టు 16:

ప్రఖ్యాత ఫొటోగ్రాఫర్ కెప్టెన్ సురేష్‌శర్మ ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా నేడు విశాఖ రానున్నారు. స్థానిక ఫొటోగ్రాఫర్లతో తన అనుభవాలను పంచుకోనున్నారు. విశాఖ కెమెరా క్లబ్, రోటరీ క్లబ్ సంయుక్తంగా శుక్రవారం సాయంత్రం ఐదున్నర గంటలకు హవామహల్‌లో ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించనున్నారు. ఫొటోగ్రఫీలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మెలకువలు,

ఔత్సాహిక ఫొటోగ్రాఫర్లకు మెలకువలు, సూచనలు

సాహసాలను వివరించనున్నారు. ఈ అంశాలు ఔత్సాహిక ఫొటోగ్రాఫర్లకు ఎంతో ఉపయుక్తం కానున్నాయని నిర్వాహకులు అభిప్రాయపడుతున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనదలచిన ఫొటోగ్రాఫర్లు, ఫొటోగ్రఫీ అభిమానులు 9912647000, 9949129866 నంబర్లకు ఫోన్ చేసి తమ పేర్లు నమోదు చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.



కెప్టెన్ సురేష్‌శర్మ

మా మట్టి గణపయ్య

● జన చైతన్యంతోనే పర్యావరణ హితం

మట్టి వినాయకులు వాడాలని నిపుణుల సూచన

(ఆంధ్రజ్యోతి/విశాఖపట్నం)

వినాయక ఉత్సవాలు సమీపిస్తున్నాయి. వీధికో మండపం ఏర్పాటుకు నిర్వాహకులు సన్నాహాలు చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో మళ్లీ ఎటువంటి విగ్రహాలు వాడాలన్న దానిపై చర్చ ప్రారంభమైంది. ఇటీవల రెండు మూడేళ్ల నుంచి మట్టి విగ్రహాలపై పర్యావరణ హితులు విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. మట్టి గణపయ్యతోనే మేలని సూచిస్తున్నారు. ప్రజల్లో ఇది కొంత మార్పుకు కారణమవుతున్నా అనుకున్న స్థాయి మార్పు ఇంకా రాలేదు. ముఖ్యంగా భారీ విగ్రహాల విషయంలో ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ ఆధిపత్యమే కొనసాగుతోంది. దీనివల్ల పర్యావరణానికి జరుగుతున్న ముప్పుపై నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వినాయక ఉత్సవాలు సమీపిస్తున్న నేపథ్యంలో ఇప్పుడు మళ్లీ ఈ చర్చ ప్రారంభమైంది. ఈ నేపథ్యంలో ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలతో జరిగే కీడు, మట్టి విగ్రహాలతో కలిగే మేలుపై నిపుణులతో మాట్లాడి 'ఆంధ్రజ్యోతి' అందిస్తున్న ప్రత్యేక కథనం ఇది.

విశాలమైన ప్రపంచంలో మనిషి దృష్టికోణాన్ని అత్యంత వేగంగా ఆకర్షించేది గుడి, అందులోని విగ్రహాలే. విగ్రహం నిగ్రహాన్నిస్తుంది. దాన్ని చూడగానే ఆధ్యాత్మిక వాదుల చేయి దానంతట అదే లేచి స్మరణ చేస్తుంది. అందుకే దేవుని విగ్రహానికి అంత పవిత్రత. వినాయక ఉత్సవాల్లో వీధికో మండపం వెలుస్తుంది. పలు రకాల విగ్రహాలు కొలువుదీరుతాయి. ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలన్న నిర్వాహకుల మధ్య పోటీతో అందం, ఆకర్షణ, భారీ సైజు విగ్రహాలు ఆయా మండపాలపై కొలువుదీరుతాయి. అంతా బాగానే ఉన్నా వాడుతున్న విగ్రహాలతోనే సమస్యంటున్నారు నిపుణులు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ స్థానంలో మట్టి విగ్రహాల వాడకం మేలని సూచిస్తున్నారు.



ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌కు దూరంగా ఉండాలని వేడుకోలు


రంగుల హంగుల్లో విషపూరిత రసాయనాలు

గాలి, నీరు, నేలను కలుషితం చేసే పదార్థాలివి

ఆరోగ్యపరమైన సమస్యలు తలెత్తే ప్రమాదం

భవిష్యత్తు తరాలకు పొంచివున్న ఇబ్బందులు

జలచరాల ప్రాణాలకు ముప్పు



గాలి...నీరు...మట్టి కలుషితం

ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలు, వాటికి అందం వచ్చేందుకు వినియోగించే రంగుల వల్ల గాలి, నీరు, మట్టి కూడా కలుషితం అవుతుంది. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు నీటిలో కరగవు, మట్టిలో కలిసిపోవు. కాబట్టి ఇవి నీటిలో ఉన్నా, మట్టిలో ఉన్నా రెండింటిలోనూ విషం చేరుతుంది. రంగు విగ్రహాలు మండపంలో ఉన్నంత వరకు వాటిపై వేసిన రంగులు గాలిలోని ఆక్సిజన్, ఇతర వాయువులతో సంయోజనం చెందిన గాలిని కలుషితం చేస్తుంటాయి. గ్రామాల్లో వీటిని సాధారణంగా చెరువులు, బావులు, నదుల్లో నిమజ్జనం చేస్తారు. విశాఖ వంటి తీర ప్రాంత వాసులు సముద్రంలో నిమజ్జనం చేస్తారు. సముద్రంలో నిమ్జనం కంటే చెరువులు, బావుల్లో నిమజ్జనం మరింత ప్రమాదకరం. ఎందుకంటే సముద్రంలో నిమజ్జనం చేసినా విశాలమైన తీరంలో వీటి ప్రభావం కొద్దిగా ఉంటుంది. నదుల్లో నిమజ్జనం చేస్తే దిగువకు కొట్టుకుపోయి చివరికి సముద్రంలో కలిసిపోతాయి కావున ప్రభావం తక్కువ. కానీ చెరువులు, కుంటలు, బావుల్లో ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల నిమజ్జనం వల్ల నీరు కలుషితమై నేరుగా ప్రజలపై ప్రభావం చూపుతుంది. అలాగే ఇవి అడుగుభాగంలో మట్టిలో చేరడం వల్ల కాలక్రమంలో భూగర్భ జలాలు కలుషితమయ్యే ప్రమాదం ఉంది.



పని సులభమని...

ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో చేసే విగ్రహాలు వినియోగించడం వల్ల పర్యావరణానికి తీవ్ర విఘాతం కలుగుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నా వీటికే డిమాండ్ అధికంగా ఉండడానికి కారణం అందం, ఆకర్షణీయంగా కనిపించడం. రెండోది తయారీదారులకు వీటిని తయారు చేయడం సులువు. గతంలో ఎంతటి భారీ విగ్రహాన్నైనా కర్ర, గడ్డి, మట్టిని వినియోగించి మాత్రమే తయారు చేసేవారు. వాటికి సంప్రదాయమైన రంగులు అద్దేవారు. కొన్నాళ్లుగా మట్టి స్థానంలో ప్లాస్టర్ ఆఫ్ పారిస్ చేరింది. ప్రస్తుతం దీని వినియోగం ఎక్కువైంది. ఇటీవల ఒకటి రెండేళ్ల నుంచి మట్టి వినియకుల వాడకంపై వివిధ సంస్థలు చేస్తున్న ప్రచారం పుణ్యాన గృహాలు, చిన్నచిన్న మండపాల్లో వినియోగించే విగ్రహాల విషయంలో మార్పువచ్చినా భారీ విగ్రహాల విషయంలో ఇంకా ప్లాస్టర్ ఆఫ్ పారిస్ ఆధిపత్యమే కొనసాగుతోంది. ముఖ్యంగా నగరాల్లో ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల ఆధిపత్యమే కొనసాగుతోంది. విగ్రహాల మన్నిక, నాణ్యత వంటి కారణాలతోపాటు తయారుచేసే వారికి కూడా సులభంగా ఉండడమే వీటి డిమాండ్‌కు కారణం. పైగా ఈ విగ్రహాలు దృఢంగా ఉండడం వల్ల సుదూర ప్రాంతాలకు తీసుకువెళ్లినా ఇబ్బందులు తలెత్తవు. అదే మట్టి విగ్రహాలైతే కొద్దిదూరం వెళ్లేసరికే దెబ్బతినే అవకాశం ఉంది. ఈ ఇబ్బందులను దృష్టిలో పెట్టుకునే నిర్వాహకులు ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో సమస్య అని తెలిసినా వాటికే ప్రాధాన్యం ఇస్తున్నారు.

ఆందోళనకు ఇవీ కారణాలు

ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలను వినియోగించడం వల్ల ఎదురవుతున్న ఇబ్బందులపై నిపుణుల ఆందోళనకు ఇవీ కారణాలు.

- ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలు వినియోగించడం వల్ల పర్యావరణంతోపాటు నీరు కలుషితమయ్యే ప్రమాదం ఉంది. భూగర్భజలాలు కలుషితం అవుతాయి.
- ఈ విగ్రహాలకు వినియోగించే రంగుల వల్ల పలు రకాల నష్టాలు ఉన్నాయి. రంగుల్లోని జిప్సం, ఐరన్, హైడ్రోకార్బన్, సీసం, పాదరసం, జింక్, కాడ్మియం వంటి రసాయనాలు స్వల్పమోతాదులో వినియోగించడం వల్ల కొన్ని రకాల ఇబ్బందులు ఎదురవుతాయి.
- ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌కు నీటిలో కరిగే గుణం లేకపోవడం వల్ల నిమజ్జనం చేసినా దాని స్థితి మారదు.
- ప్రధానంగా హైడ్రో కార్బన్‌ల వల్ల, ఆమ్లజని స్వభావం కలిగిన రంగుల వల్ల జలచరాలకు హాని జరుగుతుంది.
- విగ్రహాలను నిమజ్జనం చేసిన చెరువులు, బావుల్లోని నీటిని తాగడం వల్ల నేత్ర, చెవి, ముక్కు, గొంతు, శ్వాస కోశ సమస్యలు వచ్చే అవకాశం ఉంది.
- అదేవిధంగా కాడ్మియం వల్ల మూత్రపిండాలు, కాలేయం కుంచించుకుపోయి సమస్యలు ఉత్పన్నం కావచ్చు. సీసంలోని లెడ్ క్లోరైడ్, బ్రోమైడ్‌లు ఎర్ర రక్తకణాలకు హానిచేస్తాయి. దీనివల్ల రక్తహీనత బారిన పడే ప్రమాదం ఉంది.
- పాదరసం వల్ల నాడీ మండలం దెబ్బతినడం, కళ్లు, కాలేయానికి హాని కలగవచ్చు.
- నూనెలు, ప్లాస్టిక్ వస్తువులు, లోహ సంబంధమైన పదార్థాలు విచ్ఛిన్నంకాక ఇబ్బందులు ఎదురవుతాయని నిపుణులు చెబుతున్నారు.



ఇవీ ప్రయోజనాలు

- పది రోజులపాటు పూజలు చేసిన వినాయక విగ్రహాన్ని పదకొండో రోజున మేళతాళాలతో జల నిమజ్జనం చేయడంలో ఒక వేదాంత రహస్యం దాగి ఉందని పెద్దలు చెబుతారు.
- పాంచభౌతికమైన ప్రతి ఒక్క పదార్థం అంటే పంచ భూతాల నుంచి జన్మించిన ప్రతి ఒక్క సజీవ, నిర్జీవ పదార్థం మధ్యలో ఎంత వైభవంగా, విలాసంగా గడిపినా అంతిమంగా మట్టిలో కలిసిపోవాల్సిందే.
- అందుకే ప్రకృతికి దేవుడైన వినాయకుని విగ్రహాలను మట్టితోనే తయారు చేస్తారు.
- అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలుచేసి నైవేద్యాలు సమర్పించి నీటిలో నిమజ్జనం చేస్తారు.
- తయారుచేసే సమయంలో తగలని మట్టి నిమజ్జనం సమయంలో ఒంటికి తగలడం వల్ల కూడా మంచి జరిగేందుకు అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు.
- అదే సమయంలో విగ్రహం వేగంగా నీటిలో కరిగిపోయి పర్యావరణ ఇబ్బందులు కలిగించదు.
- వినాయక పూజకు ఒండ్రుమట్టితో చేసిన వినాయకుడి ప్రతిమను మాత్రమే వినియోగించాలని పెద్దలు చెబుతారు. ఇందుకు కారణం ఉంది.
- ఒండ్రుమట్టిలో కొన్ని ఔషధ గుణాలు ఉన్నాయి. ఇవి మనిషి ఆరోగ్యాన్ని కాపాడేందుకు ఉపయోగపడతాయి.
- సాధారణంగా ఈ సీజన్‌లో జలాశయాలన్నీ పూడికతో నిండివుంటాయి. బంకమట్టి కోసం జలాశయాల్లో దిగి మట్టిని తీయడం వల్ల పూడిక తీసినట్టు అవుతుంది. నీళ్లు తేటపడతాయి.
- మట్టిని కలపడం, దానితో బొమ్మను చేయడం వల్ల మట్టిలోని మంచి గుణాలు ఒంటికి పడతాయి.
- ఒండ్రుమట్టిలో నానడం ఒంటికి మంచిదని ప్రకృతి వైద్యులు చెబుతున్నారు. ప్రకృతి చికిత్సకు ఒండ్రుమట్టిని వాడడం అన్నది ఈ మంచి సుగుణాల కోసమే.

సినిమా గైడ్



- **లై :** లీలామహల్, వెంకటేశ్వర, మెలోడి (మార్నింగ్ షో), కామేశ్వరి (2 ఆటలు), గోకుల్, సంగం, లక్ష్మీనరసింహా స్క్రీన్-2 (104 ఏరియా), శంకర (గోపాలపట్నం)
- **నేనే రాజు నేనే మంత్రి :** జోతి, శారద, శ్రీరామ, శ్రీకన్య, విమ్యాక్స్-2, ఊర్వశి (2 ఆటలు), సుకన్య (గోపాలపట్నం)
- **జయ జానకి నాయక :** విమ్యాక్స్-1, శరత్, వెంకటేశ్వర, కామేశ్వరి, రమాదేవి, శ్రీలక్ష్మీనరసింహ స్క్రీన్-1 (104 ఏరియా), మౌర్య, నరసింహ (గోపాలపట్నం)
- **ఫిదా :** జగదాంబ, కిన్నెర, ఊర్వశి (2 ఆటలు) (కంచరపాలెం)
- **గౌతమ్‌నంద :** మెలోడి (3 ఆటలు), పరమేశ్వరి (104 ఏరియా), సత్యం (గోపాలపట్నం)
- **నక్షత్రం :** విమ్యాక్స్-3 (2 ఆటలు), శ్రీనరసింహ (గోపాలపట్నం)
- **దర్శకుడు :** విమ్యాక్స్-3 (2 ఆటలు)

రైతు బజార్‌లో ధరలు


ధరలు		(కిలో/ రూ.ల్లో)	
అల్లం (కొత్తది)	48	గోరుచిక్కుడు	26
ఆగాకర	100	చేమదుంపలు	28
ఆగాకర(హైబ్రీడ్)	38	కంద	30
చిలకడదుంప	24	కాకరకాయలు	28
ఆనప	10	పచ్చి బఠాణి	100
అరటికాయ (పె)	8	పొటల్స్	37
అరటికాయ (చి)	6	పొట్లకాయ	12
బీరకాయలు	20	బంగాళాదుంపలు	11
బెండకాయలు	24	ఉల్లిపాయలు	29
బరబాటి	30	ఉల్లిపాయలు (దేశీవాళి)	24
బీన్స్	48	టమాటా	48
బీన్స్ పిక్కలు	52	టమాటా(హైబ్రీడ్)	50
బీట్‌రూట్	28	మునగకాయలు (కిలో)	44
వంకాయలు (తెలుపు)	24	కర్రపెండలం	20
వంకాయలు (నలుపు)	26	పెండలం	24
వంకాయలు (వెల్లంకి)	36	చిక్కుడు	40
క్యారట్	26	దేవుడు చిక్కుడు	66
క్యాబేజీ	18	పచ్చబఠాని	64
క్యాబేజీ (అరకు)	19	వెల్లుల్లి	55
కాప్సికమ్	40	కాలీఫ్లవర్	32
దొండకాయలు	24	మిర్చి (నలుపు)	32
దోసకాయలు	20	మిర్చి (తెలుపు)	26
కీరదోస	18	మిర్చి (బజ్జీ)	38
		ముల్లంగి	14

చికెన్ ధరలు




	వెంకాబ్	బ్యాగ్
లైవ్ ధర	87.00	85.00
విత్ స్కిన్	122.00	140.00
స్కిన్ లెస్	144.00	150.00

కోడిగుడ్లు (నెక్) (వంద - రూ.లలో)



విశాఖపట్నం	362
విజయనగరం	366
శ్రీకాకుళం	366

రైల్వే సమాచారం



రైళ్ల రాకపోకల వేళలు, రిజర్వేషన్ ఖాళీల వివరాలు, టికెట్ చార్జీలు, ఇతర సమాచారం కోసం... 139

ప్రయాణికుల భద్రతకు రైల్వే రక్షణ దళం (ఆర్పీఎఫ్) టోల్ ఫ్రీ నంబరు 182

విశాఖ రైల్వే పోలీసు స్టేషన్... 0891-2746211



గాయపడిన చిన్నారి



ఓ మహిళ కాలుపై గాయం



బజార్‌లో గుమిగూడిన జనం

పిచ్చికుక్కల దాడిలో 20 మందికి గాయాలు

- రామ్‌నగర్ బజార్‌లో రెండు పిచ్చికుక్కల స్వైరవిహారం
- సాయంత్రం నుంచి ఫిర్యాదులు చేసినా స్పందించని జోన్-3 అధికారులు
- జడ్సీ-3, అధికారుల తీరుపై ప్రజల ఆగ్రహం

రామ్‌నగర్ : నగర పరిధి 19వ వార్డులోని రామ్‌నగర్ బజార్ ప్రాంతంలో బుధవారం సాయంత్రం రెండు పిచ్చికుక్కలు స్వైర విహారం చేశాయి. బజార్‌లో కనిపించినవారందరికీ దాడి చేసి సుమారు 20 మందిని గాయపరిచారు. బాధిలుల్లో మూడేళ్ల బాబుతో పాటు నలుగురు పిల్లలు, పలువురు మహిళలు ఉన్నారు. వీరిలో కొందరు చికిత్స నిమిత్తం కేజీహెచ్ కు, ప్రైవేటు ఆస్పత్రికి పరుగులు తీశారు.



స్థానికులు హతమార్చిన ఓ పిచ్చికుక్క

బజార్‌లో కుక్కలు ఇష్టానుసారంగా కరుస్తుండడంతో కొందరు స్థానిక యువకులు కర్రలతో దాచి చేసి ఒక కుక్కను చంపారు. రాత్రి పూట ఇటుగా రావాలంటేనే భయం వేస్తుందని స్థానికులు అంటున్నారు.

జోన్-3 అధికారుల తీరుపై ఆగ్రహం

బజార్‌లో పిచ్చికుక్కలు సంచరిస్తున్నాయంటూ ఫిర్యాదు చేసినా జోన్-3 కమిషనర్, అధికారులు, సిబ్బంది పట్టించుకోలేదంటూ పలువురు ఆరోపిస్తున్నారు. జీవీఎంసీ అధికారులు ముందస్తుగా చర్యలు తీసుకుని ఉంటే ఇంతమంది కుక్క కాటుకు గురయ్యే వారు కాదని అంటున్నారు.

అధికారులు స్పందించలేదు

- శివప్రసాద్, స్థానికుడు

పలుమార్లు జోన్-3 కమిషనర్‌తో సహా జీవీఎంసీ అధికారులకు ఫిర్యాదు చేశాం. కానీ ఎవరూ స్పందించలేదు. అధికారుల తీరు చూస్తుంటే ఆగ్రహం వస్తున్నది. ప్రజలు ఏమైపోయినా పట్టని ఇటువంటి అధికారులు అవసరమా? ఉన్నతాధికారులు ఆలోచించడం మంచిది.

మా బాబును కరిచింది

- కనకమహాలక్ష్మి, స్థానికురాలు

మా బాబును ఎత్తుకొని బజార్‌కు ఎత్తుకొని బజార్‌కు వెళ్లడమే పాపమైంది. మా రోహన్‌ను కుక్క కరిచేసింది. ఆ తరువాత మరో మహిళను కరవడం చూసిన నేను భయ భ్రాంతులకు గురయ్యాను. ఫిర్యాదు చేసినా అధికారులు స్పందించలేదంటే ఏమనుకోవాలి.

భద్రతా వైఫల్యంతోనే హత్య

నర్సీపట్నం ఏఎస్పీ ఐశ్వర్య రస్తోగి

నర్సీపట్నం, ఆగస్టు 16 : నర్సీపట్నం ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో సోమవారం సాయంత్రం ఒక వ్యక్తిని కొందరు పొడిచి చంపేందుకు యత్నిస్తున్నప్పుడు పరిసర ప్రాంతాల్లో వున్న ఒక్కరు కూడా అడ్డుకునేందుకు యత్నించకపోవడం అమానుషమని నర్సీపట్నం ఏఎస్పీ ఐశ్వర్య రస్తోగి అన్నారు. బుధవారం రాత్రి ఆయన ఇక్కడ విలేఖరులతో మాట్లాడుతూ గంజాయి స్మగ్లర్ల మధ్య నెలకొన్న వివాదాల కారణంగానే హత్య జరిగినట్టు భావిస్తున్నామన్నారు. ఇందుకు సంబంధించి విచారణ జరుగుతుందని త్వరలో పూర్తి వివరాలు వెల్లడిస్తామన్నారు. అయితే ఈ సంఘటనకు మాఫియాకు ఎటువంటి సంబంధం లేదన్నారు. ఒక కత్తిపోటుతో మృతుడు చనిపోవడానికి లివర్ పంక్చర్ కావడమే కారణమన్నారు. మృతుడు కూడా గంజాయి స్మగ్లరేనన్నారు. ఈ సంఘటన పోలీసుల భద్రతా వైఫల్యం కారణంగానే జరిగిందని, అందుకు తాము చింతిస్తున్నామని అన్నారు. అయితే సంఘటనా స్థలంలో పోలీసులు వుండి కూడా రక్షించలేదనడం సరికాదన్నారు. ఆర్టీసీ కాంప్లెక్స్‌కు లోపల సీసీ కెమెరాలు వుండడం వల్ల వెలుపల దృశ్యాలు రికార్డు కాలేదన్నారు. పది రోజుల్లోగా



నర్సీపట్నంలో శాంతి భద్రతలను మెరుగుపరుస్తామని, ముఖ్యంగా ఆర్టీసీ కాంప్లెక్స్ ప్రాంతంలో ఆసాంఘిక శక్తులను పూర్తిస్థాయిలో అరికడతామని ఏఎస్పీ రస్తోగి అన్నారు. ఈ విషయంలో నర్సీపట్నం ప్రజలకు పూర్తి భరోసా ఇస్తున్నామన్నారు.

మెడికల్ బుక్ స్టోర్‌లో రూ.3 లక్షలు చోరీ

మహారాణిపేట : కలెక్టర్ కార్యాలయం ఎదురుగా ఉన్న ఆఫీషియల్ కాలనీలోని వరల్డ్ మెడికల్ బుక్ సెంటర్‌లో రూ.మూడు లక్ష చోరీ జరిగినట్టు షాపు యజమాని బుధవారం వన్‌టౌన్ పోలీసులకు పిర్యాదు చేశారు. నాలుగు రోజులుగా బ్యాంక్‌లకు సెలవులు కావడంతో మూడు రోజులుగా ఆమ్మకాలు జరిపిన నగదును షాపులోనే ఉంచగా, ఆ సొమ్ము చోరీకి గురైనట్టు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. పోలీసులు కేసు నమోదు చేశారు.

పోలీసుల అదుపులో ఏటీఎం కేంద్రాల్లో చోరీల ముఠా?

నిందితులు యూపీకి చెందినవారు

తాటిచెట్లపాలెం : నగరంలోని పలు ప్రాంతాల్లో ఏటీఎం కేంద్రాల్లో నగదు చోరీకి పాల్పడిన ఓ ముఠాను ముంబై నుంచి నగరానికి తీసుకొచ్చి ఇక్కడ పోలీసులు విచారిస్తున్నట్టు తెలిసింది. గాజువాక, కంచరపాలెం ప్రాంతాలతో పాటు ఎయిర్‌పోర్టు, నాలుగో పట్టణ, ఎంవీపీ .పోలీస్‌స్టేషన్ల పరిధిలో రెండు నెలల క్రితం ఓ ప్రైవేటు బ్యాంకుకు చెందిన ఏటీఎంలలో వరుస చోరీలు జరిగిన విషయం తెలిసిందే. దీనిపై దర్యాప్తు చేపట్టిన పోలీసులు సీసీ కెమెరాల పుటేజీలను పరిశీలించి ఈ చోరీలకు పాల్పడిన ముఠా ముంబైలో ఉన్నట్టు గుర్తించి అక్కడకు వెళ్లి అనుమానితులను అదుపులోకి తీసుకున్నట్టు సమాచారం. వీరిని ప్రత్యేక బృందం నగరంలో విచారిస్తున్నట్టు తెలిసింది. పట్టుబడిన నలుగురు ఉత్తర ప్రదేశ్‌కు చెందిన వారుగా సమాచారం. ఈ విషయమై పోలీసులను ప్రశ్నించగా ప్రస్తుత విచారణ సాగుతుందని, త్వరలోనే వివరాలు వెల్లడిస్తామని తెలిపారు.

బావిలో దూకి మత్స్యకారుడి ఆత్మహత్య

భీమునిపట్నం : భీమిలిలోని ఎన్టీఆర్ కాలనీలో మంగళవారం రాత్రి ఓ మత్స్యకారుడు బావిలో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వివరాలిలా ఉన్నాయి.



ఎల్లాజీ (ఫైల్‌ఫొటో)

ఎన్టీఆర్ కాలనీలో నివాసం ఉంటున్న దుమ్ము ఎల్లాజీ (32)తో మనస్పర్థల కారణంగా భార్య హేమ కొంత కాలంగా పుట్టింట్లో ఉంటున్నది. పిల్లలు అరవింద్ (4), హారిక (3) తల్లి వద్దే ఉంటున్నారు. ఈ క్రమంలో ఎల్లాజీ ఎన్టీఆర్ కాలనీలో ఉంటున్న అతడి తల్లి వద్ద ఉంటున్నాడు. పెయింటింగ్, కూలి పనులు చేసేవాడు. కొంత కాలంగా మతిస్థిమితం ప్రవరిస్తున్నాడు.

ఈ నేపథ్యంలో బుధవారం ఉదయం స్థానిక కొండ నూతిలో విగతజీవిగా కనిపించాడు. మృతదేహాన్ని చూసిన కొందరు స్థానికులు సమాచారాన్ని స్థానిక పోలీసులకు అందజేశారు. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వాస్పత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

విద్యుదాఘాతంతో ఐటీఐ విద్యార్థి మృతి

పెందుర్తి : విద్యుదాఘాతానికి గురైన ఐటీఐ విద్యార్థి బుధవారం మృతి చెందాడు. వివరాలిలా ఉన్నాయి.



గణేష్ మృతదేహం

పెందుర్తి ప్రగతి కేంద్రం ఎదురుగా గల హోటల్ యజమాని కుమారుడు బి.గణేష్ (17) బుధవారం రాత్రి విద్యుదాఘాతానికి గురయ్యాడు. హోటల్ మేడ మీద గల ఇంట్లో ఉంటున్న ఈ యువకుడు అప్రయత్నంగా విద్యుత్తు తీగకు తగలడంతో విద్యుదాఘాతానికి గురయ్యాడు. కుటుంబసభ్యులు గోపాలపట్నంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడు గణేష్ పెందుర్తిలో ఐటీఐ చదువుతున్నాడు.

గుర్తుతెలియని మహిళ మృతదేహం



ఆశీల్‌మెట్ట : గుర్తు తెలియని మహిళ మృతదేహం మంగళవారం అర్ధరాత్రి బీచ్ వద్దకు కొట్టుకొచ్చింది. స్పెన్సర్ ఎదురుగా ఉన్నా బీచ్‌లో నుంచి తీరానికి మృతదేహం బయటకు చేరింది. మృతదేహంపై ఎలాంటి ఆచ్ఛాదన లేదు. మృతురాలికి సుమారు 22 ఏళ్లుంటాయి. చామనచాయగా ఉంది. ఎత్తు ఐదడుగులు ఉంది. బీచ్ పోలీసులు గస్తీ తిరుగుతుండగా మృతదేహం వారి కంట పడడంతో వారు పోలీసుస్టేషన్‌కు సమాచారం అందించారు.

మృతదేహాన్ని కేజీహెచ్ మార్చురీకితరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బైక్ ఢీకొని మహిళకు గాయాలు

తాటిచెట్లపాలెం : మోటారు సైకిల్ ఢీకొనడంతో మహిళకు గాయాలు అయ్యాయి. మంగళవారం ఉదయం కంచరపాలెం మెట్టు వద్ద ప్రమాదం జరిగింది. గాయపడిన ఆర్.సత్యవతి (30)ని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. కంచరపాలెం పోలీసులకు ఫిర్యాదు చేశారు.

నవ్వు-నవ్వించు


లాఫింగ్ థెరపీ చేస్తున్న సభ్యులు

నవ్వు, నవ్వించు... ఆ నవ్వులు పంచు..ఇదే నవ్వుల క్లబ్‌ల ఆశయం. నవ్వు వల్ల శరీరంలోని కండరాల్లో కదలిక వస్తుందని, దాని వల్ల అనేక రుగ్మతలు దూరమవుతాయని వైద్యులు చెబుతారు. ఆ దేవుడు మానవుడికి మాత్రమే ఇచ్చిన గొప్ప వరం నవ్వు. నవ్వు విలువ తెలుకు కాబట్టే మన సినీ రచయతలు పాటల్లో ఏనాడో చెప్పారు. ఆడుతు..పాడుతు పనిచేస్తుంటే...అలుపు సొలుపు ఏముంది..., నవ్వుతూ బతకాలిరా...తమ్ముడూ... సిరిమల్లె పువ్వల్లె నవ్వు... చిన్నారి పాపల్లె నవ్వు..అంటూ రాసిన పాటలు సూపర్ హిట్ అయ్యాయి. లాఫింగ్ థెరపీ ద్వారా స్ట్రెస్ రిలీజ్ అవుతుందని, తద్వారా బీపీ, గుండె సంబంధిత వ్యాధులకు దూరంగా ఉండవచ్చునని వైద్య నిపుణులు సలహా ఇస్తుంటారు. దీనిని ఆదర్శంగా తీసుకునే విశాఖలో మొట్టమొదటి సారిగా గాయత్రి ఇంజనీరింగ్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ సి.వి.నాగేశ్వరరావు లాఫింగ్ క్లబ్ ఏర్పాటు చేశారు.

నవ్వు నాలుగు విధాల లాభం

- నవ్వే వారి చుట్టే నలుగురు
- నవ్వుల క్లబ్‌లకు ఆదరణ
- జోకులు, లాఫింగ్ థెరపీతో ఉల్లాసపరుస్తున్నసభ్యులు

విశాలాక్షినగర్ : నలుగురు కలుసుకుని మాట్లాడుకుంటే నవ్వులు వెల్లివిరిస్తాయి. కాని మానవ సంబంధాలు అంతంత మాత్రంగా ఉండే నేటి జీవన విధానంలో కలుసుకుని కబుర్లు చెప్పుకునే తీరిక ఎవరికీ ఉండడంలేదు. పని ఒత్తిడి, ఆర్థికపరమైన ఇబ్బందులతో మానసిక ఒత్తిడికి దూరమవుతున్నారు. ఇదివరకటి సినిమాల్లో నవ్వుల సీన్లకు సపరేట్ ట్రాక్ ఉండేది. దాని కోసం ప్రత్యేకంగా కమెడియన్లు ఉండేవారు. ఇక జోకుల పుస్తకాలు విరివిగా దొరికేవి. స్నేహితులు, బంధువులతో అడపాదడపా సరదాగా గడిపేవారు. నేడు అవేమి కానరావడం లేదు. పిల్లలకైతే స్కూళ్ళు, ఇంటికొచ్చాక హోంవర్కులు... పెద్దలు వ్యాపార వ్యవహారాలు.. ఉద్యోగి అయితే పొద్దస్తమాను కొలువుతో పని ఒత్తిడి. దీంతో ట్రెస్ ఎక్కువ అవుతోంది. తదను గుణంగా సుగర్, బీపీ, గుండె సంబంధిత వ్యాధులతో సతమతవమతున్నారు. దీనిని దృష్టిలో ఉంచుకునే నగరాల్లో నవ్వుల క్లబ్‌లు వెలుస్తున్నాయి. హాయిగా నవ్వుకోవ డానికి, నలుగురికి నవ్వులు పంచడానికి సభ్యులు శతవిధా ప్రయత్ని స్తుంటారు.

విశాఖ నవ్వుల క్లబ్

నవ్వు, నవ్వించు...నవ్వులు పంచి ఆనందించు అనే సదుద్దేశంతో విశాఖలో మొట్టమొదటి సారిగా గాయత్రి ఇంజనీరింగ్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ సి.వి.నాగేశ్వరరావు నవ్వుల క్లబ్ ప్రారంభించారు. తొలుత నలుగురు సభ్యులతో గత ఏడాది ఏప్రిల్ 15న దీనిని నెలకొల్పారు. నేడు నవ్వుల క్లబ్‌లో 40 మంది సభ్యులు ఉన్నారు. వీరంతా ప్రతి రోజు ఉదయం సమావేశమె నవ్వుల యోగం చేస్తుంటారు. క్లబ్‌లో సభ్యులుగా ఆటో డ్రైవర్ దగ్గర నుంచి మాజీ డీజీపీ వరకు ఉన్నారు. వీరంతా సందర్భానుసారం జోకులు వేసూత నవ్విస్తుంటారు.

ఈ క్లబ్‌లో చేరడానికి ఎటువంటి ఫీజులు లేవు. రండి...నవ్వండి...నవ్వుతూ వెళ్లండి..అనే నినాదమే ప్రధాన ధ్యేయంగా ఈ క్లబ్ వాకర్స్‌ను, సందర్శకులను ఆకట్టుకుంటోందని వ్యవస్థాపక సభ్యులు రిటైర్డ్ ప్రిన్సిపాల్ బి.వి.అప్పలనాయుడు, సూరిబాబులు తెలిపారు. తెన్నేటిపార్కులో ప్రతిరోజు ఉదయం 5.30 నుంచి 6.30 గంటల వరకు సభ్యులు సమావేశమై నవ్వుల థెరపీ ప్రక్రియ చేపడతారు. చప్పట్లు, స్ట్రెచ్చింగ్, హోహో....హాహా...హోహో...హాహా....(శ్వాస-నిశ్వాస క్రియలకు సంబంధించిన) నవ్వుల వ్యాయామం, యోగా చేస్తుంటారు.



కాసిన్ని జోకులు

సెల్ షాపు యజమాని : సెల్‌ఫోనులో కొత్త పాటలు రికార్డు చేయాలా...సిమ్ కార్డు ఉందా...

సుబ్బారావు : లేదు... రేషన్ కార్డు ఉంది..

బట్టల యజమాని : బిల్ చెల్లింపునకు ఆధార్ కార్డు ఇచ్చారేమిటి?

సుబ్బారావు : ఇక్కడ ఆల్ కార్డ్స్ ఆర్ ఏ సెప్టెడ్ ఇయర్... అని ఉందిగా..

నవ్వుతో ఉపశమనం

నవ్వు రుగ్మతలను పారద్రోలి మానసిక ఒత్తిడి నుంచి ఉపశమాన్ని కలిగిస్తుంది. అంతేకాకుండా ఇది సులువైన, వేగవంతమైన వ్యాయామం. మనసారా నవ్వగలిగితే మనం నిత్యం ఆనందంగా ఉండడానికి వీలవుతుంది.మానసిక ఒత్తిడి వల్ల సంక్రమించే రక్తపోటు, హృద్రోగం, మధుమేహం, ఊబకాయం, స్థూలకాయం అనేక రకాల రుగ్మతలను నవ్వు దూరం చేస్తుంది.

యోగాకు కులమత బేధాలు లేవు



నవ్వుల యోగాను ప్రతి ఒక్కరూ ఆచరించాలి. దీనికి కుల, మత, వర్గ బేధాలు లేవు. దీనిని ఒక వ్యాయామంగానే గుర్తించాలి. ప్రతి రోజూ నవ్వుల యోగసనాలు చేస్తే ఆరోగ్యానికి చాలా మంచిది. నేను దీని వల్ల ఎంతో ఆరోగ్యంగా ఉంటున్నాను. రోజంతా నా మనసు ప్రశాంతంగా ఉంటుంది. **-అప్పారావు, లాఫింగ్ క్లబ్ సభ్యుడు**

నవ్వుల యోగసానం భేష్



నవ్వుల యోగసనాలు ప్రతి ఒక్కరూ ఆచరించవచ్చు. ఇది బీపీ, సుగర్‌ను తగ్గించడంలో ఎంతో తోడ్పడుతుంది. సర్వాంగాసనం,సేతు బంధాసనం చేస్తాను. మనిషికి వాకింగ్, జాగింగ్‌తో పాటు నవ్వుల యోగసనాలు కూడా ఎంతో అవసరం.

-సూరిబాబు, లాఫింగ్ క్లబ్ సభ్యుడు

స్వచ్ఛతా వారోత్సవాలు ప్రారంభం

విశాఖపట్నం: రైల్వే మంత్రిత్వ శాఖ ప్రవేశపెట్టిన స్వచ్ఛభారత్ అభియాన్‌లో భాగంగా తూర్పుకోస్తారైల్వే వాల్తేరు డివిజన్‌లో రైల్ స్వచ్ఛతా పక్వాడా వారోత్సవాలు బుధవారం ప్రారంభమయ్యాయి. తాగునీరు, పారిశుధ్యం, పరిశుభ్రతపై 15 రోజులపాటు అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడంతోపాటు డివిజన్‌లోని అన్ని స్టేషన్లలో పారిశుధ్య తనిఖీలు చేపట్టనున్నారు. ఈ సందర్భంగా అదనపు డివిజనల్ రైల్వే మేనేజర్ అజయ్ అరోరా సారధ్యంలో డీఆర్‌ఎం కార్యాలయం నుంచి డీబీకే, వైర్‌లెస్ కాలనీ, అల్లిపురం రైల్వే క్వార్టర్స్ మీదగా రైల్వే స్టేషన్ వరకు బుధవారం నిర్వహించిన ర్యాలీలో బ్రాంచి అధికారులు, ఉద్యోగులు, క్రీడాకారులు, స్కౌట్స్ అండ్ గైడ్స్, సివిల్ డిఫెన్స్ వలంటీర్లు పారిశుధ్యం, పరిశుభ్రతంపై అవగాహన కల్పించారు. అనంతరం డివిజనల్ కల్చరల్ అసోసియేషన్ సభ్యులు స్టేషన్‌లో స్వచ్ఛతపై అవగాహన కల్పించే వీధి నాటకం ప్రదర్శించారు. ఈ సందర్భంగా డీఆర్‌ఎం ముకుల్ శరణ్ మధుర్ మాట్లాడుతూ రైల్వే పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా వుంచడం అందరి బాధ్యత అని, తద్వారా పరిశుభ్ర భారత్‌ను నిర్మించేవారవుతారని పేర్కొన్నారు. కాగా సాయంత్రం డీఆర్‌ఎం కార్యాలయంలో ప్రాంగణంలో ఏడీఆర్‌ఎం అధ్యక్షతన క్విట్ ఇండియా మూమెంట్ సంకల్ప పర్వ డే ప్రతిజ్ఞ నిర్వహించారు.


రైల్వే స్టేషన్ ప్రాంగణంలో అధికారులు

అలరించిన ఐఐఎం విద్యార్థుల ఫ్లాష్‌మాబ్

ఎంవీపీకాలనీ: స్వాతంత్ర్యభారతావనిపై అవగాహన కల్పిస్తూ ఐఐఎం విశాఖపట్నం విద్యార్థులు బీచ్‌రోడ్డు వైఎంసీఏ ఎదురుగా నిర్వహించిన ఫ్లాష్‌మాబ్ అలరించింది. ఈ సందర్భంగా పలు దేశభక్తి గీతాలకు వారు చేసిన నృత్యాలు సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. బాలకార్మిక వ్యవస్థ, మహిళా సాధికారిత, రైతుల ఆత్మహత్యలు తదితర అంశాలపట్ల అవగాహన కల్పిస్తూ ఫ్లాష్‌మాబ్ సాగింది.



అందరి సహకారంతో సంకల్ప్ పర్వ్ : ఎంపీ హరిబాబు

సీతంపేట: సంకల్ప్ పర్వ్‌కు అందరి సహకారం అవసరమని ఎంపీ హరిబాబు అన్నారు. సంకల్ప్ పర్వ్ 2022నాటికి పూర్తవుతుందన్నారు. 71 స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా బీజేపీ విశాఖ శాఖ సంకల్ప్ పర్వ్ ఉత్సవాన్ని పురస్కరించుకుని బీవీకే కళాశాలలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరిలో దేశభక్తిని పెంపొందించేందుకు, పేదరిక, కుల నిర్మూలనకు, స్వచ్ఛభారత్ తదితర వాటిని సాధించడానికే సంకల్ప్ పర్వ్‌ను కొనసాగిస్తున్నట్టు ఆయన చెప్పారు. బీజేపీ నగర ఉపాధ్యక్షురాలు, సంకల్ప్ పర్వ్ కన్వీనర్ కె.సుహాసిని ఆనంద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ కళాశాల నుంచి 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు. దేశభక్తి, బృంద గీతాలాపన పోటీలకు ప్రముఖ సంగీత దర్శకుడు, గాయకుడు పాలగుమ్మి రాజగోపాల్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు రాజకుమారి న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. భక్తి గీతాలు అలపించిన విద్యార్థుల్లో విజేతలను నిర్ణయించారు. ఎంపీ హరిబాబు, ఉత్తర ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు చేతుల మీదుగా విజేతలకు బహుమతులను, సర్టిఫికెట్లు అందచేశారు. ఈ పోటీల్లో మొదటి బహుమతిని శ్రీ ప్రకాష్ విద్యా సంస్థ విద్యార్థులు కైవశం చేసుకోగా, ద్వీతియ బహుమతిని శ్రీ కృష్ణ విద్యా మందిర్, తృతీయ బహుమతిని వాగ్దేవి పాఠశాలకు దక్కింది. బీజేపీ నగర అధ్యక్షుడు ఎం.నాగేంద్ర, సీఎస్ రావు, కళాశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీ హరిబాబు

పంపిణీకి సిద్ధంగా 15 వేల మట్టి విగ్రహాలు

విశాఖపట్నం, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): వినాయక చవితిని పురస్కరించుకుని 15వేల మట్టి విగ్రహాలను పంపిణీకి సిద్దం చేశామని కాలుష్య నియంత్రణ మండలి ఈఈ ఆర్.లక్ష్మీనారాయణ తెలిపారు. ఈ నెల 22వ తేదీ నుంచి నగరంలోని అన్ని రైతుబజార్లలో పంపిణీ చేసేందుకు రంగం సిద్ధం చేశామన్నారు. పర్యావరణానికి ఇబ్బందిలేకుండా మట్టి వినాయక విగ్రహాలతోనే పూజ చేయాలని కోరారు.

కాగా చవితి పందిళ్ల ప్రాంతాల్లో శబ్ద కాలుష్యంపై నిఘా పెడతామన్నారు. రాత్రి పదిగంటల తరువాత మైకులు వినియోగిస్తే భారీ జరిమానాతో పాటు జైలు శిక్ష వుంటుందని హెచ్చరించారు.

'ఆజీవక గ్రామీణ ఎక్స్‌ప్రెస్ యోజన' ముఖ్య ఉద్దేశం?



ఎస్.మహిపాల్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

జి.కె. అండ్ కరెంట్ అఫైర్స్



1. 2020, 2024, 2028 ఒలింపిక్స్‌ల్లో భారత ప్రమాణాల మెరుగుదలకు కావాల్సిన సూచనల నివేదికను కేంద్ర క్రీడల శాఖకు సమర్పించిన ఎనిమిది మంది సభ్యుల కమిటీలో లేనివారు?
ఎ) పుల్లెల గోపీచంద్ బి) వీరేన్ రస్కిన్హ
సి) మిల్కాసింగ్ డి) అభినవ్ బింద్రా
2. భారత సుప్రీంకోర్టు తదుపరి, 45వ ప్రధాన న్యాయమూర్తిగా ఎవరు ఎంపికయ్యారు?
ఎ) జస్టిస్ ఎన్.వి.రమణ బి) జస్టిస్ దీపక్ మిశ్రా
సి) జస్టిస్ రంజన్ గగోయ్
డి) జస్టిస్ సంజన్ కిషన్ కాలే
3. కెన్యా అధ్యక్షుడిగా ఇటీవల తిరిగి ఎవరు ఎన్నికయ్యారు?
ఎ) ఊహురు కెన్యాట్టా బి) డేనియల్ అరప్ మాయి
సి) జోమో కెన్యాట్టా డి) మవాయ్ కిబాకి
4. 2017 ఆగస్టు 11న ముప్పవరపు వెంకయ్య నాయుడు భారతదేశానికి ఎన్నో ఉపరాష్ట్రపతిగా ప్రమాణస్వీకారం చేశారు?
ఎ) 15 బి) 14 సి) 16 డి) 13
5. కేంద్ర సెన్సార్ బోర్డు నూతన ఛైర్మన్?
ఎ) ప్రసూన్ జోషి బి) విద్యాబాలన్
సి) పహలాజ్ నిహలని డి) అదూర్ గోపాలకృష్ణన్
6. 2017లో లండన్ వేదికగా జరిగిన 'ప్రపంచ అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్' జావెలిన్ త్రో విభాగంలో ఫైనల్‌కి చేరిన తొలి భారతీయుడు?
ఎ) నీరజ్ చోప్రా బి) దవిందర్‌సింగ్ ఖాంగ్
సి) వికాస్‌గౌడ్ డి) అనిల్‌కుమార్
7. ప్రపంచ జీవ ఇంధన దినోత్సవం?
ఎ) ఆగస్టు 12 బి) ఆగస్టు 10
సి) ఆగస్టు 15 డి) ఆగస్టు 9
8. పర్యావరణ హానికరమైన 50 మైక్రాన్లలోపు ప్లాస్టిక్ బ్యాగ్‌లను 'నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్' ఇటీవల ఏ ప్రాంతంలో నిషేధించింది?
ఎ) చెన్నై బి) బెంగళూరు సి) కోల్‌కతా డి) ఢిల్లీ
9. పేదలకు అతి తక్కువ ధరకు మందులను విక్రయించే 'ప్రధానమంత్రి భారతీయ జనౌషధ పరియోజన(పిఎంబిజెపి)' కేంద్రాలను 1000కి పైగా ఏర్పాటు చేయడానికి కేంద్రంతో ఇటీవల ఒప్పందం కుదుర్చుకొన్న రాష్ట్రం?
ఎ) బీహార్ బి) ఉత్తరాఖండ్
సి) ఉత్తరప్రదేశ్ డి) హర్యానా
10. 2017 నవంబరు 28న జరిగే 'ప్రపంచ భాగస్వామ్య సదస్సు'కు ఆతిథ్యమిస్తున్న నగరం?
ఎ) అహ్మదాబాద్ బి) కాన్పూర్
సి) మద్రాస్ డి) హైదరాబాద్
11. మసూమా ఎబ్తేకర్, మౌలావర్ది అనే మహిళలు ఏ దేశానికి ఉపాధ్యక్షులుగా ఇటీవల నియమితులయ్యారు?
ఎ) ఇరాన్ బి) పాకిస్థాన్ సి) ఇరాక్ డి) జోర్డాన్
12. పాకిస్థాన్ క్రికెట్ బోర్డు నూతన ఛైర్మన్?
ఎ) షహర్యార్‌ఖాన్ బి) నజమ్ సేథి
సి) జహీర్ అబ్బాస్ డి) జావెద్ మియందాద్
13. కేంద్ర స్వయం సహాయక సంఘాల కార్యక్రమాల డిజిటలైజేషన్ కోసం 'ఈ-శక్తి' అనే కార్యక్రమం నిర్వహిస్తున్న సంస్థ?
ఎ) స్మాల్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
బి) ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
సి) రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా
డి) నేషనల్ బ్యాంక్ ఫర్ రూరల్ అండ్ అగ్రికల్చర్ డెవలప్‌మెంట్
14. 'BIMSTEC' కి సంబంధించి సరైనది?
ఎ) బే ఆఫ్ బెంగాల్ ఇనిషియేటివ్ ఫర్ మల్టీ సెక్టోరల్ టెక్నికల్ అండ్ ఎకనమిక్ కోఆపరేషన్
బి) 1997 జూన్ 6న ప్రారంభం
సి) సభ్యదేశాలు - బంగ్లాదేశ్, ఇండియా, మయన్మార్, థాయ్‌లాండ్, భూటాన్, నేపాల్, శ్రీలంక డి) పైవన్నీ
15. 2017 ఆగస్టు 8న 'BIMSTEC' దేశాలు తమ తొలి విపత్తు నిర్వహణ విన్యాసాలను ఏ నగరంలో ప్రారంభించాయి?
ఎ) థింపు(భూటాన్)
బి) జయవర్ధనపుర కొట్టె(శ్రీలంక)
సి) నేపిడా(మయన్మార్)
డి) న్యూఢిల్లీ(ఇండియా)
16. అయోధ్య వివాదానికి సంబంధించి అన్ని కేసుల పరిశీలనకు సుప్రీం కోర్టు ఇటీవల నియమించిన ముగ్గురు జడ్జీల కమిటీకి నేతృత్వం వహిస్తున్నది?
ఎ) జస్టిస్ జాస్తి చలమేశ్వర్
బి) జస్టిస్ దీపక్ మిశ్రా
సి) జస్టిస్ కురియన్ జోసెఫ్
డి) జస్టిస్ రోహింటన్ ఫాలి నారిమన్
17. 2017కి గాను UEFA సూపర్ కప్ ఫుట్‌బాల్ టోర్నీ విజేత?
ఎ) రియల్ మాడ్రిడ్ క్లబ్
బి) యునైటెడ్ మాంచెస్టర్స్ క్లబ్
సి) బార్సిలోన క్లబ్ డి) మిలాన్ క్లబ్
18. 2017 ఆగస్టులో కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ 'ప్రపంచ ఏనుగుల దినోత్సవం' సందర్భంగా 'గజయాత్ర' ప్రచార కార్యక్రమం ప్రారంభించింది. 'ఏనుగుల దినోత్సవం' ఎప్పుడు?
ఎ) ఆగస్టు 16 బి) ఆగస్టు 9
సి) ఆగస్టు 8 డి) ఆగస్టు 12
19. అంగారక గ్రహంపై మేఘాల దృశ్యాలను చిత్రీకరించిన 'క్యూరియాసిటీ' రోవర్ ఏ దేశానికి చెందింది?
ఎ) జపాన్ బి) రష్యా సి) ఇండియా డి) అమెరికా
20. 2017 అక్టోబరు 19 నుంచి 29 వరకు రష్యా, భారత్ సంయుక్తంగా నిర్వహించనున్న సైనిక విన్యాసాలు?
ఎ) వరుణ బి) గరుడ సి) ఇంద్ర డి) మిత్రశక్తి
21. పదవికి రాజీనామా చేసిన గురుదీప్‌సింగ్ సప్పాల్ స్థానంలో నియమితులైన రాజ్యసభ టి.వి. నూతన సిఇఒ?
ఎ) సూర్యప్రకాశ్ బి) వెంపటి శశిశేఖర్
సి) శోభాసేన్ డి) మృదులాసిన్హా
22. 2017 ఆగస్టు 9, 10 తేదీల్లో 'ఇండియన్ టెక్నాలజీ కాంగ్రెస్'ను నిర్వహించిన నగరం?
ఎ) బెంగళూరు బి) హైదరాబాద్
సి) అలహాబాద్ డి) కోల్‌కతా
23. 'భారత్-ఆసియాన్ దేశాల యువసదస్సు'కి ఆతిథ్యం ఇచ్చిన నగరం?
ఎ) భోపాల్(మధ్యప్రదేశ్)
బి) మాండలే(మయన్మార్)
సి) కంపాంగ్ చామ్(కంబోడియ)
డి) సిసిలి(ఇండోనేషియా)
24. కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ ఇటీవల రూపొందించిన మూకీ(సంజ్ఞలు) భాషలో 'జనగణమన'కు దర్శకత్వం వహించింది?
ఎ) మధుర్ బండార్కర్ బి) అభిషేక్ చౌబే
సి) గోవింద్ నిహలాని డి) అలంక్రిత్ శ్రీవాస్తవ్
25. 2017 ఆగస్టులో భారత కోస్ట్‌గార్డ్ దళం ప్రవేశపెట్టిన తీరగస్తీ నౌక?
ఎ) ఐసిజిఎస్ మిత్ర బి) ఐసిజిఎస్ మౌర్య
సి) ఐసిజిఎస్ శౌర్య డి) ఐసిజిఎస్ సుచిత్ర
26. 2017కి గాను 'ద హ్యూగో అవార్డు' పొందిన నవల 'ద ఒబిలిస్క్ గేట్' రచయిత?
ఎ) ఎన్.పి.ఉల్లేఖ్ బి) నోరా.కె.జెమిసిన్
సి) జేవియర్ మోరో డి) అనురాధ రాయ్
27. 2017 నవంబరులో జరగాల్సిన అండర్ 19 క్రికెట్ ఆసియా కప్ ఆతిథ్య వేదికను బెంగళూరు నుంచి ఎక్కడికి మార్చారు?
ఎ) శ్రీలంక బి) మలేషియా
సి) బంగ్లాదేశ్ డి) పాకిస్థాన్
28. కుష్టు వ్యాధి నివారణ కోసం పోరాడి ఇటీవల మరణించిన 'రూత్‌ఫా' ఏ దేశంలో మరో 'మదర్ థెరిసా'గా వ్యవహరిస్తున్నారు?
ఎ) పాకిస్థాన్ బి) కజకిస్థాన్
సి) శ్రీలంక డి) నేపాల్
29. కజకిస్థాన్ రాజధాని అస్తానా వేదికగా ముగిసిన ఆసియా చాంపియన్‌షిప్‌లో కాంస్యం సాధించిన మహేశ్వరి చౌహాన్ ఏ క్రీడకు చెందిన వ్యక్తి?
ఎ) ఆర్చరీ బి) బాక్సింగ్ సి) టెన్నిస్ డి) షూటింగ్
30. 'దీన్‌దయాల్ అంత్యోదయ యోజన'లో భాగంగా కేంద్రం ప్రారంభించిన 'ఆజీవక గ్రామీణ ఎక్స్‌ప్రెస్ యోజన' ముఖ్య ఉద్దేశం?
ఎ) అసహాయ వర్గాలకు పెన్షన్ అందించడం
బి) వ్యవసాయ రంగంలో ఉచిత ట్రాక్టర్లు అందించడం
సి) గ్రామీణ ప్రాంతాల్లో రవాణా స్వయం సహాయక సంఘాలు నిర్వహించడం
డి) బ్యాంకింగ్ రంగంలో గ్రామీణ పరపతిని పెంచడం
31. ఏడిస్ ఈజిప్ట్ ద్వారా సంక్రమించే జికా వైరస్ క్యూలెక్స్ దోమల ద్వారా సంక్రమిస్తుందని ఏ దేశ శాస్త్రవేత్తల పరిశోధనలు వెల్లడించాయి?
ఎ) కెనడా బి) సెనెగల్ సి) పెరూ డి) బ్రెజిల్
32. SATH(సస్టైనబుల్ యాక్షన్ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ హ్యూమన్ క్యాపిటల్) కార్యక్రమంలో భాగంగా 'నీతి ఆయోగ్' ఆరోగ్య కార్యక్రమాలు అమలుచేస్తున్న మూడు రాష్ట్రాల్లో లేనిది?
ఎ) కర్ణాటక బి) అస్సాం సి) హర్యానా డి) ఉత్తరప్రదేశ్
33. SATH కార్యక్రమంలో భాగంగా 'నీతి ఆయోగ్' విద్య కార్యక్రమాలు అమలు చేస్తున్న మూడు రాష్ట్రాల్లో లేనిది?
ఎ) బీహార్ బి) ఒడిశా సి) జార్ఖండ్ డి) మధ్యప్రదేశ్
34. ఏ కార్యక్రమం 75 సంవత్సరాల ఉత్సవాల సందర్భంగా మోదీ నూతన భారత నిర్మాణం కోసం 'సంకల్ప్ సె సిద్ధి' అనే ప్రచారానికి పిలుపునిచ్చారు?
ఎ) చంపారన్ ఉద్యమం
బి) క్విట్ ఇండియా ఉద్యమం
సి) సహాయ నిరాకరణ ఉద్యమం
డి) శాసన ఉల్లంఘన ఉద్యమం
35. ఇటీవల గుజరాత్ నుంచి రాజ్యసభకు ఎన్నికైన ముగ్గురిలో లేనివారు?
ఎ) స్మృతి ఇరాని బి) అహ్మద్ పటేల్
సి) శంకర్ సింహ్ వాఘేలా డి) అమిత్‌షా
36. ఇటీవల మరణించిన కేంద్ర మాజీ మంత్రి, ప్రస్తుత అజ్మీర్ ఎం.పి. సన్వర్‌లాల్ జాట్ ఏ పార్టీకి చెందినవారు?
ఎ) నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ(ఎన్‌సిపి)
బి) భారతీయ జనతాపార్టీ(బిజెపి)
సి) ఇండియన్ నేషనల్ లోక్‌దళ్(ఐఎన్‌ఎల్‌డి)
డి) ఇండియన్ నేషనల్ కాంగ్రెస్(ఐఎన్‌సి)
37. ఆసియా సొసైటీ నుంచి 2017కి గాను 'ఆసియా గేమ్ చేంజర్స్ అవార్డు'కి ఎంపికైనది?
ఎ) నరేంద్ర మోదీ బి) రవీంద్ర జడేజా
సి) జాక్ మా డి) దేవ్ పటేల్
38. 17 దేశాలు పాల్గొన్న 'హార్ట్ ఆఫ్ ఆసియా' 8వ సమావేశానికి 2017 ఆగస్టులో ఆతిథ్యం ఇచ్చిన నగరం?
ఎ) అస్తానా(కజకిస్థాన్) బి) ఇస్తాంబుల్(టర్కీ)
సి) బాకు(అజర్‌బైజాన్) డి) న్యూఢిల్లీ(ఇండియా)
39. ప్రపంచ యువజన దినోత్సవంగా ఆగస్టు 12ని ఐక్యరాజ్య సమితి ఎప్పటి నుంచి నిర్వహిస్తుంది?
ఎ) 2000 బి) 1975 సి) 2002 డి) 1989
40. భారత్‌లో తొలిసారి 'విపత్తు నిర్వహణ సంస్థ'ను రైల్వే శాఖ ఏ గ్రామంలో ఏర్పాటు చేస్తుంది?
ఎ) హెజ్జాల(బెంగళూరు) బి) బికనూర్(తెలంగాణ)
సి) యలమంచలి(ఆంధ్రప్రదేశ్)
డి) గుర్‌గామ్(హర్యానా)
41. 2016 గణాంకాల ప్రకారం ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ వెలువరించిన నివేదిక ప్రకారం 2021 నాటికి ఆసియాలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందనున్న నగరం?
ఎ) ఢిల్లీ(ఇండియా) బి) హనోయ్(వియత్నాం)
సి) టోక్యో(జపాన్) డి) ముంబై(ఇండియా)
42. యు ట్యూబ్‌కు పోటీగా 2017 ఆగస్టు 10న ఫేస్‌బుక్ ప్రారంభించిన చానల్?
ఎ) బీ మై ఐస్ బి) విర్లో సి) వాచ్ డి) లిటిల్ వండర్
43. ఒలింపిక్ పతకం సాధించే సత్తా కలిగిన క్రీడాకారుల సహాయం కోసం ప్రారంభించిన 'టార్గెట్ ఆన్ ఒలింపిక్ పోడియం'లో చోటు పొందిన అతి పిన్న వయస్కుడు(15 ఏళ్లు) శపథ్ భరద్వాజ్ ఏ క్రీడాకారుడు?
ఎ) బ్యాడ్మింటన్ బి) స్విమ్మింగ్
సి) బాక్సింగ్ డి) షూటింగ్
44. భారత్‌తో సహా 80 దేశాలకు వీసా రహిత ప్రవేశానుమతి ఇస్తున్నట్లు ప్రకటించిన దేశం?
ఎ) సౌదీఅరేబియా బి) టర్కీ సి) ఫిజి డి) ఖతార్

సమాధానాలు

1) సి	7) బి	13) డి	21) బి	29) డి	37) డి		
2) బి	8) డి	14) డి	22) ఎ	30) సి	38) డి		
3) ఎ	9) సి	15) డి	23) ఎ	31) డి	39) ఎ		
4) డి	10) డి	16) బి	24) సి	32) సి	40) ఎ		
5) ఎ	11) ఎ	17) ఎ	25) సి	33) ఎ	41) ఎ		
6) బి	12) బి	18) డి	26) బి	34) బి	42) సి		
		19) డి	27) బి	35) సి	43) డి		
		20) సి	28) ఎ	36) బి	44) డి		

ఉద్యోగాలు

ఎన్‌హెచ్‌ఎఐ

నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా(ఎన్‌హెచ్‌ఎఐ)- కాంట్రాక్ట్ ప్రాతిపదికన సైట్ ఇంజనీర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **ఖాళీలు:** 18
కాంట్రాక్ట్ వ్యవధి: రెండేళ్లు
అర్హత: బిఇ/ బిటెక్(సివిల్) ఉత్తీర్ణతతోపాటు రోడ్ & హైవే వర్క్స్‌లో ఏడాది అనుభవం ఉండాలి.
వయసు: దరఖాస్తు నాటికి 30 ఏళ్లు ఉండాలి.
వేతనం: నెలకు రూ.50,000
దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 4
చిరునామా: Chief General Manager(Tech) & Regional Officer, Chennai
National Highways Authority of India Regional Office - Chennai
SRI Tower, 3rd Floor, DP - 34(SP), Industrial Estate, Guindy, Chennai, Tamil Nadu - 600032 **వెబ్‌సైట్:** www.nhai.org

ఆర్మీ వార్ కాలేజ్

మధ్యప్రదేశ్, మహోలోని ఆర్మీ వార్ కాలేజ్ - కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **ఖాళీలు:** 10
పోస్టులు: ఎల్‌డిసి 3, సివిలియన్ మోటార్ డ్రైవర్ 2, కుక్ 1, సూపర్‌వైజర్ 3, ఫాటిగ్‌మన్ 1
అర్హత: పోస్టును అనుసరించి మెట్రిక్యులేషన్/ ఇంటర్ ఉత్తీర్ణత + నిమిషానికి 30 పదాల టైపింగ్ వేగం+ ఏడాది అనుభవం ఉండాలి
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, స్కిల్ టెస్ట్, ఫిజికల్ టెస్ట్, ప్రాక్టికల్ టెస్ట్, టైపింగ్ టెస్ట్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.50
దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 27
చిరునామా: The Presiding Officer, Civilian Direct Recruitment(Scrutiny of Applications) Board, Junior Command Wing, Army War College, Mhow, Madhya Pradesh - 453441

పప్పు ధాన్యాల ఉత్పత్తిలో భారతదేశ స్థానం?



సందీప్ కంభంపాటి
సీనియర్ ఫ్యాకల్టీ

భారతదేశ వ్యవసాయ రంగం

1. భారతదేశంలో సుమారు ఎంత శాతం జనాభా వ్యవసాయంపై ఆధారపడి ఉంది?
ఎ) 46 బి) 50 సి) 58 డి) 64
2. స్థూల జాతీయోత్పత్తిలో వ్యవసాయ రంగం వాటా ఎంత శాతం?
ఎ) 14 బి) 15 సి) 16.5 డి) 17.5
3. భారతదేశంలో ఎంత శాతం జనాభా పేదరికంలో ఉంది?
ఎ) 24 బి) 25 సి) 26 డి) 27
4. ఒక దేశ అభివృద్ధికి సరైన నిర్వచనం దేనితో తెలుస్తుంది?
ఎ) వ్యవసాయ రంగం బి) రవాణా రంగం
సి) స్థూల ఉత్పత్తి రంగం డి) తలసరి ఆదాయం
5. భారత ఆర్థిక వ్యవస్థ ఎక్కువగా దేనిపై ఆధారపడి ఉంది?
ఎ) తయారీ రంగం బి) కార్పొరేట్ రంగం
సి) ప్రభుత్వ రంగం డి) వ్యవసాయ రంగం
6. 'ఆపరేషన్ ఫ్లడ్'కు పితామహుడు?
ఎ) నార్మన్ బోర్లాగ్ బి) ఎం.ఎస్. స్వామినాథన్
సి) డా. వర్గీస్ కురియన్ డి) విలియం గాండీ
7. భారతదేశంలో నూనె గింజల ఉత్పత్తి పెరగడానికి కారణం
ఎ) వైట్ రెవల్యూషన్ బి) ఎల్లో రెవల్యూషన్
సి) గ్రీన్ రెవల్యూషన్ డి) బ్రౌన్ రెవల్యూషన్
8. భారతదేశంలో అత్యధికంగా తేయాకును ఉత్పత్తి చేసే రాష్ట్రం?
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) సిక్కిం
సి) అసోం డి) పశ్చిమ బెంగాల్
9. జాతీయ వ్యవసాయ బీమా పథకం ఎప్పటినుంచి అమల్లోకి వచ్చింది?
ఎ) 1997 అక్టోబరు బి) 1998 అక్టోబరు
సి) 1999 అక్టోబరు డి) 2000 అక్టోబరు
10. కింది వాటిలో ఖరీఫ్ పంట కానిది?
ఎ) జొన్న బి) మొక్క జొన్న
సి) వేరుశనగ డి) గోధుమ
11. కిందివాటిలో భారత జాతీయ ఆదాయాన్ని మదించే సంస్థ?
ఎ) ప్రణాళికా సంఘం
బి) జాతీయ డేటా సెంటర్
సి) జాతీయ గణాంక సంస్థ
డి) ఏదీకాదు
12. నేషనల్ శాంపిల్ సర్వే సంస్థను ఎప్పుడు ప్రారంభించారు?
ఎ) 1947 బి) 1948
సి) 1949 డి) 1950
13. దేశంలో అత్యధికంగా రబ్బరును ఉత్పత్తి చేసే రాష్ట్రం?
ఎ) పశ్చిమ బెంగాల్ బి) గుజరాత్
సి) ఉత్తరప్రదేశ్ డి) కేరళ
14. 'ద ఫ్యూచర్ ఆఫ్ ఇండియా' గ్రంథ రచయిత?
ఎ) అమర్త్యసేన్ బి) బిమల్ జలాన్
సి) అభిషేక్ నాయర్ డి) చేతన్ భగత్
15. కుద్రేముఖ్ ఇనుప ఖనిజ ఫీల్డ్ ఏ రాష్ట్రంలో ఉంది?
ఎ) కేరళ బి) తమిళనాడు
సి) గుజరాత్ డి) కర్ణాటక
16. కూరగాయల ఉత్పత్తిలో భారతదేశ స్థానం?
ఎ) మొదటి బి) రెండు 3) మూడు 4) నాలుగు

జనరల్ స్టడీస్ - ఇండియన్ ఎకానమీ



17. పప్పు ధాన్యాల ఉత్పత్తిలో భారతదేశ స్థానం?
ఎ) మొదటి బి) రెండు
సి) మూడు డి) నాలుగు
18. నాబార్డ్‌ను ఎప్పుడు స్థాపించారు?
ఎ) 1980 బి) 1981 సి) 1982 డి) 1983
19. హరిత విప్లవం ఎప్పుడు ప్రారంభమైంది?
ఎ) 1964 - 65 బి) 1965 - 66
సి) 1966 -67 డి) 1967 - 68
20. ప్రధాన మంత్రి గ్రామోద్యమ యోజన ఎప్పుడు ప్రారంభమైంది?
ఎ) 1999 బి) 2000 సి) 2001 డి) 2002
21. కింది వారిలో నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ చట్టాన్ని ఎవరు ప్రకటించారు?
ఎ) ప్రణబ్ ముఖర్జీ బి) మన్మోహన్ సింగ్
సి) చిదంబరం డి) అరుణ్ జైట్లీ
22. ప్రభుత్వ కిసాన్ క్రెడిట్ కార్డ్ పథకాన్ని ఎప్పుడు ప్రారంభించారు?
ఎ) 1953 ఏప్రిల్ బి) 1998 ఆగస్టు
సి) 1991 జూలై డి) 1995 నవంబరు
23. కిసాన్ కాల్ సెంటర్లను ఎప్పుడు ప్రారంభించారు?
ఎ) 2000 జూలై బి) 2002 మార్చి
సి) 2004 మార్చి డి) 2004 జనవరి
24. మైక్రో ఇరిగేషన్ పథకాన్ని ఎప్పుడు ప్రారంభించారు?
ఎ) 2002 మార్చి బి) 2004 మార్చి
సి) 2004 జనవరి డి) 2006 జనవరి
25. 2013- 14 లెక్కల ప్రకారం అత్యధికంగా ఆహార ధాన్యాలను ఉత్పత్తి చేసిన రాష్ట్రం?
ఎ) మధ్యప్రదేశ్ బి) పంజాబ్
సి) ఉత్తరప్రదేశ్ డి) మహారాష్ట్ర
26. 2010 లెక్కల ప్రకారం భారతదేశంలో చెరువుల ద్వారా అత్యధిక భూమి సాగులో ఉన్న రాష్ట్రం?
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) కర్ణాటక
సి) తమిళనాడు డి) ఉత్తరప్రదేశ్
27. జాతీయ ఆహార భద్రత పథకాన్ని ఏ కాలంలో ప్రారంభించారు?
ఎ) తొమ్మిదో పంచవర్ష ప్రణాళిక మధ్యలో
బి) పదో పంచవర్ష ప్రణాళిక చివరలో
సి) పదకొండో పంచవర్ష ప్రణాళిక మధ్యలో
డి) పదకొండో పంచవర్ష ప్రణాళిక చివరలో
28. 'రాష్ట్రీయ కృషి వికాస్ యోజన'ను ప్రకటించినవారు?
ఎ) నరేంద్రమోది బి) మన్మోహన్ సింగ్
సి) ఎ.బి. వాజపేయి డి) ఐ.కె. గుజ్రాల్
29. భారత్‌లో జనపనార సాగు, ఏ నదీ పరీవాహక ప్రాంతంలో ఎక్కువగా కేంద్రీకృతమైంది?
ఎ) గంగ బి) మహానది
సి) బ్రహ్మపుత్ర డి) గోదావరి
30. భారత్‌లో అతి పొడవైన సేద్య కాలువ?
ఎ) బకింగ్ హం బి) సర్వాంద్
సి) ఇందిరాగాంధీ డి) సట్లెజ్ - యమున
31. అత్యధికంగా పత్తిని ఉత్పత్తి చేసే రాష్ట్రం?
ఎ) మహారాష్ట్ర బి) మధ్యప్రదేశ్
సి) ఆంధ్రప్రదేశ్ డి) గుజరాత్
32. రబీ, ఖరీఫ్‌లే కాక వ్యవసాయ రంగంలోని మరో కాలం?
ఎ) జమాద్ బి) బరేసాతి సి) షరద్ డి) ఝుం
33. నేలకు ఎక్కువ నత్రజనిని అందించాలంటే ఏ పంటను పండించాలి?
ఎ) గోధుమ బి) ఆవాలు
సి) పొద్దు తిరుగుడు డి) చిరుధాన్యాలు
34. కింది వాటిలో ఏ పంటకు నల్ల రేగడి భూమి ఎక్కువగా అనుకూలించదు?
ఎ) పత్తి బి) గోధుమ
సి) వేరుశనగ డి) బంగాళదుంప
35. కింది వాటిలో వాణిజ్య పంట ఏది?
ఎ) వరి బి) గోధుమ
సి) చెరకు డి) జొన్నలు
36. కేరళలో ఎక్కువగా వినియోగించే వరి వంగడాన్ని ఉప్పునేలలో కూడా సాగుచేయవచ్చు. అయితే దాని పేరు?
ఎ) నీవారా బి) పొక్కలి సి) పొన్ని డి) సాంబ
37. పర్వత ప్రాంతాల్లో దేనిని ఎక్కువగా పండిస్తారు?
ఎ) వరి బి) తేయాకు
సి) వేరుశనగ డి) బంగాళదుంప
38. భారత్‌లో ఎక్కువగా ఉత్పత్తయ్యే కాఫీ రకం?
ఎ) ఓల్డ్ చిక్స్ బి) కూర్గె
సి) అరబిక్ డి) కెంట్స్
39. కేంద్రీయ వరి పరిశోధన సంస్థ ఎక్కడ ఉంది?
ఎ) బెంగళూరు బి) కాన్పూరు
సి) కోయంబత్తూరు డి) కటక్
40. ఏ పంచవర్ష ప్రణాళిక కాలంలో వ్యవసాయ రంగంలో రుణాత్మక వృద్ధి నమోదయింది?
ఎ) మూడో బి) రెండో
సి) ఏడో డి) తొమ్మిదో

సమాధానాలు

1) సి 2) డి 3) సి 4) డి 5) డి 6) సి 7) బి 8) సి 9) సి 10) డి 11) సి 12) డి 13) డి 14) బి 15) డి 16) బి 17) ఎ 18) సి 19) సి 20) బి 21) ఎ 22) బి 23) డి 24) డి 25) సి 26) సి 27) డి 28) బి 29) ఎ 30) సి 31) డి 32) ఎ 33) డి 34) సి 35) సి 36) బి 37) బి 38) సి 39) డి 40) ఎ

ఉద్యోగాలు

గెయిల్ ఇండియా

గెయిల్ ఇండియా లిమిటెడ్ - కింది విభాగాల్లో **ఎస్ 3 & ఎస్ 5** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 151
విభాగాలు: ఎలక్ట్రికల్, ఫైనాన్స్ & అకౌంట్స్, ఇన్‌స్ట్రుమెంటేషన్, లేబొరేటరీ, మార్కెటింగ్, అఫిషియల్ లాంగ్వేజ్, స్టోర్స్ & పర్చేజ్
పూర్తి సమాచారం కోసం వెబ్‌సైట్ చూడవచ్చు.
దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
వెబ్‌సైట్: www.gailonline.com

ఇండియన్ ఎయిర్ ఫోర్స్

ఇండియన్ ఎయిర్ ఫోర్స్ (ఐఎఎఫ్)- **సూపరింటెండెంట్, స్టోర్ కీపర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 95
పోస్టులు - ఖాళీలు: స్టోర్ సూపరింటెండెంట్ 55, స్టోర్ కీపర్ 40
అర్హత: సూపరింటెండెంట్‌కు డిగ్రీ పూర్తిచేసి ఉండాలి. స్టోర్ కీపర్ పోస్టుకు ఇంటర్ ఉత్తీర్ణులై ఉండాలి. రెండు పోస్టులకు స్టోర్ అకౌంట్స్ మెయింటైన్ చేయడంలో అనుభవం ఉండాలి.
వయసు: 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, స్కిల్ టెస్ట్, ప్రాక్టికల్ టెస్ట్ ఆధారంగా
పరీక్ష కేంద్రం: ఢిల్లీ
ఆర్డినరీ పోస్టు ద్వారా దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 9
చిరునామా: Director PC(AHC), Air Head quarter, J Block, New Delhi - 110106
వెబ్‌సైట్: www.indianforce.nic.in

ఎఎహెచ్‌సి

అగ్రికల్చర్ & హార్టికల్చర్ కార్పొరేషన్- కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 1600
పోస్టులు: డిస్ట్రిక్ట్ ఆఫీసర్(డేటా కలెక్షన్) 1182, డిస్ట్రిక్ట్ మేనేజర్ 197, ఎంఐఎస్ ఆఫీసర్ 197, ఏరియా మేనేజర్ 20, స్టేట్ హెడ్ 4
అర్హత: డిగ్రీ/ పీజీ ఉత్తీర్ణులై ఉండాలి
ఎంపిక: పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.700
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 2
వెబ్‌సైట్: www.aahc.org.in

వెస్ట్రన్ కోల్‌ఫీల్డ్ లిమిటెడ్

వెస్ట్రన్ కోల్‌ఫీల్డ్ లిమిటెడ్- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
మొత్తం ఖాళీలు: 657
పోస్టులు - ఖాళీలు: మైనింగ్ సిర్దార్ 298, స్టాఫ్ నర్స్ 64, టెక్నీషియన్(రేడియోగ్రాఫర్ 1, పాథలాజికల్ 9, రిఫ్రాక్షన్/ ఆప్టోమెట్రీ 1), ఆడియొమెట్రీ టెక్నీషియన్ 4, జూనియర్ టెక్నీషియన్ (ఇసిజి/ ఇఇజి) 4, ఫార్మసిస్ట్ ట్రైనీ 2, ఓవర్సీర్ (సివిల్) 4, జూనియర్ టెక్నీషియన్ ఇన్‌స్పెక్టర్/ జూనియర్ కెమిస్ట్ 48, జూనియర్ డేటా ఎంట్రీ ఆపరేటర్ 32, ట్రాన్స్‌లేటర్ ట్రైనీ 9, క్లర్క్ 139, స్టోర్ ఇష్యూ క్లర్క్ 31, అసిస్టెంట్ లోడింగ్ క్లర్క్ 11
అర్హత: పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో డిప్లొమా/ ఇంటర్/ మెట్రిక్యులేషన్/ డిగ్రీ పాసై ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 30
వెబ్‌సైట్: www.westerncoal.nic.in

ఐఐఎం

విశాఖపట్నంలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
పోస్టులు: అకౌంటెంట్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్(జనరల్ అడ్మినిస్ట్రేషన్), జూనియర్ ఇంజనీర్, సీనియర్ లైబ్రరీ& ఇన్ఫో అసిస్టెంట్, స్టోర్ అండ్ పర్చేజ్ ఆఫీసర్
వెబ్‌సైట్: www.iimv.ac.in/careers

ఐజిఎన్‌టియు

ఇందిరాగాంధీ నేషనల్ ట్రైబల్ యూనివర్సిటీ (ఐజిఎన్‌టియు)- ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
క్యాంపస్‌లు: అమర్‌కంటక్ క్యాంపస్ (యోగా డిపార్ట్‌మెంట్, కృషి విజ్ఞాన్ కేంద్ర ఐసిఎఆర్ ప్రాజెక్ట్, మోడల్ ట్రైబల్ స్కూల్), రీజనల్ క్యాంపస్ (మణిపూర్)(డిపార్ట్‌మెంట్ ఆఫ్ సోషియాలజీ, సోషల్ ఆంత్రపాలజీ, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్)
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 11
వెబ్‌సైట్: www.igntu.ac.in/recruitment.htm

ఇసిఐఎల్

ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఇసిఐఎల్) - కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది
పోస్టులు: ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్(న్యూక్లియర్), జనరల్ మేనేజర్(ఆర్&డి), డిప్యూటీ జనరల్ మేనేజర్(కంపెనీ సెక్రటరీ), పర్చేజ్ మేనేజర్, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్, అకౌంట్స్ ఆఫీసర్, పర్సనల్ ఆఫీసర్
వెబ్‌సైట్: http://careers.ecil.co.in

రైట్స్ లిమిటెడ్

రైట్స్ లిమిటెడ్ - కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
పోస్టులు: అడిషనల్ జనరల్ మేనేజర్ (సివిల్) 2, జాయింట్ జనరల్ మేనేజర్(సివిల్ 2, ఇ&ఎం ఎక్స్‌పర్ట్ 2), మేనేజర్(సోషియాలజీ, సోషల్ వర్క్) 1, అసిస్టెంట్ మేనేజర్(ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీరింగ్ 2, సోషియాలజీ / సోషల్ వర్క్ 2, ట్రాన్స్‌పోర్ట్ ప్లానింగ్ 4), సీనియర్ డిప్యూటీ జనరల్ మేనేజర్ (సివిల్) 1, డిప్యూటీ జనరల్ మేనేజర్(సివిల్) 1
పూర్తి వివరాలకు ఆగస్టు 26 నాటి ఎంప్లాయిమెంట్ న్యూస్ చూడవచ్చు
వెబ్‌సైట్: www.rites.com

మహా సంగ్రామం

(మొదటి పేజీ తరువాయి)

ప్రక్రియ నిలిచిపోయింది. అప్పటి నుంచి సీనియర్ ఐఏఎస్ అధికారిని ప్రత్యేక అధికారిగా నియమించి జీవీఎంసీ పాలనను కొనసాగిస్తున్నారు. అనకాపల్లి మునిసిపాలిటీతోపాటు సలాపువానిపాలెం, వల్లూరు, తాడి, రాజులపాలెం, కొప్పాక పంచాయతీల నుంచి విలీనానికి వ్యతిరేకంగా కేసులు వేసినవారంతా వాటిని ఉపసంహరించుకున్నారు. భీమిలి మునిసిపాలిటీ విలీనానికి వ్యతిరేకంగా కేసులు వేసినవారు కూడా ఒక్కరు మినహా మిగిలినవారంతా కేసులను వెనక్కితీసుకున్నారు. అయితే కాపులుప్పాడ, చేపలుప్పాడ, జేవీ అగ్రహారం, నిడిగట్టు, నగరపాలెం పంచాయతీల పెద్దలు కేసులు వెనక్కి తీసుకోకపోవడంతో ఆ ఐదు పంచాయతీలకు ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించేసింది. భీమిలి విలీనంపై దాఖలైన కేసుల్లో ఒక్కటి మాత్రం పెండింగ్‌లో వుండిపోయింది. పాలకవర్గం గడువు ముగిసి ఐదున్నరేళ్లు దాటుతున్నా ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదంటూ నగరానికి చెందిన పలువురు హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యాలను దాఖలు చేశారు. అయినప్పటికీ దీనిపై ఎలాంటి స్పందన లేకపోవడంతో మరో రెండేళ్లపాటు జీవీఎంసీకి ఎన్నికలు జరిగే అవకాశం లేదనే నిర్ణయానికి అంతా వచ్చేశారు. అలాంటి సమయంలో రాష్ట్ర ప్రభుత్వం ఒక్కసారిగా జీవీఎంసీ వార్డుల సంఖ్యను నిర్ధారిస్తూ గెజిట్ నోటిఫికేషన్ జీవోను జారీచేయడం అందరినీ ఆశ్చర్యంలో ముంచెత్తింది. విలీనాన్ని వ్యతిరేకించిన భీమిలి నియోజకవర్గ పరిధిలోని ఐదు గ్రామాలను మినహాయిస్తూ ఈ జీవో జారీచేసింది.

72 నుంచి 81కి పెరిగిన వార్డులు

రాష్ట్ర ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన జీవోలో జీవీఎంసీ పరిధిలో వార్డుల సంఖ్యను 72 నుంచి 81కి పెంచింది. 2011 జనాభా లెక్కల ప్రకారం జీవీఎంసీ జనాభా 17,30,320, అనకాపల్లి మునిసిపాలిటీ జనాభా 86,612, భీమిలి మునిసిపాలిటీ జనాభా 54,865గానూ, జీవీఎంసీలో విలీనమైన ఐదు గ్రామాల జనాభా 9,889 గానూ పేర్కొంది. విలీనం తర్వాత మొత్తం జీవీఎంసీ జనాభాను 18,81,686 తేల్చింది. దీనిప్రకారం మొదటి పది లక్షల జనాభాకు 63 వార్డులు, మిగిలిన జనాభాకు ప్రతి 50 వేల మందికి ఒక వార్డు చొప్పున 18 వార్డులుగా నిర్ధారించింది. ఈ మేరకు బుధవారం జారీచేసిన జీవోలో స్పష్టంగా పేర్కొంది. వార్డులను పునర్వ్యవస్థీకరిస్తూ సరిహద్దులను నిర్ణయిస్తూ నివేదిక పంపాలని జీవీఎంసీ టౌన్‌ప్లానింగ్ అధికారులకు మౌఖిక ఆదేశాలు జారీచేసింది. దీంతో టౌన్‌ప్లానింగ్ అధికారులు వార్డుల పునర్విభజనకు సంబంధించిన ఫైళ్ల బూజు దులిపే పనిలో పడ్డారు.

అక్టోబర్ లేదా నవంబర్‌లో ఎన్నికలు?

కీలక నగరాల కార్పొరేషన్ల ఎన్నికలపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టిసారించినట్టు తెలుస్తోంది. ఇందులో భాగంగానే జీవీఎంసీ వార్డులపై జీవో జారీచేసినట్టు తెలుస్తోంది. వార్డుల సంఖ్య నిర్ధారణ తర్వాత అంకం పునర్వ్యవస్థీకరణ. దీనిపై టౌన్‌ప్లానింగ్ అధికారులు పూర్తిస్థాయిలో అధ్యయనం జరిపి జనాభా సంఖ్యను బట్టి వార్డుల హద్దులను నిర్ణయిస్తారు. ఆ ప్రక్రియ పూర్తయిన వెంటనే ప్రభుత్వానికి నివేదిక అందజేస్తారు. తర్వాత దీనిపై ఎలాంటి వివాదాలు తలెత్తకపోయినట్టయితే రాష్ట్రప్రభుత్వం వార్డుల రిజర్వేషన్లు ఖరారు చేస్తూ నోటిఫికేషన్ జారీచేస్తూ అభ్యంతరాల స్వీకరణకు నెల రోజులు గడువు ఇస్తుంది. దీనిపై ఎలాంటి అభ్యంతరాలు వ్యక్తంకానట్టయితే తర్వాత గెజిట్ నోటిఫికేషన్ ఇస్తుంది. తర్వాత మేయర్ రిజర్వేషన్‌ను ఖరారు చేస్తూ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేస్తుంది.

ఆశావహుల్లో కోలాహలం

జీవీఎంసీ వార్డుల సంఖ్యను నిర్ధారిస్తూ ప్రభుత్వం బుధవారం జీవో జారీచేయగానే ఆశావహుల్లో కోలాహలం ప్రారంభమైంది. జీవీఎంసీ ఎన్నికలపై ఈనెల 14న 'ఆంధ్రజ్యోతి'లో కథనం ప్రచురితమైంది. ఈ నేపథ్యంలో పలువురు ఆశావహులు బుధవారం 'ఆంధ్రజ్యోతి' ప్రతినిధికి ఫోన్ చేసి ఎన్నికలు ఎప్పుడు జరగొచ్చని వాకబు చేయడం గమనార్హం. గణేష్ ఉత్సవాలకు వారం రోజుల ముందు రాష్ట్రప్రభుత్వం జీవీఎంసీ ఎన్నికల నిర్వహణకు తొలి అడుగు వేయడంతో తమ జేబులు గల్ల అయిపోతాయంటూ కొందరు ఆవేదన వ్యక్తం చేస్తుండడం గమనార్హం. టీడీపీ, వైసీపీ నేతల్లో మేయర్ పీఠం ఆశిస్తున్న పలువురు అప్పుడే జీవీఎంసీ ఎన్నికల అంశంపై ఆసక్తిగా తమ సన్నిహితులతో చర్చలు ప్రారంభించేశారు.

భీమిలి నుంచే వార్డుల విభజన?

గతంలోనే ప్రతిపాదనలు

(ఆంధ్రజ్యోతి/విశాఖపట్నం)

గ్రేటర్ విశాఖ నగర పాలక సంస్థలో వార్డుల సంఖ్యను పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఈ నేపథ్యంలో వార్డుల విభజన ఎటువైపు నుంచి మొదలవుతుందనే ఆసక్తి సర్వత్రా నెలకొంది. దీనికి సంబంధించి గతంలోనే జీవీఎంసీ టౌన్‌ప్లానింగ్ అధికారులు ప్రతిపాదనలు రూపొందించారు. క్లాక్‌వైజ్‌లో భీమిలి నుంచి వార్డుల విభజన ప్రారంభించి తిరిగి భీమిలి మునిసిపల్ ఏరియాలోనే ముగించాలని సూచించారు. అదే జరిగితే భీమిలిలోనే ఒకటో వార్డు మొదలవుతుంది. అక్కడ నుంచి భీమిలి నియోజకవర్గం...తరువాత విశాఖ తూర్పు, ఉత్తర, దక్షిణ, పశ్చిమ మీదుగా గాజువాక, అనకాపల్లి, పెందుర్తి మీదుగా తిరిగి భీమిలిలో ముగుస్తోంది. అయితే ఈ ప్రతిపాదన యథావిధిగా కొనసాగుతుందా? లేదా అనకాపల్లి నుంచి ప్రారంభిస్తారా అనే దానిపై త్వరలో స్పష్టత రానున్నది. గతంలో అంటే 2007లో జీవీఎంసీ ఎన్నికల సమయంలో తూర్పు నుంచి వార్డుల విభజన ప్రారంభించి (క్లాక్‌వైజ్‌గానే) చివరకు పెందుర్తితో ముగించారు.

వుడాకు ఇంకా సెలవులే!

విశాఖపట్నం, (ఆంధ్రజ్యోతి): వరుసగా నాలుగు రోజులు సెలవులు కలిసి వచ్చాయి. ఉద్యోగులు అంతా సంబర పడ్డారు. వాటిని ఉపయోగించుకున్నారు. విశాఖపట్నం నగరాభివృద్ధి సంస్థ(వుడా) విభాగాధిపతులకు ఆ సెలవులు ఇంకా సరిపోయినట్టు లేవు. చాలా మంది బుధవారం కూడా విధులకు హాజరు కాలేదు. వుడా వీసీ బసంత్‌కుమార్ సొంత పనులపై ఢిల్లీ వెళ్లారు. 18న తిరిగి వస్తానని ముందు చెప్పారు. వీసీ లేరు కాబట్టి మిగిలిన వారు బాధ్యతగా వుండాలి. కానీ ఎవరికి వారు సెలవులు తీసుకొని వెళ్లిపోయారు. దాంతో వుడా విభాగాలన్నీ వెలవెలబోతున్నాయి. చీఫ్ ఇంజనీర్ చంద్రయ్య ఆగస్టు 15న జెండాను ఎగురవేసి అమరావతి నుంచి పిలుపురావడంతో విజయవాడ వెళ్లిపోయారు. సెక్రటరీ శ్రీనివాస్ సెలవులో కొనసాగుతున్నారు. చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్ హరిప్రసాద్, ఎస్టేట్ ఆఫీసరు కూడా సెలవులోనే వున్నారు. ప్లానింగ్ విభాగం సీయూపీ భవానీ శంకర్ తప్ప మిగిలిన వారు ఎవరూ కార్యాలయంలో కనిపించడం లేదు.

తిరిగి రాని విభాగాధిపతులు

అవార్డుల పైనా విమర్శలు

ఏ సంస్థలోనైనా బాగా పనిచేసే వారికి అవార్డులు ఇస్తారు. కానీ వుడాలో అవార్డులకు ఉద్యోగులను ఎలా ఎంపిక చేశారో అర్థం కావడం లేదు. ఏడాది కిందట అమరావతిలో పనులకోసం ఇంజనీరింగ్ అధికారులను డిప్యుటేషన్‌పై పంపాలని మంత్రి నారాయణ కోరగా అప్పటి సీఈ జయరామిరెడ్డి సహా ఆరుగురిని అటు పంపారు. ఈఈ బలరామరాజు అక్కడికి వెళ్లడానికి ఇష్టం లేక ఆరు నెలలు సెలవు పెట్టేశారు. ప్రభుత్వ అవసరాలకు ఉపయోగపడకపోతే ఎందుకు అని ఆయన సెలవు ముగించుకొని వచ్చాక చేర్చుకోవడానికి అప్పటి వీసీ బాబూరావు నాయుడు అంగీకరించలేదు. పైరవీలు చేసుకొని ఎలాగోలా విధుల్లో చేరారు. ఇపుడు ఆయనకు ఉత్తమ ఉద్యోగిగా ఎంపిక చేసి అవార్డు ఇచ్చారు. ఏడాదిలో ఆరునెలలు విధుల్లో లేకుండా పోయిన వ్యక్తికి ఎలా ఇస్తారని ఉద్యోగులు ప్రశ్నిస్తున్నారు. అలాగే ప్లానింగ్ విభాగానికి డిప్యుటేషన్‌పై ఓ పీవో వచ్చి ఏడాది కూడా పూర్తి కాలేదు. అసలు ఇక్కడ పీవో పోస్టే లేదు. అయినా పైనుంచి ఉత్తర్వులు తెచ్చుకొని వచ్చి చేరిపోయారు. ఇక్కడ వుడా పరిధిపై పూర్తిగా అవగాహన కూడా రాలేదు. అప్పుడే ఆమెకి కూడా ఉత్తమ ఉద్యోగి అవార్డు ఇచ్చేశారు. ఇదే విభాగంలో పని అంటే ఆమడ దూరం వెళ్లిపోయే ఓ అసిస్టెంట్ ప్లానింగ్ అధికారికి కూడా అవార్డు ఇచ్చేశారు. వీసీ సెలవులో వుండడంతో ఎవరికి నచ్చినట్టు వారు అవార్డులు ఇచ్చేసుకున్నారనే మాటలు వినిపిస్తున్నాయి. ఇకపై అయినా విశ్వాసంతో, మంచిగా పని చేసే వారికి అవార్డులు ఇవ్వాలని ఉద్యోగులు కోరుతున్నారు.

మూడు కేంద్రాల్లో గ్రూప్ -1 పరీక్షలు

విశాఖపట్నం, (ఆంధ్రజ్యోతి): ఈనెల 17 నుంచి 28 వరకు గ్రూప్-1 మెయిన్స్ పరీక్ష విశాఖపట్నంలో మూడు కేంద్రాలలో నిర్వహించనున్నట్టు జిల్లా రెవెన్యూ అధికారి చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో పరీక్షల ఏర్పాట్లపై ఆయన సమీక్షించారు. ఈనెల 17 నుంచి 28 వరకు అనందపురం మండలం గుడిలోవ, ఐవోసీ పెట్రోల్‌బంకు వద్ద ఉన్న ఏక్యూజే పీజీ కేంద్రంలో ఉదయం 10 గంటల నుంచి 1 గంట వరకు పరీక్షలు ఉంటాయని తెలిపారు. అభ్యర్థులు తమ ఒరిజినల్ గుర్తింపు కార్డులలో ఏదైనా ఒకదానిని తీసుకొని, హాల్ టిక్కెట్‌తోపాటు ఉదయం 9 గంటలకు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. పరీక్ష కేంద్రాల వద్ద వీడియోగ్రాఫర్లు, లైజన్ అధికారులను నియమించామని డీఆర్వో చంద్రశేఖరరెడ్డి పేర్కొన్నారు.

అలరించిన టీఎం కృష్ణ కర్ణాటక గాత్ర కచేరి

విశాఖ కల్చరల్: విశాఖ మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమీ వార్షికోత్సవంలో భాగంగా ఐదో రోజు బుధవారం కళాభారతి ఆడిటోరియంలో గాత్ర కచేరి నిర్వహించారు. చెన్నైకు చెందిన ప్రముఖ విద్వాంసుడు టీఎం కృష్ణ ఆలపించిన కీర్తనలు సభికులను మైమరపించాయి. టీఎం కృష్ణ గాత్రానికి ఆర్.శ్రీరామ్ కుమార్ వయోలిన్‌పై, వంకాయల వెంకట రమణమూర్తి మృదంగంపై వాయిద్య సహకారం అందించారు. కార్యక్రమంలో స్టీల్ ఎక్స్ఛేంజ్ అధికారి కనుమూరి కమలరాజు ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. ప్రముఖ నటుడు, రచయిత గొల్లపూడి మారుతీరావు, ఎస్.విజయకుమార్, ఏయూ ఆచార్యులు సరస్వతి, ఐవీఎల్ శాస్త్రి, కళాభారతి అధ్యక్ష, కార్యదర్శులు సీఎస్ఎన్ రాజు, రాంబాబు, ట్రస్టీలు పాల్గొన్నారు. ఈసందర్భంగా కళాకారులను సన్మానించారు.




కీర్తనలు ఆలపిస్తున్న టీఎం కృష్ణ

సిటీ డైరీ

- ఉదయం 10:45 గంటలకు వుడా పార్కులో జయంతి క్రియేషన్స్ ఆధ్వర్యంలో పరమానందయ్య శిష్యులు సినిమా షూటింగ్ ప్రారంభోత్సవం
- మధ్యాహ్నం 1 గంటకు సంగీత కళాకారుడు శంకరశాస్త్రితో ఏయూ మ్యూజిక్ విభాగంలో ఇష్టాగోష్టి
- సాయంత్రం 6:30 గంటలకు మద్దిలపాలెంలోని కళాభారతిలో విశాఖ మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమీ వార్షికోత్సవం


దినఫలాలు



అదృష్టసంఖ్యలు : 3, 8


మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తారు. విద్యా సంస్థలతో పనులు పూర్తవుతాయి. ప్రియతముల నుంచి ఆహ్లాదకరమైన సమాచారం అందుకుంటారు. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లకు అనుకూలం.


వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ఆర్థిక విషయాల్లో మీ వైఖరిని సమీక్షించుకుంటారు. కుటుంబ సభ్యుల సహకారంతో ఆర్థిక పరమైన లక్ష్యాలు సాధిస్తారు. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి శుభప్రదం.


మిథునరాశి: (మే21-జూన్21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలు ఫలిస్తాయి. ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. రాజకీయ, సినీరంగాల వారికి ప్రోత్సాహకరం. శుభవార్త అందుకుంటారు. రవాణా, బోధన రంగాల వారికి అనుకూలం.


కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ఉన్నత విద్యకు అవసరమైన నిధులు సమకూర్చుకుంటారు. రాజకీయ, సినీరంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. దూరప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. దీర్ఘకాలిక పెట్టుబడులు లాభిస్తాయి.



సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. సమావేశాల్లో కీలక పాత్ర పోషిస్తారు. పెట్టుబడుల విషయాల్లో కీలక నిర్ణయాలు తీసుకుంటారు.


కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): వృత్తి, వ్యాపారాలకు సంబంధించి కీలక సమాచారం అందుకుంటారు. ఉన్నత పదవులు అందుకుంటారు. పైఅధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. వాయిదా పడుతున్న పనులు పూర్తిచేస్తారు.


తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): మిత్రులు, బంధువులతో ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. వేడుకలు, శుభకార్యాల్లో పాల్గొంటారు. సమావేశాల్లో కీలక పాత్ర పోషిస్తారు. వ్యూహాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. సంకల్పం నెరవేరుతుంది.


వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. బీమా, గ్రాట్యుటీ, పింఛన్ వ్యవహారాలు పూర్తవుతాయి. ప్రమోషన్లు, ఇంక్రిమెంట్లకు అవకాశం ఉంది. మెడికల్ క్లెయిములు పరిష్కారం అవుతాయి.


ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు సంభవం. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. నూతన భాగస్వామ్యాలు లాభిస్తాయి. జనసంబంధాలు విస్తరిస్తాయి. సంకల్పం నెరవేరుతుంది.


మకరరాశి(డిసెంబర్22-జనవరి21): వైద్య, పరిశ్రమలు, హోటల్, రిటైల్ రంగాల వారికి అనుకూల సమయం. విందు వినోదాల్లో పాల్గొంటారు. ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి.


కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): డిపాజిట్లపై మంచి ప్రతిఫలాలు అందుకుంటారు. ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ప్రేమలు ఫలిస్తాయి. బ్యాంకుల, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి.


మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): బదిలీలు, మార్పులకు అనుకూలం. హోటల్, రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి పోత్సాహకరం. సేవల రంగాల వారు సత్ఫలితాలు సాధిస్తారు. ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

సూక్తి

ఎంత గొప్ప స్థానానికి చేరినా సరే విద్యార్థిగానే ఉండు. అది నిన్ను మరింత ఉన్నత స్థానానికి తీసుకెళుతుంది.

- సర్వేపల్లి రాధాకృష్ణ

నవ్వుల్ నవ్వుల్

టీచర్ : మీ ఇంట్లో దొంగలు పడ్డారట కదా నిజమేనా!

వెంగళప్ప : అవును

టీచర్ : వాళ్లను చూసి నువ్వు భయంతో దాక్కున్నావట కదా.

వెంగళప్ప : నేను భయంతో దాక్కోలేదు.

టీచర్ : మరి!

వెంగళప్ప : మా ఇంట్లో విలువైన వస్తువులు ఏమీ లేకపోవడం మూలంగా దొంగలకు ముఖం చూపించడానికి సిగ్గేసింది.

జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. వియంల ▸ ....
2. ప్రయంళ ▸ ....
3. నయంన ▸ ....

- పత్తిపాక అంకిత, కోరుట్ల

కొంటె ప్రశ్న

సముద్రం మధ్యలో ఏముంటుంది?



10,000 ఆమ్లెట్ ఫెస్టివల్

ఇంట్లో ఆమ్లెట్ రుచి చూడటం అందరూ చేసేదే. హోటల్‌కెళ్తే డబల్ ఎగ్ ఆమ్లెట్‌ను ఆర్డర్ చేస్తాం. కానీ ఏకంగా పది వేల కోడిగుడ్లతో ఆమ్లెట్ వేయడం ఎక్కడైనా చూశారా? బెల్జియంలోని మాల్‌మెడి పట్టణంలో నిర్వహించిన ఆమ్లెట్ ఉత్సవంలో అలా ఆమ్లెట్ వేశారు. కోడిగుడ్లలో ఫిప్రోనిల్ అనే విషపదార్థం ఉందంటూ వార్తలు రావడంతో ఆ భయాన్ని పోగొట్టేందుకు ఈ ఆమ్లెట్ ఉత్సవాన్ని నిర్వహించారు.

రోజూ గుడ్డు తినండి. ఆరోగ్యంగా ఉండండి అని టీవీల్లో చూస్తుంటాం. డాక్టర్లు సైతం కోడిగుడ్డు ఆరోగ్యానికి మంచిదని చెబుతుంటారు. అయితే యూరప్ దేశాల్లో నిర్వహించిన తనిఖీల్లో కోడిగుడ్లలో ప్రమాదకరమైన ఫిప్రోనిల్ అనే ఇన్‌సెక్టిసైడ్(పురుగులను చంపే రసాయన పదార్థం) ఉన్నట్లు తేలిందని వార్తలు వెలువడ్డాయి. యూరోపియన్ యూనియన్ ఫుడ్ సేఫ్టీ అలర్ట్ సిస్టమ్ ఈ విషయాన్ని ధృవీకరించింది. బెల్జియంతో పాటు నెదర్లాండ్, జర్మనీ వంటి దాదాపు 18 దేశాల్లో ఈ రకమైన రసాయనం ఉన్న గుడ్లు ఉన్నట్లు వార్తలు గుప్పుమన్నాయి. ఇది ఆ నోట ఈ నోట జనాల్లోకి పాకిపోయింది. దాంతో ప్రజలు గుడ్లు తినడం మానేశారు. అయితే యూరప్



దేశాల్లో ఉత్పత్తి అయ్యే గుడ్లతో ఎలాంటి ప్రమాదం లేదని, హాంకాంగ్ నుంచి కల్తీ గుడ్లు వచ్చి చేరాయని వ్యాపార వర్గాలు అంటున్నాయి. అయితే అప్పటికే జరగరాని నష్టం జరిగిపోయింది. ప్రజలు కొన్ని లక్షల గుడ్లను నాశనం చేశారు. ఫిప్రోనిల్ ఉండే అవకాశం ఉన్న గుడ్లన్నింటినీ సూపర్‌మార్కెట్లలో నుంచి తొలగించారు. ఈ దెబ్బకు దాదాపు 180 పౌల్ట్రీ పరిశ్రమలు మూతపడ్డాయి.

ఆమ్లెట్ ఫెస్టివల్‌తో మళ్లీ కళకళ

ప్రజల్లో ఉన్న భయాన్ని తొలగించేందుకు ఆమ్లెట్ ఫెస్టివల్‌ను వేదికగా చేసుకోవాలని నిర్ణయించాయి వ్యాపార వర్గాలు. ఆమ్లెట్ ఫెస్టివల్ నిర్వహించడం ఇదే మొదటిసారి కాదు. రెండు దశాబ్దాలుగా ఈ ఉత్సవాన్ని నిర్వహిస్తున్నారు. 'ఆమ్లెట్ ఫెస్టివల్‌ను 22 ఏళ్లుగా నిర్వహిస్తున్నారు. ఇది సంప్రదాయంగా వస్తోంది. ఇప్పుడు కోడిగుడ్లతో ప్రమాదం అని భయపడి ఫెస్టివల్ నిర్వహించకుండా ఉండలేం' అని బెల్జియంకు చెందిన ఒక కుటుంబం అభిప్రాయపడింది. నిర్వాహకులు సైతం వెనకంజ వేయకుండా ఆమ్లెట్ ఫెస్టివల్‌ను నిర్వహించారు.

ఆమ్లెట్ ఎలా వేశారంటే...!

ముందుగా నాణ్యమైన గుడ్లను వ్యాపారస్తుల నుంచి, సరఫరాదారుల దగ్గర నుంచి సేకరించారు. పట్టణంలోని సెంటర్‌లో కట్టెల పొయ్యి ఏర్పాటు చేశారు. 4 మీటర్ల వైశాల్యం ఉన్న ప్యాన్ పెట్టారు. అందులో కోడిగుడ్లను కొడుతూ బాగా కలియబెట్టారు. తరువాత ఆమ్లెట్‌లుగా వేస్తూ ఫెస్టివల్‌కు వచ్చిన వారందరికీ పంచారు. 'మా స్థానిక ఉత్పత్తులపై, మా సరఫరాదారులపై మాకు పూర్తి నమ్మకం ఉంది. మేం నిర్వహించిన ఆమ్లెట్ ఉత్సవానికి ఇంత మంది హాజరుకావడం కూడా ఆనందంగా ఉంది. ప్రజల్లో కొంత భయం మాట ఉన్న నిజం, అయితే ఇక్కడికి వచ్చిన వారి సంఖ్యను చూస్తే ముందున్నవి మంచి రోజులేనని అనిపిస్తోంది' అని కార్యక్రమానికి గ్రాండ్‌మాస్టర్‌గా పనిచేసిన గిల్లిస్ అన్నారు. గతంలోనూ బెల్జియంలో ఇలాంటి రూమర్ వ్యాపించింది. చికెన్, గుడ్లలో కార్సినోజన్‌గా పిలిచే డైఆక్సిన్ అనే విషపదార్థం ఉన్నట్లు వార్తలు వెలువడ్డాయి. అప్పటి నుంచి ఏటా ఫెస్టివల్‌ను నిర్వహిస్తూ వస్తున్నారు.

చుక్కలు కలపండి



టంగ్‌ట్విస్టర్స్

1. It's not the cough that carries you off,it's the coffin they carry you off in!
2. I wish you were a fish in my dish
3. Dust is a disk's worst enemy.
4. She said she should sit. , She said she should sit.

రంగులు అద్దండి



దారి కనుక్కోండి



జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. UORF ▸ ....
2. RAGE ▸ ....
3. RWEA ▸ ....

- గుర్రాల సాయిసుధ, మెట్‌పల్లి

జవాబులు

జంతర్‌మంతర్ : 1. విలయం 2. ప్రళయం 3.నయనం

జంబ్లింగ్ వర్డ్స్ : 1.FOUR 2.GEAR 3.WEAR

కొంటె ప్రశ్న : నీళ్లే ఉంటాయి.

తిరుమల సమాచారం



వసతి గదులు: రూ.500: అక్టోబర్ 23 నుంచి డిసెంబర్ 15 వరకు ఉన్నాయి.
రూ.100 : అక్టోబర్ 23 నుంచి డిసెంబర్ 15 వరకు ఉన్నాయి.
రూ.50: ఖాళీలు లేవు
శ్రీనివాసమ్: అక్టోబర్ 23 నుంచి డిసెంబర్ 15 వరకు ఉన్నాయి.
రూ.300 దర్శనం: ఆగస్టు 28 నుంచి నవంబర్ 30 వరకు ఉన్నాయి. (మధ్యలో సెప్టెంబర్ 25, 19, 23, 27, 28, 29, 30, అక్టోబర్ 1,7,14 తేదీల్లో తప్ప)
రూ.50 దర్శనం: ఖాళీలు లేవు.
ఆర్జిత సేవలు : అక్టోబర్ 16న ఉన్నాయి.
టీటీడీ కల్యాణ మండపం: ఆగస్టు నెలలో 18, 19, 21, 22, 23, 24, 25, 26, 27, 28, 30, 31 ఖాళీ ఉంది.

-ఎంవీపీకాలనీ

సిటీ వెదర్

ఉష్ణోగ్రత	గరిష్ఠం	కనిష్ఠం
వాల్తేర్	32.0	26.0
విమానాశ్రయం	32.8	27.4

గురువారం ఆకాశం మేఘావృతమై ఉంటుందని విశాఖ తుఫాన్ హెచ్చరికల కేంద్రం తెలిపింది. వాల్తేర్‌లో గాలిలో తేమ బుధవారం ఉదయం 7.30 గంటలకు 81, ఎయిర్ పోర్టులో 81, సాయంత్రం ఐదు గంటలకు వాల్తేర్‌లో 81, ఎయిర్‌పోర్టులో 69 శాతంగా నమోదైంది.



- ప్రస్తుతం బల్క్ సిలిండర్లతో సరఫరా..
- ప్రతిరోజూ 100-150 మందికి ఆక్సిజన్..
- భవిష్యత్తులో 15-20 టన్నుల లిక్విడ్ ఆక్సిజన్ సామర్థ్యంతో భారీ ట్యాంకర్ ఏర్పాటు
- ఇప్పటికే పనులు ప్రారంభం



పిల్లల వార్డులో ఆక్సిజన్ సరఫరా

కేజీహెచ్‌లో పకడ్బందీగా ఆక్సిజన్ సరఫరా వ్యవస్థ

ఆంధ్రజ్యోతి/ విశాఖపట్నం/మహారాణిపేట : ఉత్తరాంధ్ర ఆరోగ్య ప్రదాయిని కింగ్ జార్జ్ ఆస్పత్రికి ప్రతిరోజూ వందలాది రోగులు వైద్యం కోసం వస్తుంటారు. వీరిలో పలువురు రోగులకు సిలిండర్ల ద్వారా ఆక్సిజన్ అందించాల్సి ఉంటుంది. సుమారు పది ఆపరేషన్ థియేటర్లు, వివిధ వార్డుల్లో రోగులకు అవసరమైన ఆక్సిజన్‌ను యాంత్రిక పద్ధతిలో అందిస్తున్నారు. నాలుగు రోజుల కిందట యూపీలోని గోరక్‌పూర్‌లోని బీఆర్డీ ఆస్పత్రి ఆక్సిజన్ అందక పదుల సంఖ్యలో చిన్నారులు



మృత్యువాత పడిన నేపథ్యంలో కేజీహెచ్‌లోని ఆక్సిజన్ అందుబాటుపై ప్రజలకు అనుమానాలు కలుగుతున్నాయి. ఈ నేపథ్యంలో కేజీహెచ్‌లో ఆక్సిజన్ వ్యవస్థ పనితీరుపై ప్రత్యేక కథనం

సిద్ధం కానున్న 15 టన్నుల ట్యాంకు

ప్రస్తుతం సిలిండర్‌ల ద్వారా బల్క్‌గా ఆక్సిజన్‌ను సరఫరా చేస్తున్నాయి. అయితే, మరో రెండు, మూడు నెలల్లో సరికొత్త పద్ధతిలో ఆక్సిజన్‌ను అందించేందుకు ఇక్కడి అధికారులు ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారు. భారీ ట్యాంకులో ఆక్సిజన్ నిల్వ చేసుకునే ఏర్పాట్లను అధికారులు చేస్తున్నారు. ప్రభుత్వం నుంచి కూడా అనుమతులు వచ్చిన నేపథ్యంలో సీఆర్మ్ గ్యాస్ ఏజెన్సీ సంస్థ దీన్ని చేపట్టనుంది. ఆక్సిజన్ ఎక్కువగా అవసరమవుతున్న విభాగా లను దృష్టిలో పెట్టుకుని సూపర్ స్పెషాలిటీ బ్లాక్, డైట్ క్యాంటీన్ ఎదురుగా, నూ ఎమర్జెన్సీ విభాగాల దగ్గర స్థలాలను అధికారులు గుర్తించారు. ఈ ప్రాంతాల్లో సుమారు 15-20 టన్నుల సామర్థ్యం గల ట్యాంకుల్లో లిక్విడ్ ఆక్సిజన్‌ను సిద్ధంగా ఉంచుకుని ఆయా విభాగాలకు అండర్ గ్రౌండ్ పైప్‌లైన్ ద్వారా అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే సదరు సంస్థ బేస్‌మెంట్ వర్క్ కూడా ప్రారంభించింది. దీనివల్ల మూడు వారాల పాటు నిరంతరాయంగా రోగులకు అవసరమైన ఆక్సిజన్‌ను అందించేందుకు అవకాశం ఉంది. అదే సమయంలో ప్రత్యామ్నాయంగా బల్క్ సిలిండర్‌ల వ్యవస్థను కూడా అందుబాటులో ఉంచి, ఏదైనా ఇబ్బంది వచ్చినపుడు వాటి ద్వారా కూడా ఆక్సిజన్‌ను సరఫరా చేయనున్నట్టు సూపరింటెండెంట్ డాక్టర్ అర్జున్ తెలిపారు.

బకాయిలు రూ.23 లక్షలు

ప్రస్తుతం బల్క్ సిలిండర్ల ద్వారా ఆక్సిజన్‌ను సరఫరా చేస్తున్న సురేష్ సర్జికల్ గ్యాస్ ఏజెన్సీకి కేజీహెచ్ రూ.23 లక్షలు బకాయిలు ఉండడంతో సర్వత్రా ఆందోళన వ్యక్తమైంది. అయితే, కాంట్రాక్టర్‌తో ఇప్పటి వరకు ఎటువంటి ఇబ్బంది రాలేదని, పేమెంట్‌కు, ఆక్సిజన్ సరఫరా ఎప్పు డూ లింకు పెట్టకుండానే ఏజెన్సీ సప్లై చేస్తున్నట్టు సూపరింటెండెంట్ చెబుతున్నారు. ఒకవేళఅత్య వసరమైతే రాష్ట్ర ప్రభుత్వం నుంచి నిధులు రాకపోయినా ఆస్పత్రి డెవలప్‌మెంట్ ఫండ్స్ పుష్కలంగా ఉండడం వల్ల కలెక్టర్ అనుమతితో ఏజెన్సీకి చెల్లించే అవకాశముందని ఆయన చెబుతున్నారు. కేజీహెచ్‌లో ఆక్సిజన్ సరఫరాకు ఎటువంటి ఇబ్బంది లేదని, భవిష్యత్‌లో కూడా రాకుండా పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నట్టు ఆయన తెలిపారు.

పకడ్బందీగా ముందు జాగ్రత్త...

కింగ్‌జార్జ్ ఆస్పత్రిలో ప్రస్తుతం బల్క్ పద్ధతిలో రోగులకు కావాల్సిన ఆక్సిజన్‌ను సరఫరా చేస్తున్నారు. ప్రతిరోజూ పది విభాగాలకు చెందిన సుమారు 150 మంది రోగులకు బల్క్ సిలిండ ర్ల ద్వారా ఆక్సిజన్ అందిస్తున్నారు. సుమారు రెండు, మూడు రోజులకు సరిపడా సిలిండర్లను ముందు జాగ్రత్తగా ఉంచుతున్నారు. దీనివల్ల ఏదైనా అత్యవసర పరిస్థితి ఏర్పడితే వెంటనే ఆయా విభాగాలకు ఆక్సిజన్‌ను అందిస్తుంటారు. ఇందుకోసం కేజీహెచ్‌లో 210 లీటర్ల సామర్థ్యం గల సిలిండర్లు 21, 40 లీటర్ల సామర్థ్యం గల బీ టైప్ సిలిండర్లు 215 వరకు ఉన్నాయి. వీటి ద్వారా ప్రతిరోజూ ఆయా విభాగాలకు ఆక్సిజన్‌ను సరఫరా చేస్తున్నారు. అయితే, ఏదైనా ప్రమాదాలు జరిగి ఆక్సిజన్‌కు కొరత ఏర్పడాలే తప్ప సాధారణ పరిస్థితుల్లో ఇబ్బందులు రావని ఇక్కడి అధికారులు చెబుతున్నారు.

రెండు, మూడు వారాలకు సరిపడా..



ప్రస్తుతం బల్క్ సిలిండర్ల ద్వారా ఆక్సిజన్‌ను రోగులకు సరఫరా చేస్తున్నాం. ప్రతిరోజూ 100 నుంచి 150 మంది రోగులకు ఆక్సిజన్‌ను సరఫరా చేస్తున్నాం. అయితే, ఈ పద్ధతిలో ఒకటి, రెండు రోజులకు సరిపడా ఆక్సిజన్‌ను మాత్రమే సిద్ధంగా ఉంచుకోగలుగుతున్నాం. కొద్దిరోజుల్లో ట్యాంకర్ ద్వారా ఆక్సిజన్‌ను రెండు, మూడు వారాలకు సరిపడా ఉంచుకునే ఏర్పాట్లు చేస్తున్నాం.

- డాక్టర్ జి అర్జున, కేజీహెచ్ సూపరింటెండెంట్

సర్దార్ గౌతు లచ్చన్నకు ప్రముఖుల నివాళి



లచ్చన్నకు నివాళులు అర్పించిన మంత్రి గంటా శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ ఎంవీవీఎస్ మూర్తితో పాటు ఇతర ప్రముఖులు

స్మారక మందిరం, పోస్టర్ స్టాంప్ విడుదలకు కృషి : మంత్రి గంటా

మహారాణిపేట : సర్దార్ గౌతు లచ్చన్న 108వ జయంతి సందర్భంగా హోటల్ గ్రీన్‌పార్క్ వద్ద గల ఆయన విగ్రహానికి బుధవారం రాష్ట్ర మానవ వనరులు శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ ఎంవీవీఎస్ మూర్తి, మాజీ ఎమ్మెల్యే ద్రోణంరాజు శ్రీనివాస్, బీజేపీ నగర అధ్యక్షుడు ఎం.నాగేంద్ర తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి గంటా మాట్లాడుతూ 'సర్దార్' గౌతు లచ్చన్న గొప్ప నాయకుడు, పోరాట యోధుడు అన్నారు. ఆ రోజుల్లో సామాజిక న్యాయం కోసం ఎంతో కృషి చేశారన్నారు. ముఖ్యంగా వెనుకబడిన తరగతుల అభ్యున్నతికి పోరాడారని మంత్రి కొనియాడారు. ఆ మహనీయుడి పేరు మీద రాష్ట్రంలో స్మారక మందిర నిర్మాణంతో పాటు పోస్టల్ స్టాంప్ విడుదలకు కృషి చేస్తున్నట్టు చెప్పారు. లచ్చన్న ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగడమే ఆయనకు ఘనమైన నివాళి అన్నారు. బీజేపీ నగర అధ్యక్షుడు ఎం.నాగేంద్ర, బీసీ సంఘ నాయకులు కట్టా మలేశ్వరావు, పితాని ప్రసాద్, గుత్తుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

హలో... ఆంధ్రజ్యోతి

మీ స్థానిక సమస్యలను ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు ఈ కింది నంబర్‌కు తెలియజేయవచ్చు.
9848212243 ikm.krishnamurty@gmail.com

● పారిశుధ్య పరిస్థితిని మెరుగుపర్చాలి

ఆరిలోవ ఆఖరు బస్టాపు దరి గాంధీనగర్‌లో పారిశుధ్య పరిస్థితులను మెరుగు పరచాలి. ఇక్కడి వీధులు, శివారు ప్రాంతాలు అపరిశుభ్రంగా ఉంటున్నాయి. కొందరు స్థానికులు కూడా తమ ఇళ్ల నుంచి వెలువడిన వ్యర్థాలు, చెత్త ఇక్కడే వేస్తున్నారు. చెత్తలోని వ్యర్థాలను ఆశించిన పందులు, కుక్కలు చెత్తకుప్పల్లో ఆహారాన్ని వెతుకుతూ చెత్తను విరజిమ్ముతున్నాయి.ఆయా ప్రాంతాలు మురికిమయంగా తయారవుతున్నాయి. వీటి నుంచి దుర్వాసన వెలువడుతున్నది. దోమలు విపరీతంగా వృద్ధి చెంది స్థానికులను బాధిస్తున్నాయి. పారిశుధ్యాన్ని మెరుగు పరచాలని జీవీఎంసీ ప్రజారోగ్యశాఖ అధికారులకు రెండురోజుల క్రితం పిర్యాదుచేశాం. అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం.

- సుందర్శనరావు, గాంధీనగర్

విద్యుత్ స్తంభాలకు నంబర్లు వేసిన సిబ్బంది

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

ఆరిలోవ: హమ్మయ్య...సమస్య తీరిందని ఆరిలోవ వాసులు ఊపిరి పీల్చుకుంటున్నారు. ఇంతకీ విషయం ఏమిటంటే రెండేళ్ల క్రితం నగరాన్ని కుదిపేసిన హుద్ హుద్ తుఫాన్ బీభత్సం కారణంగా ఆరిలోవ, చిన గదిలి, పెదగదిలి, తోటగరువు, బీఎన్‌నగర్ తదితర ప్రాంతాల్లోని విద్యుత్ స్తంభాలు పెద్ద సంఖ్యలో నేల కొరిగాయి. ఆ తర్వాత కాలక్రమంలో కుప్పకూలిన విద్యుత్ స్తంభాలను దశలవారీగా మార్చి కొత్తవి వేశారు. ఇంతవరకు బాగానే ఉన్నా ప్రతి విద్యుత్ స్తంభానికి శాఖాపరంగా ఓ నంబర్ కేటాయిస్తారు. ఆ నంబర్ స్తంభంపై రాస్తారు. స్తంభాలు మార్చిన విద్యుత్ సిబ్బంది నంబర్‌లు వేయడం మాత్రం మర్చిపోయారు. మర్చిపోయారో, నిర్లక్ష్యంగా వదిలేశారో తెలియదుగాని నంబర్లు లేకపోవడం వల్ల సమస్య ఏమిటో స్థానికులకు తెలిసివచ్చింది. సదరు స్తంభానికి ఉన్న వీధి దీపం వెలగకున్నా, వైర్లు తెగినా, ఏదైనా స్తంభం నుంచి సర్వీస్ వైరు ఉండి సరఫరా రాకున్నా ఫిర్యాదులో కచ్చితంగా స్తంభం నంబర్ రాయాలి. అప్పుడే విద్యుత్ సిబ్బంది త్వరితగతిన చర్యలకు వీలుంటుంది. లేదంటే ఆ ప్రాంతం ట్రాన్స్‌ఫార్మర్ నంబర్ చెబితే దాని నుంచి ఎక్కడెక్కడికి సరఫరా అవుతోందో తెలుసుకుని మరమ్మతులు జరపాలి. ఫిర్యాదు చేయాల్సి వచ్చినప్పుడల్లా విద్యుత్ సిబ్బంది స్తంభం నంబర్ అడగడం, సదరు స్తంభానికి నంబర్ లేకపోవడంతో ఫిర్యాదీలు చెప్పలేకపోవడం, దీంతో సమస్య పరిష్కారం ఆలస్యం కావడంతో వినియోగదారులు ఇబ్బందులు ఎదుర్కొనే వారు. ఈ సమస్యలను వెల్లడిస్తూ 'ఆంధ్రజ్యోతి'లో ప్రత్యేక కథనం ప్రచురితమైంది. దీనిపై స్పందించిన విద్యుత్ అధికారులు వాస్తవ పరిస్థితిని పరిశీలించి స్తంభాలకు నంబర్లు వేయడం ప్రారంభించారు. దీంతో స్థానికులు ఫిర్యాదు సమస్య తీరిందని ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



ఓ స్తంభానికి వేసిన నంబర్

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

వెంకోజీపాలెం: కొత్తవెంకోజీపాలెంలోని విద్యుత్ స్తంభాలకు రంగులు వేస్తున్న కారణంగా గురువారం పలు ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు హెచ్‌బీ కాలనీ ఫీడర్ ఏఈ జయప్రకాష్‌నారాయణ తెలిపారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

జీవీఎంసీ ఏసీడీ పీడీ బదిలీ

ఆశీల్‌మెట్ట: మహావిశాఖ నగరపాలక సంస్థ ఏసీడీ ప్రాజెక్టు డైరెక్టర్ మోహన్‌రావును అమరావతికి బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. మోహన్ రావును అమరావతిలో ట్రెజరీ అడిషనల్ డైరెక్టర్‌గా నియమించారు. ఏసీడీ పీడీగా డిప్యూటీ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్న రవిచంద్రకి బాధ్యతలు అప్పగించారు.

రోడ్డుపైనే వంటా వార్పు... బస్సులోనే బస

అప్పన్న దూర ప్రాంత భక్తుల ఇక్కట్లు

వసతి కల్పించని అధికారులు


ఆరుబయట భోజనాలు చేస్తున్న భక్తులు

సింహాచలం, ఆగస్టు 14: భక్తుల వసతుల కల్పనకే అధిక ప్రాధాన్యం ఇస్తున్నామంటూ ప్రకటనలు గుప్పిస్తున్న దేవస్థానం అధికారుల మాటలకు చేతలకు పొంతన ఉండడం లేదు. సింహాద్రి నాథుడి దర్శనానికి దూర ప్రాంతాల నుంచి టూరిస్ట్ బస్సుల్లో వచ్చే భక్తులకు ఇబ్బందులు తప్పడం లేదు. సింహాచలం చేరుకుని వంటా వార్పు చేసుకుని కొండమీదకు వెళ్దామనుకునే భక్తులకు కాస్తంత నీడను కల్పించడంలో దేవస్థానం అధికారులు పూర్తిగా విఫలమయ్యారు. కొండదిగువ వారాంతపు సంత జరిగే ప్రాంతంలో గతంలో ఉండే భవనాన్ని ఆంధ్రాబ్యాంకు, ఎస్‌బీఐలకు అద్దె ప్రాతిపదికన కేటాయించారు. దీంతో అప్పటి వరకు భక్తుల ఏకైక నీడ కాస్తా కోల్పోయారు. ఆ విధంగా జరిగి సుమారు రెండేళ్లు కావస్తున్నా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడంలో దేవస్థానం అధికారులు శ్రద్ధ చూపకపోవటంతో భక్తులు దుమ్ము, .దూళి మధ్య రోడ్లపైనే వంటా వార్పు చేసుకుని భోజనాలు చేస్తున్నారు. రాత్రి వేళల్లో బస్సులోనే బస చేస్తున్నారు. భక్తుల సంఖ్య గణనీయంగా పెరుగుతున్నా, హుండీలలో కానుకల రూపంలో నెలకు రూ.కోటికి తగ్గకుండా ఆదాయం వస్తున్నా, దూర ప్రాంత భక్తులకు వసతి కల్పించడంలో దేవస్థానం అధి కారులు విఫలమయ్యారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

శిల్పారామంలో నైట్ బజారుకు మంగళం

ఆదరణ లేక మూతపడిన స్టాళ్లు

మధురవాడ : పర్యాటక కేంద్రం మధురవాడ శిల్పారామంలో అట్టహాసంగా ప్రారంభమయిన నైట్‌బజార్ ఆదరణ లేక మూతపడింది.హైదరాబాద్ శిల్పారామంలో ప్రజాదరణ పొందిన నైట్‌బజార్ విశాఖకూ విస్తరింప చేయాలని అప్పటి శిల్పారామం అధికారులు సుమారు ఆరేళ్ల కిందట మధురవాడ శిల్పారామంలో దీన్ని ప్రారంభించారు. దీనికోసం 12 స్టాళ్లు నిర్మించారు. రాత్రివేళల్లో పాలనురుగు లాంటి వెలుతురు కోసం అధునాతన లైట్లు వేయించారు. శిల్పారామం మూసివేసే సమయాన్ని కూడా రాత్రి 10 గంటల వరకు పెంచినప్పటికీ ఆశించిన స్థాయిలో కొనుగోలుదారులు రాలేదు.దీంతో నైట్‌బజార్‌లో దుస్తులతో పాటు మహిళల అలంకరణ సామగ్రి, ఇంటీరియల్ డెకరేషన్ వస్తువుల విక్రయాలు నిలిచిపోయాయి.

ఐటీరంగంపై ఆధారపడడమే..

శిల్పారామంలో నైట్‌బజార్‌ను పూర్తిగా ఐటీరంగంపై ఆధారపడిన ఉద్యోగులు కోసమే ప్రారంభించారు. కాని నిర్వాహకుల అంచనాలు తారుమారయ్యాయి.శిల్పారామాని కి ఐటీ నిపుణులు, ఉద్యోగుల తాకిడి తక్కువగా ఉండడంతో పాటు వీరుకూడా నగరంలోని షాపింగ్‌లకు వెళ్లడం తదితర కారణాలతో ఇది మూలకు చేరింది.దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో 12 స్టాళ్లలో ఎనిమిదింటిని వివిధ ఉత్పత్తుల విక్రయించేవారికి ఇచ్చారు. సక్రమంగా వ్యాపారం జరగక పోవడంతో ఆ స్టాళ్లు కూడా తెరుచుకోవడం లేదు.


శిల్పారాయంలో మూతపడిన స్టాళ్లు

కొండవాలు ప్రాంతాల్లో జీవీఎంసీ కమిషనర్ పర్యటన

విశాఖపట్నం : మురికివాడ ప్రాంతాలైన 34వ వార్డులోని సోనియా గాంధీనగర్, చిట్టిబాబు కాలనీ, అల్లూరి సీతారామరాజునగర్ ప్రాంతాల్లో పారిశుధ్య పరిస్థితిని బుధవారం జీవీఎంసీ కమిషనర్ హరినారాయణన్ సిబ్బందితో కలిసి పరిశీలించారు. కాలనీల్లో మ్యాన్‌హోల్ తెరిచి మురుగు నీరు రోడ్ల పై ప్రవహించకుండా చర్యలు తీసుకోవాలని యూజీడీ ఈఈ శేఖర్‌ను అదేశించారు. కమ్యూనిటీ హాలు పరిశీలించి బీటలు వారి ఉండడంతో కొత్త భవనం నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. దోబీఘాట్ నిర్మాణం చేపట్టి పూర్తిచేయాలని అన్నారు. దోబీఘాట్‌ను రజకులకు కేటాయించాలని, కమ్యూనిటీ హాలు వద్దని స్థానికులు కోరారు. గెడ్డలో పరిస్థితిని సమీక్షించారు. అల్లూరి సీతారామరాజు నగర్‌లో రేకుల షెడ్డులో నివసిస్తున్న వారంతా తమకు పక్కా ఇళ్లు నిర్మించాలని కమిషనర్‌ను కోరారు. మురికివాడ ప్రాంతాలు అబివృద్ధి చేస్తామని, ఇళ్ల మంజూరు చేస్తామని కమిషనర్ వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ జోన్-4 కమిషనర్ రమణమూర్తి, ఏఎంహెచ్‌వో మురళీమోహన్, ఏసీపీ రాజేశ్వరరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శివప్రసాద్ సిబ్బంది పాల్గొన్నారు.

ఇండియన్ బ్యాంక్ ఆధ్వరంలో రక్తదానం శిబిరం


శిబిరంలో పాల్గొన్న బ్యాంకు అధికారులు, దాతలు

విశాఖపట్నం: ద్వారకానగర్‌లో గల ఇండియన్ బ్యాంక్‌లో బుధవారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. బ్యాంక్ 111వ వార్షికోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసినట్టు బ్యాంక్ డెప్యూటీ జనరల్ మేనేజర్ కేఎస్ సుధాకర్‌రావు తెలిపారు. బీజేపీ నాయకుడు పరుశురామ్‌రాజు ముఖ్య అతిథిగా విచ్చేసి శిబిరాన్ని ప్రారంభించారు. రోటరీ క్లబ్ బ్లడ్ బ్యాంక్ డాక్టర్ రాజా, టెక్నీషియన్ ఆర్బీఎల్ కృతార్థ, డీఎస్ ప్రకాష్ దాతల నుంచి రక్తాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ బ్యాంక్ చీఫ్ మేనేజర్ కె.కృష్ణమోహన్, ఎం.సంతోష్‌కుమార్, బి.ప్రసాదరావు, శ్రీనివాస్, ఏకే సాహూ, రోటరి వైజాగ్ మెట్రో అధ్యక్షుడు ఎం.మురళీధర్‌రావు, మహేష్, సుసుర్ల శ్రీనివాస్,, రోటరీ క్లబ్ ప్రతినిధులు శ్రీనివాస్, వినోద్‌కుమార్, ఎం.సత్యానారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా దుర్గాగణపతి ఆలయ వార్షికోత్సవం

సీతంపేట : స్థానిక ప్రధాన రహదారిపై గల దుర్గా గణపతి ఆలయ 25వ వార్షికోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు నటరాజన్ దుర్గాగణపతికి ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం గణపతి హోమం, మహాభిషేకం నిర్వహించారు. సాయంత్రం దుర్గాగణపతి ఉత్సవ విగ్రహాన్ని పురవీధుల్లో ఊరేగించారు. పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్‌రాజు పాల్గొన్నారు. స్థానిక డీఆర్కే అల్యూమినియం దుకాణ యజమాని రామదాస్ పూజా కార్యక్రమాలకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇమంది రమణ, గ్రంధి గణేష్, రాజగోపాల్‌రెడ్డి, పల్ల జగన్నాథరావు తదితరులు పాల్గొన్నారు.


దుర్గాగణపతిని ఊరేగిస్తున్న భక్తులు

నేడు లలితపీఠంలో కవితా గోష్ఠి

విశాఖపట్నం : విశాఖ సాహితి ఆధ్వర్యంలో ఈ నెల 17న సాయంత్రం 6 గంటలకు శ్రీలలితపీఠం ఆవరణలో దేశభక్తిపై కవితా గోష్ఠి కార్యక్రమం నిర్వహించనున్నట్టు సంస్థ కార్యదర్శి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ కందాళ కనకమహాలక్ష్మి అధ్యక్షత వహించనున్నారు. సాహితీప్రియులు, రచయితలు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం...సరఫరాలో లోపాలు...సమస్యలకు చేయాల్సిన ఫోన్ నంబర్


టోల్ ఫ్రీ : 18004255333

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, ఉత్సవాలు... తదితర కార్యక్రమాల వివరాలను మాకు తెలపండి

విలేకరుల ఫోన్ నంబర్లు

వన్‌టౌన్ / పూర్ణామార్కెట్	8333872166
జగదాంబ సెంటర్	9949131679
డాబాగార్డెన్స్	9705295939
జ్ఞానాపురం/ అల్లిపురం	9440190905
మహారాణిపేట	8341632746
దొండపర్తి	9177967694

శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం 24 గంటలు తెరిచే వుంటుంది. ఫోన్ నంబర్లు: 0891- 2731250, 2711725



హలో... ఆంధ్రజ్యోతి

మీ స్థానిక సమస్యలను ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు ఈ కింది నంబర్‌కు తెలియజేయవచ్చు.
9848212243 ikm.krishnamurty@gmail.com

క్లిక్.. పోస్ట్ Click.. Post

మీ దృష్టికి వచ్చిన సామాజిక సమస్యను ఫొటో తీసి వాట్సాప్ ద్వారా ఆంధ్రజ్యోతికి పంపవచ్చు. సమస్య గురించి క్లుప్తంగా వివరాలతోపాటు మీ పేరు, ప్రాంతం తప్పనిసరిగా తెలియజేయాలి. వాట్సాప్ నంబర్: 7013642413

● నిరుపయోగంగా మారిన బోరు



జీవీఎంసీ 23వ వార్డు పరిధి చెంగల్రావుపేట అగ్రహారం వీధిలోని బోరు బావి నిరుపయోగంగా మారింది. ఏడాది కిందట ఇది మరమ్మతులకు వచ్చింది. జీవీఎంసీ అధికారులకు ఫిర్యాదు చేసినా ఇప్పటివరకు దీన్ని బాగు చేయలేదు. దీనితో స్థానికులు ఈ బోరు చుట్టూ చెత్త, ఇతర వ్యర్థాలను వేస్తున్నారు. వీధి మధ్యలో ఉన్న ఈ ప్రాంతం ఇప్పుడు డంపింగ్ యార్డులా తయారయ్యింది. ఇళ్లల్లోని నిరుపయోగ వస్తువులు, చెత్త, ఇతర వ్యర్థాలు ఇక్కడే వేస్తున్నారు. దీనితో ఈ ప్రాంతం అంతా చెత్తమయంగా మారింది. జీవీఎంసీ అధికారులు సత్వరమే తగిన చర్యలు తీసుకొని ఇక్కడి చెత్తను తొలగించి బోరు బావిని బాగు చేసి వినియోగంలోనికి తేవాలని కోరుతున్నాం.

ఎన్ దుర్గాప్రసాద్, చెంగల్రావుపేట



విజేతలకు బహుమతలను అందజేస్తున్న దృశ్యం

క్రికెట్ పోటీల విజేతలకు బహుమతి ప్రదానం

డాబాగార్డెన్స్: ఆర్మ్‌స్ట్రాంగ్ సీలింగ్ సొల్యూషన్స్ సంస్థ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య వేడుకలను పురస్కరించుకుని వైజాగ్ నిర్వహించిన సీలింగ్ క్రికెట్ టోర్నమెంట్‌లో విజేతలకు బుధవారం బహుమతులను ప్రదానం చేశారు. ఈనెల 14,15,16 తేదీల్లో రైల్వే గ్రౌండ్స్‌లో నిర్వహించిన క్రికెట్ పోటీల్లో సుమారు 100 మంది క్రీడాకారులు 8 జట్లుగా పాల్గొన్నాయని క్లాసిక్ ఎంటర్‌ప్రైజెస్ ప్రతినిధులు యాసిన్, యామిన్, తౌసిన్ తెలిపారు. బుధవారం జరిగిన బహుమతి ప్రదానోత్సవంలో అతిథులుగా జీవీ వెంకటేష్, సతీష్, వరుణ్ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ క్రికెట్ టోర్నమెంట్‌లతో యువతలో మరింత ఉత్తేజాన్ని నింపే అవకాశం ఉంటుందన్నారు. ఇటువంటి కార్యక్రమాలతో యువతలో ఆత్మవిశ్వాసం పెంపొందుతుందని పేర్కొన్నారు. అనంతరం డాబాగార్డెన్స్, అల్లిపురం, రైల్వేస్టేషన్, పాత జైల్‌రోడ్డు తదితర ప్రాంతాల్లో స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు.



గంగులగెడ్డలో నీటి ప్రవాహానికి అడ్డంగా ఉన్న ఇనుపగేటు

గంగుల గెడ్డతో కొత్త సమస్య

మురుగునీటి ప్రవాహానికి అడ్డంకిగా మారిన ఇనుప గేటు

ఇళ్లు, కాలనీలు ముంపునకు గురవుతాయంటూ స్థానికుల ఆందోళన

తక్షణమే తొలగించాలంటూ 29వ వార్డు ప్రజల డిమాండ్

జ్ఞానాపురం: రెండు శాఖల మధ్య సమన్వయలోపం 29వ వార్డు ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ వార్డుకు చెందిన గంగులగెడ్డకు అడ్డంగా ఇనుప గేటింగ్ వేయడంతో ప్రజలు మురుగునీటి సమస్యను ఎదుర్కొంటున్నారు. దీనివల్ల దఫదఫాలుగా గెడ్డ నీరు వెనక్కిమళ్లీ సమీప వీధులు, కాలనీలు ముంపునకు గురయ్యే వీలుందని ప్రజలు ఆందోళనచెందుతున్నారు. 29వవార్డుతోపాటు 27, 28వ వార్డు ప్రజల వాడుకనీరంతా గంగుల గెడ్డలో కలుస్తుంటుంది. ఈ నీరంతా మనోరమ వెనుకనున్న గెడ్డకు ఆనుకుని ఉన్న వంతెన నుంచి పోర్టు ట్రస్టులోనికి చేరి అనంతరం ఉప్పుటేరులో కలుస్తుంటుంది. అయితే తమ ప్రాంతంలో మురుగునీరుతోపాటు చెత్తా, చెదారాలు ప్రవేశిస్తున్నాయనే నెపంతో పోర్టు ట్రస్టు అధికారులు ఇందుకు అభ్యంతరం లేవనెత్తారు. దీంతో జీవీఎంసీ ప్రజారోగ్యశాఖ ఈ కూడలిలోని వంతెన సమీపాన ప్రత్యేక ఇనుప గేటును తాత్కాలికంగా ఏర్పాటు చేసింది. ఈ కారణంగా చెత్తాచెత్తారాలు ఇక్కడ నిలిచిపోయాయి. మురుగునీరు సాఫీగా పారే వీలులేకుండా పోయింది. ఈ నీరంతా వెనక్కినెట్టుతోంది. రెండురోజుల కిందట ఈ కూడలిలో కురిసిన కొద్దిపాటి వర్షానికి రైతుబజారు పరిసరాలు మురుగునీటి మయమయ్యాయి.

వర్షాకాలం సమీపించడంతో ముందుముందు మరిన్ని ఇబ్బందులు ఎదురయ్యే వీలుందని వాపోతున్నారు. తక్షణం దీనిని తొలగించి ఆ స్థానంలో హైడ్రాలిక్ సిస్టం గేట్‌ను ఏర్పాటు చేస్తే బాగుంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

కాలుష్య నివారణకు చర్యలు

పోర్టు ట్రస్ట్ చైర్మన్ కృష్ణబాబు

స్వీపింగ్ వాహనం ప్రారంభం



స్వీపింగ్ వాహనాన్ని ప్రారంభిస్తున్న కృష్ణబాబు

విశాఖపట్నం: విశాఖపట్నం పోర్టులో కాలుష్యం లేకుండా క్లీన్ అండ్ గ్రీన్‌లో భాగంగా మెకానికల్ రోడ్డు స్వీపింగ్ వాహనాన్ని పోర్టు చైర్మన్ ఎంటి.కృష్ణబాబు బుధవారం జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు స్వచ్ఛభారత్, క్లీన్ అండ్ గ్రీన్‌లో భాగంగా పోర్టు పరిధిలోని మెకానికల్ రోడ్డును శుభ్రపరిచేందుకు స్వీపింగ్ వాహనాన్ని ఏర్పాటు చేశామన్నారు. పూనెకు చెందిన బీవీజీ ఇండియా ప్రైవేటు సంస్థ కాంట్రాక్టును అప్పజెప్పినట్టు తెలిపారు. విశాఖపట్నం పోర్టు నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ కాలుష్యం లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటోందన్నారు. డస్ట్ పొల్యూషన్ లేకుండా చర్యలు తీసుకొన్నామన్నారు. కోల్‌కార్గో వద్ద స్ప్రింగ్లింగ్‌తో నీటిని వెదజల్లడం, ధూళి ఎగరకుండా యార్డుల వద్ద తరపాలు వంటివి ఏర్పాటు చేసేలా షిప్పింగ్ కంపెనీ యాజమాన్యాలకు సూచనలు ఇచ్చామన్నారు. కార్యక్రమంలో పోర్టు డిప్యూటీ చైర్మన్ పీఎల్ హరనాథ్, పోర్టులో వివిధ విభాగాల అధికారులు, బీవీజీ ఇండియా ప్రతినిధులు పాల్గొన్నారు.

సిరి వినాయకునికి ప్రత్యేక పూజలు

జ్ఞానాపురం: అల్లిపురం నేరేళ్లకోనేరు సిరి వినాయకునికి బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. విశేష అర్చనలు, అభిషేకాలు చేశారు. కాన్వెంట్ జంక్షన్ సౌభాగ్య గణపతి ఆలయంలో కొలువుదీరిన వినాయకునికి ఇదే రీతిలో పూజలు అభిషేకాలు జరిపారు. బుధవారం స్వామివారికి ప్రీతికరమైన రోజు కావడంతో పరిసర ప్రాంతాలనుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు.



అన్నదానం చేస్తున్న మహ్మద్ సాదిక్

శ్రీకృష్ణునికి విశేష పూజలు

వన్‌టౌన్: వన్‌టౌన్‌లోని స్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థలో నిర్వహిస్తున్న కృష్ణాష్టమిలో భాగంగా బుధవారం స్వామి వారికి విశేష పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమాన్ని యువ భారత్ ఫోర్స్ అధ్యక్షుడు డాక్టర్ మహ్మద్ సాదిక్ ప్రారంభించారు. కార్యక్రమంలో కనక మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం మాజీ చైర్మన్ కంటుముచ్చు తాతా రావు, సంస్థ అధ్యక్షుడు సూరాడ అప్పారావు, సంస్థ ప్రతినిధులు అచ్చిబాబు, కరీం, రాజు తదితరులు పాల్గొన్నారు.

కనక మహాలక్ష్మికి కుంకుమ పూజలు

వన్‌టౌన్: కనక మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో నిర్వహిస్తున్న శ్రావణమాసోత్సవాల్లో భాగంగా బుధవారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ మండపంలో శ్రావణలక్ష్మి ప్రత్యేక కుంకుమ పూజలు చేశారు. లక్ష్మీహోమం, పూర్ణాహుతి నిర్వహించారు. ఉదయం, మధ్యాహ్నం, సాయంత్ర సమయాల్లో అమ్మవారికి పంచామృతాభిషేకాలు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా దేవస్థానం ఈవో ఎస్.జ్యోతిమాధవి అన్ని ఏర్పాట్లు చేశారు.



శిల్పారామంలో మూతపడిన స్టాళ్లు

శిల్పారామంలో నైట్ బజారుకు మంగళం

ఆదరణ లేక మూతపడిన స్టాళ్లు

విశాఖపట్నం: పర్యాటక కేంద్రం మధురవాడ శిల్పారామంలో అట్టహాసంగా ప్రారంభమయిన నైట్‌బజార్ ఆదరణ లేక మూతపడింది.హైదరాబాద్ శిల్పారామంలో ప్రజాదరణ పొందిన నైట్‌బజార్ విశాఖకూ విస్తరింప చేయాలని అప్పటి శిల్పారామం అధికారులు సుమారు ఆరేళ్ల కిందట మధురవాడ శిల్పారామంలో దీన్ని ప్రారంభించారు. దీనికోసం 12 స్టాళ్లు నిర్మించారు. రాత్రివేళల్లో పాలనురుగు లాంటి వెలుతురు కోసం అధునూతన లైట్లు వేయించారు. శిల్పారామం మూసివేసే సమయాన్ని కూడా రాత్రి 10 గంటల వరకు పెంచినప్పటికీ ఆశించిన స్థాయిలో కొనుగోలుదారులు రాలేదు.దీంతో నైట్‌బజార్‌లో దుస్తులతో పాటు మహిళల అలంకరణ సామగ్రి, ఇంటీరియల్ డెకరేషన్ వస్తువుల విక్రయాలు నిలిచిపోయాయి.

మహిళ అదృశ్యం

విశాఖపట్నం: ఆచూకీ తెలియని మహిళ కోసం భర్త కంచరపాలెం పోలీసులకు ఫిర్యాదు చేశారు. కంచరపాలెం గంగన్ననగర్‌కు చెందిన వ్యామవరపు లక్ష్మి(28) ఈనెల 10న టైలరింగ్ నేర్చుకోవడానికి వెళ్లి తిరిగి రాలేదు. భార్య కోసం అన్ని చోట్లా గాలించామని ఫిర్యాదులో భర్త పేర్కొన్నాడు. కంచరపాలెం హెచ్‌సీ ఎన్.సత్యనారాయణ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

విద్యార్జనపైనే దృష్టి సారించాలి


శ్రద్ధాంజలి ఘటిస్తున్న ఎమ్మెల్యే, విద్యార్థులు


ఉపాధ్యాయుల తరపున చిన్నా తల్లిదండ్రులకు ఆర్థిక సహాయం అందిస్తున్న విష్ణుకుమార్‌రాజు

- విద్యార్థులకు ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు హితవు

సీతంపేట : పాఠశాలలో విద్యార్థులు చదువులపై మాత్రమే దృష్టి సారించాలని ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్ రాజు హితవు పలికారు. కొట్లాటలు, గొడవల జోలికి వెళ్లవద్దన్నారు. మధురానగర్ జీవీఎంసీ ఉన్నత పాఠశాలలో ఈ నెల 5న విద్యార్థుల మధ్య జరిగిన కొట్లాటలో సిద్దార్థి చిన్నా మృతి చెందడం అత్యంత దురదృష్టకర మన్నారు. మధురానగర్ జీవీఎంసీ ఉన్నత పాఠశాలలో బుధవారం చిన్నా సంతాప సభను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే, అర్బన్ డీఐ కె.సువర్ణ, ప్రధానోపాధ్యాయులు వై.కృష్ణ, విద్యార్థులు రెండు నిమిషాల పాటు మౌనం పాటించి సంతాపం తెలిపారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థుల మధ్య కొట్లాట జరిగి ఒక విద్యార్థి మృతి చెందడం రాష్ట్ర వ్యాప్తంగా కలవరానికి గురి చేసిందన్నారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన మూడేళ్లలో చాలా సంతాప సభలకు వెళ్లాలని, అయితే ఈ విధంగా విద్యార్థి సంతాప సభకు రావడం చాలా ఆవేదన కలిగించిందన్నారు. పాఠశాలకు వచ్చిన విద్యార్థులపై ఉపాధ్యాయులు ఓ కంట కనిపెడుతూనే ఉండాలన్నారు. అలాగే ఇంటికి వచ్చిన విద్యార్థులతో తల్లిదండ్రులు మాట్లాడి ఆ రోజు స్కూలులో ఏం చెప్పారు, ఏం జరిగింది వంటి విషయాలు తెలుసుకునే ప్రయత్నం చేయాలన్నారు. పాఠశాలల్లో ప్రత్యేకంగా ఫిర్యాదుల నమోదు పుస్తకం ఏర్పాటు చేయాలన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రుల ఫిర్యాదులను స్వీకరించేలా హెచ్ఎంలు చర్యలు తీసుకోవాలన్నారు. చిన్నా ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నానన్నారు. ఈ సంఘటనను ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి చిన్నా తల్లిదండ్రులకు ఆర్థిక సహాయం అందేలా కృషి చేస్తానన్నారు. హెచ్ఎం వై.కృష్ణ మాట్లాడుతూ ఇటువంటి సంఘటనలు భవిష్యత్తులో జరగకుండా చూస్తామని, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఉన్నత ప్రమాణాలతో విద్యను అందిస్తామన్నారు.

ఉపాధ్యాయులు రూ.40 వేల ఆర్థిక సహాయం

మధురానగర్ జీవీఎంసీ ప్రాథమిక ఉన్నత పాఠశాల్లో పదోతరగతి చదువుతున్న సిద్దార్థి చిన్న మృతి పట్ల పాఠశాల ఉపాధ్యాయులంతా సంతాపం తెలిపారు. పాఠశాల్లో బుధవారం ఏర్పాటు చేసిన సంతాప సభలో చిన్న కుటుంబ సభ్యులకు ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది అంతా కలిసి రూ.40 వేలు ఆర్థిక సహాయం అందచేశారు. ఈ మొత్తాన్ని చిన్న తల్లిదండ్రులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా అందచేశారు.

హలో... ఆంధ్రజ్యోతి

మీ స్థానిక సమస్యలను ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు ఈ కింది నంబర్‌కు తెలియజేయవచ్చు.
9848212243 ikm.krishnamurty@gmail.com

- తాగునీటి సరఫరా సమయం పెంచాలి

కంచరపాలెం, రెడ్డి కంచరపాలెం ప్రాంతాలకు కొళాయిల ద్వారా తాగునీటి సరఫరా సమయాన్ని పెంచాలి. కొళాయిల ద్వారా అరగంట పాటు మాత్రమే తక్కువ ప్రెజర్‌తో నీరు వస్తున్నది. దీంతో పది బిందెలకు మించి నీరు సరఫరా కావడం లేదు. ఇది స్థానికుల అవసరాలకు సరిపోవడం లేదు. రెండు నెలలుగా ఇదే పరిస్థితి. ప్రత్యామ్నాయాల ద్వారా నీరు తెచ్చుకోవాల్సిన వస్తున్నది. పూర్తి సామర్థ్యంతో ఒక గంటసేపు నీటిని సరఫరా చేయాలని జీవీఎంసీ తాగునీటి సరఫరా విభాగం అధికారులకు విజ్ఞప్తి చేశాం. అధికారులు ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం.

- కిరణ్‌కుమార్, రెడ్డి కంచరపాలెం

క్లిక్.. పోస్ట్

Click.. Post

మీ దృష్టికి వచ్చిన సామాజిక సమస్యను ఫొటో తీసి వాట్సాప్ ద్వారా ఆంధ్రజ్యోతికి పంపవచ్చు. సమస్య గురించి క్లుప్తంగా వివరాలతోపాటు మీ పేరు, ప్రాంతం తప్పనిసరిగా తెలియజేయాలి. వాట్సాప్ నంబర్: 7013642413


సమావేశంలో దళిత నాయకులతో పెంటారావు

మంత్రి ఆదినారాయణరెడ్డిపై అట్రాసిటీ కేసు

- రాష్ట్ర దళిత సేన డిమాండ్

తాటిచెట్లపాలెం : దళితులను విమర్శించిన మంత్రి ఆదినారాయణ రెడ్డిని మంత్రి పదవి నుంచి తొలగించి, అట్రాసిటీ కేసు నమోదు చేయాలని దళిత సేన రాష్ట్ర అధ్యక్షుడు పాల్తేటి పెంటారావు డిమాండ్ చేశారు. ఇందిరానగర్‌లో దళితసేన కార్యాలయంలో ఆయన బుధవారం పలువురు దళిత నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పెంటారావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు చొరవ తీసుకొని దళితులపై జరుగుతున్న దాడులు, విమర్శలు చేసిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గొల్లమాల అప్పారావు మాట్లాడుతూ ఎన్డీఏ పాలనలో దళితులపై దాడులు జరుగుతున్నాయని ఆరోపించారు. గోరక్షణ పేరుతో దళితులు 250 మందిపై, ముస్లింలు 325, క్రైస్తవులు 175 మందిపై దేశమంతటా అతి దారుణంగా హింసకు గురి చేసి చంపేశారని ఆరోపించారు. ఈ సమావేశంలో దళిత సేన రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు నెక్కల నాగమణి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు చింతా వెంకటేశ్వరరావు, రాష్ట్ర యువత అధ్యక్షుడు ఎం.ఏడుకొండలు, జిల్లా నాయకులు, నియోజవర్గ ఇన్‌చార్జిలు పి.కామరాజు, బి.ఈశ్వరరావు, జాన్ విక్టర్, నర్సింగరావు, కామేశ్వరరావు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

వేధింపుల భర్తపై ఫిర్యాదు

తాటిచెట్లపాలెం : అనుమానం పెంచుకోవడమే కాకుండా తన భర్త అదనపు కట్నం తెమ్మంటూ వేధిస్తున్నాడంటూ ఓ మహిళ కంచరపాలెం పోలీసులకు ఫిర్యాదు చేసింది. మర్రిపాలేనికి చెందిన ఆర్.వెంకటలక్ష్మికి నాలుగేళ్ల క్రితం సీతయ్యతో వివాహమైంది. తన భర్త మద్యానికి బానిసై తనను వేధిస్తున్నట్టు ఫిర్యాదు చేసింది.

దారులు గుంతలమయం.. కాలువలు శిథిలం

- 40వ వార్డులో దుర్భర స్థితి - స్థానికుల అవస్థలు - పట్టించుకోని అధికారులు


దుర్భరంగా తయారైన ఆంధ్రకేసరి నగర్ కాలనీ దుస్థితి

మర్రిపాలెం : జీవీఎంసీ 40వ వార్డు మర్రిపాలెంలోని ఆంధ్రకేసరినగర్ కాలనీ రహదారి పూర్తిగా గతుకులమయంగా మారింది. కనీసం నడిచేందుకు కూడా వీలులేని విధంగా రహదారి తయారైంది. దీంతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కాలనీ ప్రవేశ ద్వారం నుంచి చివరి ఇంటి వరకు కూడా రహదారి మొత్తం గతుకులమయంగా మారింది. సుమారు 20 ఏళ్ల క్రితం నిర్మించిన రోడ్డు కావడంతో పూర్తిగా శిథిలమైంది. దీనికితోడు సుమారు రెండేళ్ల క్రితం యూజీడీ పనులకోసం రోడ్డు మధ్య గోతులు తవ్వి పనులు పూర్తయిన తర్వాత గోతులను సరిగా పూడ్చలేదు. రోడ్డు మధ్య సుమారు అరడుగుల ఎత్తులో గోతులను సిమెంట్, కాంక్రీట్‌తో మూసివేశారు. దీంతో రహదారి మొత్తం ఎగుడుదిగుడుగా మారింది. కాలనీ వాసులు తమ వాహనాలతో ఇంటి నుంచి రాకపోకలు సాగించాలంటే కాలనీ ప్రవేశద్వారం వద్ద నుంచి నడిపించుకు రావాల్సిన పరిస్థితి నెలకొంది. చిన్నపిల్లలు కనీసం ఇంటి నుంచి బయటికి వచ్చే అవకాశమే లేకుండాపోయిందని స్థానికులు ఆవేదన చెందుతున్నారు.

మురుగు కాలువలదీ అదే పరిస్థితి

కాలనీలోని రోడ్డుకు ఇరువైపులా ఉన్న కాలువలు పూర్తిగా శిథిలావస్థకు చేరాయి. దీంతో మురుగునీరు ఎక్కడికక్కడే నిల్వ ఉండిపోతున్నది. తీవ్ర దుర్గంధం భరించలేకపోతున్నామని, దోమలు వ్యాప్తి చెంది రోగాల బారిన పడుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు, మురుగు కాలువలకు మరమ్మతులు చేపట్టాలని సంబంధిత అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. వెంటనే ఉన్నతాధికారులు మరమ్మతులకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.


శిథిలావస్థకు చేరిన కాలువ

కొండవాలు ప్రాంతాల్లో జీవీఎంసీ కమిషనర్ పర్యటన

తాటిచెట్లపాలెం : మురికివాడ ప్రాంతాలైన 34వ వార్డులోని సోనియా గాంధీనగర్, చిట్టిబాబు కాలనీ, అల్లూరి సీతారామరాజునగర్ ప్రాంతాల్లో పారిశుధ్య పరిస్థితిని బుధవారం జీవీఎంసీ కమిషనర్ హరినారాయణన్ సిబ్బందితో కలిసి పరిశీలించారు. కాలనీల్లో మ్యాన్‌హోల్ తెరిచి మురుగు నీరు రోడ్ల పై ప్రవహించకుండా చర్యలు తీసుకోవాలని యూజీడీ ఈఈ శేఖర్‌ను ఆదేశించారు. కమ్యూనిటీ హాలు పరిశీలించి బీటలు వారి ఉండడంతో కొత్త భవనం నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. దోబీఘాట్ నిర్మాణం చేపట్టి పూర్తిచేయాలని అన్నారు. దోబీఘాట్‌ను రజకులకు కేటాయించాలని, కమ్యూనిటీ హాలు వద్దని స్థానికులు కోరారు. గెడ్డలో పరిస్థితిని సమీక్షించారు. అల్లూరి సీతారామరాజునగర్‌లో రేకుల షెడ్డులో నివసిస్తున్న వారంతా తమకు పక్కా ఇళ్ల నిర్మించాలని కమిషనర్‌ను కోరారు. మురికివాడ ప్రాంతాలు అభివృద్ధి చేస్తామని, ఇళ్ల మంజూరు చేస్తామని కమిషనర్ వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ జోన్-4 కమిషనర్ రమణమూర్తి, ఏఎంహెచ్‌వో మురళీమోహన్, ఏసీపీ రాజేశ్వరరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శివప్రసాద్ సిబ్బంది పాల్గొన్నారు.

మహిళ అదృశ్యం



తాటిచెట్లపాలెం : ఆచూకీ తెలియని మహిళ కోసం భర్త కంచరపాలెం పోలీసులకు ఫిర్యాదు చేశారు. కంచరపాలెం గంగన్ననగర్‌కు చెందిన వ్యాసవరపు లక్ష్మి (28) ఈ నెల 10న టైలరింగ్ నేర్చుకోవడానికి వెళ్లి తిరిగి రాలేదు. తన భార్య కోసం అన్ని చోట్లా గాలించామని ఫిర్యాదులో భర్త పేర్కొన్నాడు. కంచరపాలెం హెచ్‌సీ ఎన్.సత్యనారాయణ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రియల్ డమాల్.. రిజిస్ట్రేషన్లు డల్

- భూ విలువ పెంపుతో గణనీయంగా తగ్గిన లావాదేవీలు
- ఖాళీగా కనిపిస్తున్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం


బుధవారం ఖాళీగా ఉన్న పెందుర్తి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం

పెందుర్తి : భూముల విలువ పెంచుతూ ప్రభుత్వం ఇటీవల తీసుకున్న నిర్ణయం ప్రభావం పెందుర్తి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో స్పష్టంగా కనిపిస్తుంది. ఎప్పుడు కళకళలాడుతూ కనిపించే కార్యాలయం ఇటీవల ఖాళీగా కనిపిస్తుంది. భూముల విలువ పెంపు అమలులోకి వచ్చిన తర్వాత రిజిస్ట్రేషన్ల సంఖ్య గణనీయంగా తగ్గిందని కార్యాలయ సిబ్బంది చెబుతున్నారు.

నగర శివారు ప్రాంతం పెందుర్తిలో కొన్ని సంవత్సరాలుగా రియల్ వ్యాపారం జోరుగా సాగుతుంది. భూక్రయవిక్రయాలకు సంబంధించిన లావాదేవీలతో స్థానిక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం జనంతో ఉండేది. రిజిస్ట్రేషన్ శాఖ విధించిన ఆదాయం లక్ష్యాన్ని సులువుగా పూర్తి చేసేవారు. పెద్ద నోట్లు రద్దు, జీఎస్టీ, భూవిలువ పెంపు ఇలా ఒకదాని తర్వాత మరొకటి రియల్ వ్యాపారంపై ప్రభావం చూపాయి. దీంతో స్థానిక రిజిస్ట్రేషన్లు తగ్గాయి. స్థిరాస్తి వ్యాపారంతో గతంలో చాలా వరకు లెక్కల్లో చూపని డబ్బు చేతులు మారేది. ప్రస్తుతం నిబంధనలు కఠినతరం కావడంతో నగదు లావాదేవీలు కష్టంగా మారాయి. ఇందుకు అదనంగా ప్రభుత్వం భూముల విలువను 20శాతం పెంచడంతో రిజిస్ట్రేషన్లు తగ్గిపోయాయి.

తగ్గిన ఆదాయం

2017-18కి గాను రిజిస్ట్రేషన్ శాఖ పెందుర్తి కార్యాలయానికి రూ.41.6 కోట్లు ఆదాయం లక్ష్యం ఇచ్చింది. అయితే ఇప్పటి వరకు రూ.10 కోట్ల ఆదాయం సమకూరిందని స్థానిక సిబ్బంది చెబుతున్నారు. జూలైలో రిజిస్ట్రేషన్లు పెద్ద సంఖ్యలో జరిగాయని, ఆగస్టులో పెద్దగా లేవని చెబుతున్నారు. పరిస్థితి ఇలానే కొనసాగితే మార్చి నాటికి లక్ష్యం చేరుకోవడం అసాధ్యమంటున్నారు.

అగ్రిమెంట్‌లతో సరి

భూముల ధరలు పెంపుతో స్థిరాస్తి క్రయ, విక్రయాల్లో అగ్రిమెంట్ రిజిస్ట్రేషన్లకే పలువురు ప్రాధాన్యత ఇస్తున్నారు. ఇది రిజిస్ట్రేషన్లపై ప్రభావం చూపుతోంది. అగ్రిమెంట్లు కాకుండా నేరుగా రిజిస్ట్రేను జరిగితే ఆదాయం సమకూరుతుంది.

టార్గెట్ సాధిస్తాం

స్థిరాస్తి వ్యాపారం మందగించడంతో రిజిస్ట్రేషన్లు బాగా తగ్గాయి. చాలా మంది వ్యాపారులు అగ్రిమెంట్‌లు మాత్రమే చేసుకుంటున్నారు. ఈ ప్రభావం రిజిస్ట్రేషన్ ఆదాయంపై పడుతుంది. ఏదిఏమైనా నిర్దేశించిన ఆదాయ లక్ష్యాన్ని సాధిస్తాం.

– మూర్తి, ఇన్‌చార్జి సబ్ రిజిస్ట్రార్, పెందుర్తి

బీసీ హాస్టల్ విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ


విద్యార్థులకు దుప్పట్లు అందిస్తున్న ఎంపీపీ రెడ్డి వరలక్ష్మీ

పెందుర్తి : పెందుర్తిలో బీసీ సంక్షేమ బాలుర వసతి గృహ విద్యార్థులకు ప్రభుత్వ అందజేసిన దుస్తులు, నోటు పుస్తకాలు, దుప్పట్లు, రగ్గులు పంపిణీ కార్యక్రమం బుధవారం వసతి గృహంలో నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఎంపీపీ రెడ్డి వరలక్ష్మి హాజరై వసతి గృహ విద్యార్థులకు వాటిని అందజేశారు. ఈసందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ సమయపాలనతో కూడిన విద్యతో సత్ఫలితాలు సాధ్యమవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బి.శ్రీనివాసరావు, మాజీ జడ్పీటీసీ రెడ్డి నారాయణరరావు, వార్డెన్ పి.సన్యాసినాయుడు పాల్గొన్నారు.

ఆధునిక సాగుపై మహిళా రైతులకు శిక్షణ


రైతులకు శిక్షణ ఇస్తున్న దృశ్యం

పెందుర్తి : అనకాపల్లి రైతు శిక్షణా కేంద్రం ఆధ్వర్యంలో మండలంలోని గుర్రమ్మపాలెం, గవరపాలెం, కరకవానిపాలెం గ్రామాలకు చెందిన మహిళా రైతులకు శాస్త్రీయ, ఆధునిక వ్యవసాయ పద్ధతులపై బుధవారం శిక్షణా కార్యక్రమం జరిగింది. ఎరవులు మోతాదు వినియోగం, వ్యవసాయ ఖర్చు తగ్గుదల, పంట కుంటలు, నీటి యాజమాన్య పద్ధతులు తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శిక్షకులు వసంతకుమారి, జి.పద్మజ, .దనలక్ష్మి, నాయక్, ఏవో బి.లీలావతి తదితరులు పాల్గొన్నారు.

మా ఊళ్లో కాలువలు నిర్మించరూ..

- కన్నూరు ప్రజల వినతి

లంకెలపాలెం:కన్నూరు గ్రామంలో పూర్తి స్థాయిలో కాలువలు ఏర్పాటు చేయాలని గ్రామప్రజలు కోరుతున్నారు. ప్రస్తుతమున్న డ్రైనేజీలు ధ్వంసం కావడంతో ఇళ్లలోని వాడుక నీరు ఎక్కడికక్కడే నిలిచిపోతుంది. దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వర్షం పడితే నీరు పోయేందుకు దారి లేక వీధుల్లోనే నీరు నిలిచిపోతుంది. కాలువలు లేక ఇబ్బంది పడుతున్నామని, పూర్తిస్థాయిలో మౌలిక వసతులు కల్పించాలని పలుమార్లు అధికారులను కలిసి సమస్యను వివరించినప్పటికీ ఎవ్వరూ పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దోమలు వృద్ధి చెందుతున్నాయని, వ్యాధులు ముప్పు పొంచి ఉందని, ఇప్పటికైనా అధికారులు స్పందించాలని, కాలువ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

వంగలిలో కొనసాగుతున్న వైద్యశిబిరం


రోగులను పరీక్షిస్తున్న వైద్యులు

సబ్బవరం,రూరల్ : మండలంలోని వంగలి గ్రామంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరం కొనసాగుతోంది. గుల్లేపల్లి పీహెచ్‌సీ పరిధిలోని ఎంపీహెచ్‌ఈవో ప్రసాద్, ఏఎన్ఎం పుష్పలత, హెల్త్ అసిస్టెంట్ ఆర్.వెంకటేశ్వర రావు జ్వరపీడుతలకు మూడో రోజు వైద్య సేవలు అందించారు. ఎంపీహెచ్‌ఈవో ప్రసాద్ మాట్లాడుతూ చినవంగలి, పెదవంగలి గ్రామాల్లో జ్వరంతో బాధపడుతున్న 47 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశామన్నారు. 19 మంది నుంచి రక్త నమూనాలు సేకరించామన్నారు. రెండు గ్రామాల్లో యాంటీ లార్వా స్ప్రే, ఏసీఎం(ఎసిట్లో సైట్లో మైథ్రిన్) స్ప్రే చేశామని చెప్పారు.

ప్రైవేటు ఆస్పత్రులకు వెళుతున్న బాధితులు

జ్వరంతో బాధపడుతున్న పలువురు రోగులు ప్రైవేటు ఆస్పత్రులను ఆశ్రయిస్తున్నారు. రక్తనమూనాలు సేకరించి మూడు రోజులైనా ఫలితం ఇవ్వలేదని, మందులు కూడా నాశిరకం ఇస్తున్నారని, గుల్లేపల్లి పీహెచ్‌సీకి వెళ్లండని సిబ్బంది సూచిస్తున్నారని స్థానికులు పలువురు చెబుతున్నారు. దీంతో ప్రైవేటు ఆస్పత్రులను ఆశ్రయిస్తున్నామంటున్నారు. స్థానిక సీహెచ్‌సీలో వైద్య సేవలు పునరుద్ధరించాలని పలువురు కోరుతున్నారు. అయితే ఈ విషయంపై ఎంపీహెచ్‌ఈవో ప్రసాద్‌ను ప్రశ్నించగా తమ వద్ద ఉన్న మందులే ఇవ్వగలమన్నారు. వరుస సెలవులు రావడంతో రక్తపరీక్షల ఫలితాల్లో జాప్యం జరిగిందన్నారు. ఇంజక్షన్ కోసం పీహెచ్‌సీకి వెళ్లాల్సిందేనన్నారు. యాంటీబయోటిక్స్ వికటిస్తే అవసరమైన సేవలందించడానికి వైద్య శిబిరంతో వసతులు ఉండవన్నారు. జ్వరాలు పూర్తిగా తగ్గేవరకు శిబిరం కొనసాగిస్తామన్నారు.

పశువుల ఆవాసంగా పాఠశాల భవనం

- రూ.10 లక్షలు ఎన్టీపీసీ నిధులు వృథా
- పట్టించుకోని అధికారులు


స్వయంభూవరం పాఠశాల భవనం, ఇన్‌సెట్లో గదిలో ఉన్న పశువులు

పరవాడ: కలపాక పంచాయతీ పరిధి పెద స్వయంభూవరంలో పాఠశాల కోసం ఏర్పాటు చేసిన భవనం పశువులకు ఆవాసంగా మారింది. సింహాద్రి ఎన్టీపీసీ సీఎస్ఆర్ నిధులు రూ.10లక్షలతో నిర్మించిన ఈ భవనాన్ని 2003లో అధికారులు అట్టహాసంగా ప్రారంభించారు. అయితే ప్రారంభించిన దగ్గర నుంచి ఒక్క రోజు కూడా ఈ భవనాన్ని పాఠశాలకు ఉపయోగించిన దాఖలాలు లేవు. అప్పటి నుంచి చుట్టుపక్కల నివాసం ఉండేవారంతా ఈ భవనంలోని గదులను పశువుల కొట్టాలుగా ఉపయోగించుకుంటున్నారు. మరికొందరైతే కట్టెలు, పశువుల పశుగ్రాసం వంటివి భద్రపరుచుకుంటున్నారు. దీంతో రూ.10 లక్షల సీఎస్ఆర్ నిధులు బూడిదలో పోసినట్లయింది. 14 సంవత్సరాల నుంచి ఈ భవనం నిరుపయోగంగా ఉండడంతో కిటికీలు, తలుపులు పూర్తిగా పాడైపోయాయి. శ్లాబు పైపెచ్చులు ఊడి కింద పడుతున్నాయి. ప్రస్తుతం భవనంలోని గదులు అధ్వానంగా తయారయ్యాయి. అధికారుల అనాలోచిత నిర్ణయాల కారణంగా ఈ పరిస్థితి ఏర్పడిందని పలువురు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు భవనానికి మరమ్మతులు చేపట్టి ఇతర ప్రభుత్వ అవసరాల కోసం వినియోగించాలని స్థానికులు పలువురు అభిప్రాయపడుతున్నారు.

ప్రహ్లాదపురంలో 21 అడుగుల వినాయకుడు


21 అడుగుల విగ్రహం ఇదే

వేపగుంట : ప్రహ్లాదపురం ప్రధాన రహదారిలోని పల్లినారాయణపురం వద్ద 21 అడుగుల భారీ వినాయక ప్రతి ఏర్పాటు చేస్తున్నారు. ఎక్సకవేటర్ల సాయంతో భారీ విగ్రహాన్ని వేదిక వద్ద ఉంచారు. ఇక్కడ విగ్రహానికి తుది మెరుగులు దిద్దుతారు. శ్రీరామ్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేస్తున్న ఈ విగ్రహానికి రియల్ ఎస్టేట్ వ్యాపారి రాజు విరాళం ఇచ్చారు.

సామూహిక కుంకుమార్చన రేపు

వేపగుంట : నాయుడుతోట రవినగర్ శేషాద్రి కొండపై ఉన్న కల్యాణ వెంకటేశ్వరాలయంలో ఈనెల 18న సామూహిక లక్ష్మీ సహస్రనామ కుంకుమార్చన నిర్వహిస్తున్నారు. ఈ పూజలో పాల్గొనదలచిన భక్తులు ఆలయ అర్చకులను సంప్రదించి ముందుగా పేర్లు నమోదుచేసుకోవాలని ఆలయ వర్గాలు తెలిపాయి.

సినిమా గైడ్

నటరాజ్ పిక్చర్ ప్యాలెస్ (లక్ష్మీకాంతం)

స్క్రీన్ 1 : లై -10.45; 5.45,

స్క్రీన్ 1 : జయజానకీ నాయకా : 1.45; 8.45

స్క్రీన్ 2 : ఫిదా - 10.45; 5.45, 1.45; 8.45

హలో... ఆంధ్రజ్యోతి

మీ స్థానిక సమస్యలను ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు ఈ కింది నంబర్‌కు తెలియజేయవచ్చు.

9848212243 ikm.krishnamurty@gmail.com

• రైల్వేట్రాక్ పై ఫ్లై ఓవర్‌ను నిర్మించాలి

కొత్తపాలెం దగ్గర రైల్వే ట్రాక్‌పై ఫ్లై ఓవర్‌ను నిర్మించి పాదచారులకు, వాహనచోదకులకు రాకపోకపోకల సౌకర్యం కల్పించాలి. ఇక్కడ ఇరుకైన అండర్ పాత్‌వే ఉన్నప్పటికీ దీని నుంచి పాదచారులు, ద్విచక్ర వాహనచోదకులు మాత్రమే రాకపోకలు సాగించగలుగుతున్నారు. లారీలు. బస్సులు, ట్రక్కులు వంటి వాహనాలేవీ అండర్ పాత్ వే నుంచి రాకపోకలు సాగించేందుకు వీలులేని విధంగా ఉంది. కొత్తపాలెం, ఎల్లపువానిపాలెం, నరవ, కోటనరవ తదితర పదిహేను గ్రామాలకు బిల్డింగ్ మెటీరియల్, ఇతర సరకులు లారీలతో తెచ్చేందుకు వీలులేకుండా ఉంది. దీంతో 15 గ్రామాలకు అంతగా రవాణా సౌకర్యాలు లేకపోతున్నాయి. అందువల్ల సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని ఇక్కడ ఫ్లై ఓవర్ ఏర్పాటు చేయాలని కోరుతున్నాం.

- జి.మల్లేశ్వరరావు, కొత్తపాలెం

ప్రమాదభరితంగా విద్యుత్ తీగలు

- **తరచూ తెగిపడుతున్న వైనం**
- **భయాందోళనలో వాహనదారులు**

మల్కాపురం: పారిశ్రామిక ప్రాంతంలో తరచూ విద్యుత్ తీగలు తెగిపోతూ...ప్రజలను భయపెడుతున్నాయి. మొన్నటికి మొన్న మల్కాపురం ఎస్సీ కాలనీలో ఓ విద్యుత్ తీగ తెగి రోడ్డుపై పడిపోయింది. నిన్నటికి నిన్న మల్కాపురం ప్రధాన రహదారిలో మరో విద్యుత్ తీగ తెగిపోయింది. అయితే అదృష్టవశాత్తు ఆ సమయంలో వాహనాల రాకపోకలు జరగకపోవడం వలన పెను ప్రమాదమే తప్పింది.

విద్యుత్ శాఖ సిబ్బంది ఎప్పటికప్పుడు విద్యుత్ మరమ్మతుల పేరుతో గంటల కొలది విద్యుత్‌ను తొలగిస్తూ మరమ్మతు పనులు చేపడతున్నారు. అయినప్పటికీ ఎక్కడికక్కడ విద్యుత్ తీగలు తెగిపోతునే ఉన్నాయి. ముఖ్యంగా హూద్‌హూద్ తుఫాన్ సమయంలో వీచిన బలమైన గాలులకు విద్యుత్ తీగలన్నీ పట్టు వదిలేశాయి. కానీ ఈ విద్యుత్ తీగలు జోలికిపోకుండా విరిగిన విద్యుత్ స్తంభాలను మాత్రమే బాగు చేసి మిగతా వాటిని అలాగే వదిలేశారు. ఇప్పుడు ఆ ప్రభావమే ఈ విద్యుత్ తీగలపై పడింది. అందువలన తరచూ విద్యుత్ తీగలు తెగిపోతున్నాయి. ఎప్పుడు ఎక్కడ ఏ విద్యుత్ తీగ తెగి పడుతుందో అర్థం కాని పరిస్థితి ఎదురవుతున్నది.


మల్కాపురం ప్రధాన రహదారిలో విద్యుత్ తీగ తెగి బస్సును తాకుతున్న దృశ్యం

వాహనదారుల భయాందోళన

మల్కాపురం ప్రధాన రహదారిలో ఉన్న విద్యుత్ తీగ తెగిపోవడంతో ఆ సమయంలో వాహనదారులు భయాందోళన చెందారు. పోలీసులు చేరుకొని విద్యుత్ శాఖ సిబ్బందికి ఫోన్ చేసి సమాచారం అందించారు. విద్యుత్ సిబ్బంది వచ్చి తీగలను సరిచేయడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. విద్యుత్ తీగ తెగిపోవడం వలన దాదాపు గంట వరకు ఇక్కడ విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది.



మల్కాపురం ప్రధాన కూడలిలో ఏర్పాటుచేసిన బోర్డు

వ్యాధులపై అవగాహనకు ప్రచారం

మల్కాపురం: మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధుల పట్ల అవగాహన కల్పించడంలో భాగంగా జీవీఎంసీ అధికారులు పారిశ్రామిక ప్రాంతంలో విస్తృత ప్రచారం చేపట్టారు. ఎక్కడికక్కడ రక్తం తాగే రక్కసి పేరుతో పెద్దపెద్ద ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. ఈ బోర్డులో మలేరియా , డెంగ్యూ లక్షణాలు, వాటి కోసం తీసుకోవలసిన జాగ్రత్తల కోసం వివరించారు.

మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా మానవహారం


డ్రగ్స్‌కు వ్యతిరేకంగా మానవహారంగా ఏర్పడిన విద్యార్థులు

గోపాలపట్నం: మాదకద్రవ్యాలను వినియోగించరాదంటూ స్థానిక బాలజీ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు వినూత్నంగా ప్రచారం చేశారు. పాఠశాల విద్యార్థులు మానవహారంగా ఏర్పడి డ్రగ్స్ వినియోగించరాదనే సందేశాన్నిచ్చారు.

ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ మండవ రవికుమార్ మాట్లాడుతూ డ్రగ్స్ వంటి రుగ్మతులను పారద్రోలి మెరుగైన సమాజాన్ని స్థాపించడం కోసం అందరూ నడుం బిగించాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్ వ్యతిరేక సమాజం కోసం కలిసికట్టుగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.ఎం.మదనమాల, కో-ఆర్డినేటర్ పి.కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.


జ్యోతి ప్రజ్వలన చేస్తున్న సీఎండీ మధుసూదన్

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

ఉక్కుటౌన్‌షిప్: మహిళలు అన్ని రంగాల్లో రాణించిననాడే సమాజాభివృద్ధి జరుగుతుందని స్టీల్‌ప్లాంట్ సీఎండీ పి.మధుసూదన్ అన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ వుమెన్ ఇన్ పబ్లిక్ సెక్టర్ (విప్స్) వ్యవస్థాపక వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. సీఎండీ పి.మధుసూదన్, ఏయూ ఆంగ్ల ఆచార్యులు డాక్టర్ ఎస్.ప్రసన్నశ్రీ ముఖ్యఅతిథులుగా విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థల్లో మహిళలు కీలకపాత్ర పోషిస్తున్నారన్నారు. మహిళల్లో సహనం, ఓర్పు, కష్టించి పనిచేసే తత్వం వుంటుందన్నారు. ప్రస్తుత సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో రాణించటం గర్వకారణమని, భవిష్యత్‌లో మరింతముందుకు సాగాలని ఆకాంక్షించారు. దేశాన్ని అభివృద్ధి పథంలో పయనించేందుకు మహిళల పాత్ర అధికంగా వుంటుందన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ అభివృద్ధిలో మహిళా ఉద్యోగులు అందిస్తున్న సేవలు విశేషమైనవన్నారు. వివిధ రంగాల్లో ప్రతిభ కనబర్చిన ఉక్కు మహిళా ఉద్యోగులను సత్కరించారు. ఉక్కు డైరెక్టర్ (ప్రాజెక్టు) పీసీ మహపాత్ర, జీఎం ఆర్‌వీ రావు, డీజీఎం(హెచ్‌ఆర్) వి.పద్మావతి, డీజీఎం(ఎంఎస్) ఎన్.భాను పాల్గొన్నారు.


అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంబిస్తున్న సీఐలు

యాదవ వీధిలో అన్నసమారాధన

మల్కాపురం: శ్రీకృష్ణాష్టమి సందర్భంగా మల్కాపురం యాదవ వీధిలో జరిగిన అన్నసమారాధన కార్యక్రమంలో మల్కాపురం లా అండ్ ఆర్డర్ సీఐ కేశవరావు, ట్రాఫిక్ సీఐ భాస్కరరరరావు, క్రైమ్ ఎస్సై దాలిబాబులు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంబించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో వేలాది మంది పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకుడు పొట్టిమూర్తి, యాదవ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.


కాన్వెంట్‌జంక్షన్‌లో తనిఖీలు చేస్తున్న ఎస్ఐ ఆర్.రామారావు

టాఫిక్ పోలీసుల తనిఖీలు

విశాఖపట్నం: కాన్వెంట్ జంక్షన్‌లో బుధవారం హార్బర్ ట్రాఫిక్ ఎస్ఐ ఆర్.రామారావు నేతృత్వంలో తనిఖీలు నిర్వహించారు. ఈసందర్భంగా లైసెన్స్ లేని వాహనాలను పట్టుకున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ద్విచక్రవాహనాలపై త్రిబుల్ రైడింగ్ చేస్తున్న వారిని, డ్రైవర్ పక్కన ప్రయాణికులను ఎక్కించుకున్న ఆటోవాలాలపై చర్యలు తీసుకున్నారు.

ఆధునిక యంత్రాలతో పారిశుధ్య విధులు

ఎన్ఏడీ జంక్షన్: జీవీఎంసీ ఆరవ జోన్ పరిధిలో పారిశుధ్య సిబ్బంది విధులు నిర్వర్తించేందుకు ఆధునిక యంత్రాలు వారికి అందుబాటులోకి వచ్చాయి. బుధవారం ఉదయం హ్యాండ్ ఆపరేటడ్ స్వీపింగ్ మెషీన్లను జోనల్ కమిషనర్ నల్లి శివాజీ ప్రారంబించారు. ఈ సందర్భంగా జడ్‌సీ శివాజీ మాట్లాడుతూ ఆరవ జోన్‌లో రెండు మెషీన్లు అందుబాటులోకి వచ్చాయని అన్నారు. రద్దీ ప్రాంతాలైన ఎన్ఏడీ కూడలి, సింహాచలం కూడలి ప్రాంతాల్లో వీటి ద్వారా పారిశుధ్య పనులు చేపడతామని అన్నారు. అదే తడి-పొడి చెత్త సేకరణకు 600 డస్ట్‌బిన్‌లు వచ్చాయని అన్నారు.

అయితే చెత్త తరలింపునకు కావలసిన తోపుడు బండ్లు వచ్చిన తరువాత అన్ని వార్డులకు వీటిని కేటాయిస్తామని అన్నారు. కార్యక్రమంలో ఏఎంహెచ్‌వో జ్యోతి, శానిటరీ సూపర్‌వైజర్ కుమార్‌ప్రసాద్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ జగ్గునాయుడు పాల్గొన్నారు.


స్వీపింగ్ మెషీన్‌తో విధులు నిర్వర్తిస్తున్న ఉద్యోగులు

చిన్నారి లోకం పుస్తకావిష్కరణ

విశాఖపట్నం: రాంబిల్లి మండలం గోవిందపాలెం ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయుడు ఏఎస్‌జీ రత్నకుమార్ రచించిన చిన్నారి లోకం పుస్తకాన్ని జగదాంబ జంక్షన్‌లోని జిల్లా సర్వశిక్షా అభియాన్ కార్యాలయంలో ఆ విభాగం ప్రాజెక్టు అధికారి టి.శివరాం ప్రసాద్, విద్యా విషయ పర్యవేక్షణాధికారి పీఎస్‌ఎన్ మూర్తి బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒకటి, రెండు తరగతుల విద్యార్థులకు ఈ పుస్తకం ఎంతగానో ఉపయోగపడుతుందని చెప్పారు. అక్షరమాల, గుణింతాల ఆధారంగా బొమ్మలతో ఆకర్షణీయంగా ఈ పుస్తకాన్ని రూపొందించినట్టు తెలిపారు. రచయిత ఏఎస్‌జీ రత్నకుమార్, ఉపాధ్యాయుడు కె.గంగాధర్ పాల్గొన్నారు.

గౌతు లచ్చన్న సేవలు చిరస్మరణీయం

'సర్దార్' జయంత్యుత్సవ సభలో ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు

కూర్మన్నపాలెం: సమాజానికి సర్దార్ గౌతు లచ్చన్న సేవలు చిరస్మరణీయమని గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. బుధవారం గౌతులచ్చన్న జయంతిని పురస్కరించుకొనికణితి కాలనీ ఈసేవా సెంటర్ వద్ద ఉన్న లచ్చన్న విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో ఆయన పాత్ర ఎనలేనిదన్నారు. ఆ నాటి రాజకీయాల్లో కీలక పాత్ర పోషించారని, శ్రీకాకుళం నుంచి ఎమ్మెల్యే, ఎంపీ రెండు సీట్లుకు ఒక్కరే పోటీ చేసి మంచి మెజార్టీతో గెలిపొందిన ఘనత ఆయనదేనన్నారు. మాజీ ఎంఎల్‌ఏ చింతలపూడి వెంకట్రామయ్య, ప్రముఖ పారిశ్రామిక వేత్త పంపన అర్జునరావు మాట్లాడుతూ మంత్రిగా, ప్రతిపక్ష నేతగా పనిచేసి రాజకీయానికి వన్నె తెచ్చిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు.కార్యక్రమంలో బొండా జగన్, అంగటి అప్పలరాజు, దొమ్మేటి అప్పారావు,గెద్దాడ రాంబాబు,కాకి మధు, పరదేశి, మోదినాయుడు, కారుమూరి మహేష్, వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



లచ్చన్న విగ్రహానికి పూలమాల వేస్తున్న దృశ్యం

వడ్లపూడిలో..

వడ్లపూడిలో వైసీపీ నేత తిప్పల నాగిరెడ్డి, పారిశ్రామిక వేత్త పంపన అర్జునరావులు గౌతు లచ్చన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. శ్రీ రధాలమ్మ శెట్టి బలిజ గౌడ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రగడ వేణుబాబు చిత్రాడ వెంకట రమణ, దుగ్గపు దానప్పలు, మోదు నాయుడు, ముద్దపు దామోదర్, ఎన్నేటి రమణ పాల్గొన్నారు.

నెలిముక్కులో..

పెదగంట్యాడ: నెలిముక్కు కమ్యూనిటీ హాలులో లచ్చన్న చిత్రపటానికి టీడీపీ నగర ఉపాధ్యక్షుడు పులి వెంకటరమణారెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో దొమ్మేటి అప్పారావు, పెరుమాళ్ళ, పట్నాల రాజు, కన్నయ్య, రామునాయుడు, పెంటారావు స్థానిక నేతలు పాల్గొన్నారు.

సగానికి పైగా లైట్లు వెలగడం లేదు

కొత్తగాజువాక జంక్షన్ నుంచి పెదగంట్యాడ జంక్షన్ వరకు బీసీ రోడ్డులో సగం లైట్లు వెలుగడంలేదు. నెల రోజుల నుంచి ఇదే పరిస్థితి. నిత్యం రద్దీగా ఉంటున్న ఈ రోడ్డు రాత్రి అయ్యే సరికి చీకటిమయంగా ఉంటుంది. రోడ్డులో అనేక చోట్ల స్పీడ్ బ్రేకర్లు ఉన్నాయి. అనేక చోట్ల గోతులు ఉన్నాయి. రాత్రి వేళలో ఈ రోడ్డు నుంచి ప్రయాణించే వాహనచోదకులు ఇబ్బందులు పడుతున్నారు. స్పీడ్ బ్రేకర్లను, గోతులను గుర్తించలేక రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారు. అధికారులు చర్యలు తీసుకోవాలి.

సంపంగి ఈశ్వరరావు, యాతపాలెం

పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం

జోనల్ కమిషనర్ సోమన్నారాయణ

గాజువాక టౌన్: జోనల్ లోని పలు వార్డుల్లో కమిషనర్ ఆర్.సోమన్నారాయణ బుధవారం విస్తృతంగా పర్యటించారు. పబ్లిక్ టాయిలెట్‌ల నిర్వహణ, చెత్త సేకరణ వంటి విషయాలను పరిశీలించారు. ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను గుర్తించి తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట పలు విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



సూచనలిస్తున్న జడ్సీ

అగనంపూడిలో..

అగనంపూడి: నివాసితులంతా తడి, పొడి చెత్తను వేర్వేరుగా సిబ్బందికి అందజేసి పరిసరాల పరిశుభ్రతకు కృషి చేయాలని జోనల్ కమిషనర్ సోమన్నారాయణ సూచించారు. అగనంపూడి, గల్లావానిపాలెం, శనివాడ, అపార్ట్‌మెంట్ల సముదాయల్లోని నివాసితులకు బుధవారం జడ్సీ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరూ బాధ్యతగా తమ ప్రాంతాలను పరిశుభ్రంగా వుంచుకునేందుకు కృషి చేయాలన్నారు. స్వచ్ఛ విశాఖ అభివృద్ధికి ప్రతిఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కాగా.. స్థానిక అభిరామ్ గృహసముదాయంలో ట్రీట్‌మెంట్ ప్లాంట్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో చీఫ్ మెడికల్ అధికారి ఏ.హేమంత్, ఏఎంహెచ్‌వో జయరామ్, వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్ బీవీ రామారావు, సూపర్‌వైజర్లు పైడిరాజు, నాయుడు, నాగమణి పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

స్టీల్ ప్లాంట్ సీఎండీ మధుసూదన్

ఉక్కుటౌన్‌షిప్: మహిళలు అన్ని రంగాల్లో రాణించిననాడే సమాజాభివృద్ధి జరుగుతుందని స్టీల్‌ప్లాంట్ సీఎండీ పి.మధుసూదన్ అన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ వుమెన్ ఇన్ పబ్లిక్ సెక్టర్ (విప్స్) వ్యవస్థాపక వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. సీఎండీ పి.మధుసూదన్, ఏయూ ఆంగ్ల ఆచార్యులు డాక్టర్ ఎస్.ప్రసన్నశ్రీ ముఖ్యఅతిథులుగా విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థల్లో మహిళలు కీలకపాత్ర పోషిస్తున్నారన్నారు. మహిళల్లో సహనం, ఓర్పు, కష్టించి పనిచేసే తత్వం వుంటుందన్నారు. ప్రస్తుత సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో రాణించటం గర్వకారణమని, భవిష్యత్‌లో మరింతముందుకు సాగాలని ఆకాంక్షించారు. దేశాన్ని అభివృద్ధి పథంలో పయనించేందుకు మహిళల పాత్ర అధికంగా వుంటుందన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ అభివృద్ధిలో మహిళా ఉద్యోగులు అందిస్తున్న సేవలు విశేషమైనవన్నారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో ప్రతిభ కనబర్చిన ఉక్కు మహిళా ఉద్యోగులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఉక్కు డైరెక్టర్ (ప్రాజెక్ట్స్) పీసీ మహాపాత్ర, జీఎం ఆర్‌పీ రావు, డీజీఎం (హెచ్‌ఆర్) వీ పద్మావతి, డీజీఎం (ఎంఎస్) ఎన్.భాను, కార్మిక సంఘ నాయకులు, అధికారుల సంఘం, ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న సీఎండీ మధుసూదన్

'ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలి'



భావనాఋషిని సన్మానిస్తున్న దృశ్యం

కూర్మన్నపాలెం: విద్యార్థులు ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదేనని జిల్లా ఆర్యవైశ్య కోశాధికారి కారుమూరి మహేష్ అన్నారు. కణితి పాఠశాలలో చిత్రలేఖనం ఉపాధ్యాయులు భావనాఋషిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులను చిత్ర లేఖనంలో జాతీయ స్థాయికి తీసుకువెళ్లిన ఘనత భావనాఋషికి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం కాశీవిశ్వేశ్వరరావు, ఉపాధ్యాయులు రమణమూర్తి, బొండా జగన్, ఎమ్.మన్నాజీ, సోము సతీష్‌కుమార్, శ్రీనివాసవర్మ పాల్గొన్నారు.

కార్మిక సమస్యలు పరిష్కరించాలని వినతి

ఉక్కుటౌన్‌షిప్: విశాఖ స్టీల్‌ప్లాంట్ ఉద్యోగులు, కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈడీ (వర్క్స్) టీఎన్‌టీయూసీ ప్రధాన కార్యదర్శి బొడ్డు పైడిరాజు నేతృత్వంలో నాయకులు వినతి పత్రం అందజేశారు. ఉద్యోగులకు ప్రమోషన్లు కల్పించి, పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో నాయకులు కత్తి ముత్యాలు, బొంగు రాజు, యలమంచిలి అప్పలరాజు, కోనేరు శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



ఈడీకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

బెంబేలెత్తిస్తున్న పందులు



బాబూజగ్జీవన్‌రామ్ కాలనీ వీధి రోడ్లలో పందుల సంచారం చాలా ఎక్కువగా ఉంది. ప్రతి వీధిలో పదుల సంఖ్యలో పందులు సంచరిస్తున్నాయి. రాత్రి పగలు ఇవి రోడ్లమీదే తిరుగుతున్నాయి. కాలనీ శివారు ప్రాంతాల్లోనే పందుల పెంపకందారులు ఉంటూ వాటిని కాలనీల్లోనే పెంచుతున్నారు. వీటిని నియంత్రించేందుకు చర్యలు తీసుకోవాలని జీవీఎంసీ జోన్ 5 అధికారులకు రెండు మార్లు విజ్ఞప్తి చేశాం. అధికారులు సత్వరమే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం.

రాము, బాబూజగ్జీవన్‌రామ్ కాలనీ

ఉదయం 8 వరకే సరకు అన్‌లోడ్

జోనల్ కమిషనర్ ఆర్.సోమన్నారాయణ

గాజువాక టౌన్: గాజువాక మార్కెట్‌లోకి సరుకును తీసుకొచ్చే వాహనాలు నియమనిబంధనలు తప్పక పాటించాలని జోనల్ కమిషనర్ ఆర్.సోమన్నారాయణ సూచించారు. బుధవారం వారం గాజువాక హోల్‌సేల్ మార్కెట్ వ్యాపారులతో ఆయన సమావేశమయ్యారు. ఉదయం ఏడు గంటలలోగా వాహనాల నుంచి సరుకు దించుకోవాలని, లేని పక్షంలో తగిన చర్యలు తీసుకుంటామన్నారు. అయితే వ్యాపారుల విన్నపం మేరకు ఉదయం ఎనిమిది గంటల వరకు సరుకు అన్‌లోడింగ్‌కు అవకాశం కల్పించారు.

మందుబాబులకు జరిమానా

ఏడుగురికి మూడు రోజులు జైలు శిక్ష

పెదగంట్యాడ: న్యూపోర్టు ట్రాఫిక్ పోలీసులు మంగళవారం డ్రంక్ అండ్ డ్రైవ్‌పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. పలువురు వాహనదారులను బ్రీత్ ఎనలైజర్‌తో పరీక్ష చేశారు. ఇందులో ఏడుగురు మందుబాబులను గుర్తించి కేసులు నమోదు బుధ వారం ఉదయం కోర్టులో హాజరుపరిచారు. గాజువాక మెదటి మెట్రోపాలిటిన్ మెజిస్ట్రేట్ కోర్టు ఒక్కొక్కరికీ రూ.వెయ్యి జరిమాన, మూడు రోజులు జైలు శిక్ష విధించిందని న్యూపోర్టు ట్రాఫిక్ ఎస్ఐ ఆర్.ఎ.కొండ తెలిపారు.

సినిమా గైడ్

కన్య స్క్రీన్ 1: జయ జానకి నాయక
స్క్రీన్-2: దర్శకుడు
శ్రీకన్య స్క్రీన్-3: జయ జానకి నాయక
విశేష్: దండుపాళ్యం-2,
లక్ష్మి: నేనే రాజు.. నేనే మంత్రి
లక్ష్మీకాంత్: నేనే రాజు.. నేనే మంత్రి
మోహిని(70ఎంఎం): జయ జానకి నాయక
మోహిని (35 ఎంఎం): లై
మోహిని (మినీ): నక్షత్రం
అరుణ(పెదగంట్యాడ): నేనే రాజు నేనే మంత్రి (మ్యాట్నీ, సెకెండ్ షో); జయ జానకి నాయక(మార్నింగ్ షో, ఫస్ట్ షో
అన్నపూర్ణ(కూర్మన్నపాలెం): జయ జానకి నాయక(మార్నింగ్ షో, ఫస్ట్ షో) నేనే రాజు నేనే మంత్రి (మ్యాట్నీ, సెకెండ్ షో)
ఎస్‌వీసీ లిఖిత (శ్రీహరిపురం): జయ జానకి నాయక
ఎస్‌టీబీఎల్ స్క్రీన్1: నేనేరాజు.. నేనే మంత్రి (ఫస్ట్ షో, సెకెండ్ షో); స్క్రీన్2: జయ జానకి నాయక (ఆల్ షోస్) స్క్రీన్3: లై

పెదవాల్తేరు రైతుబజార్‌లో సాయంత్రం అమ్మకాలు ప్రారంభం

ప్రారంభించిన జాయింట్ కలెక్టర్ సృజన





రాత్రి అమ్మకాలను ప్రారంభిస్తున్న జేసీ సృజన, స్టాల్స్‌లో రైతుతో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్

పెదవాల్తేరు: పెదవాల్తేరు రైతుబజార్‌లో ఇక నుంచి రెండు పూటలా విక్రయాలు జరుగుతాయని జాయింట్ కలెక్టర్ సృజన తెలిపారు. బుధవారం మధ్యాహ్నం రెండు పూటలా రైతుబజార్‌ను ఆమె ప్రారంభించారు. అనంతరం స్టాల్స్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇకపై సాయంత్రం కూడా వినియోగదారులకు కూరగాయలు అందుబాటులో ఉంటాయని చెప్పారు. కొన్నాళ్ల వరకు ప్రస్తుతం ఉన్న రైతులే రెండు పూటలా విక్రయాలు చేస్తారని, క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపిన తర్వాత ప్రస్తుతం ఉన్న రైతులతోపాటు కొత్త వారికి కూడాఅవకాశం కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ శాఖ డీడీ సుధాకర్, ఏడీ కాళేశ్వరరావు, ఎస్టేట్ అధికారి నల మహరాజు, స్థానిక ప్రతినిధులు ఎం.ప్రసాద్,హేతు ప్రసాద్, పెంటయ్య, రైతులు, వినియోగదారులు పాల్గొన్నారు.

మోటారు సైక్లిస్ట్‌కు తీవ్రగాయాలు

బీఆర్‌టీఎస రోడ్డులో ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన వ్యాన్...చోదకుడి తలపై నుంచి వెళ్లిన వెనుక చక్రాలు

ఆరిలోవ: హనుమంతవాక జంక్షన్ సమీపంలోని విజయదుర్గా కాలనీ జంక్షన్‌లో మోటారు సైక్లిస్టును వ్యాన్ ఢీకొట్టిన ప్రమాదంలో ద్విచక్ర వాహనం నడుపుతున్న మహేష్ (36) అనే యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. పోలీసుల కథనం మేరకు సింహాచలానికి చెందిన మహేష్ ప్రైవేటు కంపెనీలో పనిచేస్తున్నాడు. బుధవారం సాయంత్రం విధులు పూర్తిచేసుకుని తిరిగి ఇంటికి వెళుతున్నాడు. సాయంత్రం ఐదున్నర గంటల సమయంలో విజయదుర్గకాలనీ జంక్షన్‌లో వెళ్తున్న ఇతన్ని అదే రోడ్డులో వస్తున్న మినీ వ్యాన్ యూటర్న్ తీసుకుంటూ ఢీకొట్టింది. దీంతో తుళ్లి రోడ్డుపై పడిన మహేష్ తలపై నుంచి వ్యాన్ వెనుక చక్రాలు వెళ్లిపోవడంతో అతను తీవ్రంగా గాయపడ్డాడు. ఓ కాలు విరిగిపోయింది. స్థానికులు 108 అంబు లెన్స్‌కు ఫోన్ చేయగా వారు వచ్చి ఆసుపత్రికి తరలించారు. ఇటీవలే ఈ జంక్షన్‌లో కొమ్మాదికి చెందిన ఓ మోటారు సైక్లిస్ట్ అతివేగంగా వచ్చి అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. మూడు రోజుల తర్వాత ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చనిపోయాడు.



ప్రమాదంలో గాయపడిన మహేష్

బీఆర్‌టీఎస్ రోడ్డుపైతరచూ ఇటువంటి ప్రమాదాలు చోటు చేసుకుంటుండడంపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వాహన చోదకులు అతివేగమే ప్రమాదాలకు కారణమని చెబుతున్నారు. ఈ రోడ్డులో ఎక్కడా ట్రాఫిక్ కానిస్టేబుల్ ఉండక పోవడం, స్పీడ్ బ్రేకర్లు, హెచ్చరిక బోర్డులు లేకపోవడంతో వాహన చోదకుల ఇష్టారాజ్యంగా మారుతోందని చెబుతున్నారు. స్పీడ్ బ్రేకర్లు వేయడానికి నిబంధనలు అంగీకరించకుంటే కనీసం జంక్షన్‌లలో ట్రాఫిక్ సిబ్బందినైనా పెట్టాలని పలువురు సూచిస్తున్నారు.

నరవ ప్రకాశరావుకు సత్కారం



నరవప్రకాశరావును సత్కరిస్తున్న బాబీవర్ధన్ తదితరులు

ఎంవీపీ కాలనీ: ఫిల్మ్ సెన్సార్ బోర్డు సభ్యునిగా నియమితులైన నరవ ప్రకాశ రావును ఏయూ జర్నలిజం విభాగంలో బుధవారం సత్కరించారు. ఈ సందర్భంగా విభాగాధిపతి డాక్టర్ చల్లా రామకృష్ణ మాట్లాడుతూ సామాజిక, సాంస్కృతిక వికాసానికి సినిమా ఒక ముఖ్య సాధనంగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆచార్య పి.బాబీవర్ధన్, ఆచార్య డి.వి.ఆర్.మూర్తి పాల్గొన్నారు.

సర్దార్ గౌతులచ్చన్నకు ఘన నివాళి



గౌతులచ్చన్న చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

ఎంవీపీ కాలనీ: బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి సర్దార్ గౌతులచ్చన్న జయంతి సందర్భంగా బుధవారం ఉదయం ఎంవీపీ కాలనీ సర్దార్ గౌతు లచ్చన్న ఏపీ బీసీ స్టడీసర్కిల్‌లో ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. బీసీ సంక్షేమాధికారి ఎ.ఎస్.ప్రకాశరావు,ఆచార్య వివేకానందమూర్తి, బీసీ స్టడీ సర్కిల్ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వై.వెంకటేశ్వరరావు తదితరులు సర్దార్ గౌతులచ్చన్న చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీసీ యువజన సంఘం అధ్యక్షులు పితాని ప్రసాద్ మాట్లాడుతూ సర్దార్ గౌతులచ్చన్న బీసీ సామాజిక వర్గాల అభ్యున్నతికి ఎంతో కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో రంగనాయకులు పాల్గొన్నారు.

మోకాళ్లనొప్పులపై క్యూవన్‌లో అవగాహన



అవగాహన కల్పిస్తున్న డాక్టర్ మూర్తి

ఆరిలోవ: హెల్త్‌సిటీలోని క్యూవన్ ఆసుపత్రిలో ఈనెల 31వ తేదీ వరకు 'మోకాళ్ల నొప్పులను జయించండి...ఆనందంగాజీవించండి' పేరుతో అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఆసుపత్రి వైద్యుడు రమణమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిబిరంలో ఎక్స్‌రే, కీళ్లవాతం పరీక్షలు, ఫిజియోథెరపీ, మోకాళ్లచిప్పల రీప్లేస్‌మెంట్ తదితర అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని అంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

శివాజీ కల్చరల్ అసోసియేషన్ నూతన కమిటీ

మద్దిలపాలెం: శివాజీపాలెంలో బుధవారం శివాజీ కల్చరల్ అసోసియేషన్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేశారు. అసోసియేషన్ అధ్యక్షుడిగా గొలగాని అప్పారావు, కార్యదర్శిగా దువ్వి స్వామి, ఉపాధ్యక్షుడిగా డి.మంగరాజు, సహాయ కార్యదర్శిగా ఎ.చైతన్య, కోశాధికారిగా బి.వి.రమణలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు గొలగాని అప్పారావు మాట్లాడుతూ అసోసియేషన్ ద్వారా పలు కార్యక్రమాలు నిర్వహించి అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.

దివ్యాంగులకు పెళ్లిచేసిన విశ్వబ్రాహ్మణ సంఘం



నిరుపేదలైన దివ్యాంగులకు దగ్గరుండి పెళ్లిజరిపిస్తున్న సంఘం పెద్దలు

ఎంవీపీ కాలనీ: నిరుపేదలైన దివ్యాంగులకు విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం ప్రతినిధులు దగ్గరుండి వివాహం జరిపించి తమ దాతృత్వం చాటుకున్నారు. తగరపు వలసకు చెందిన వధూవరులు కనకమహాలక్ష్మి, సూర్యారావులకు ఎంవీపీ కాలనీ సెక్టార్-4లోని విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం కళ్యాణ మండపంలో బుధవారం సంఘం సభ్యులు వివాహం జరిపించారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు సత్యనారాయణ, రామారావు, మల్లేశ్వరరావు, ఆచారి, వేణుబాబు తదితరులు పాల్గొన్నారు.

డీఈఐ సెంటర్‌లో ఎలక్ట్రానిక్స్ డిప్లొమా కోర్సు

విశాలాక్షినగర్: విశాలాక్షినగర్ దయాళ్‌బాగ్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్ సెంటర్ (డీఈఐ)లో మూడేళ్ల డిప్లొమా ఇన్ ఎలక్ట్రానిక్ కోర్సును ప్రవేశపెడుతున్నట్లు సెంటర్ ఇన్‌చార్జి టి.రమానీత ఒక ప్రకటనలో తెలిపారు. 10వ తరగతి లేదా అంతకు మించి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు ఈ కోర్సులో ప్రవేశానికి అర్హులని తెలిపారు. ఈ నెల 20వ తేదీ ఉదయం 10 గంటలకు సెంటర్‌లో ప్రవేశ పరీక్ష జరుగుతుందని, ఇందుకు సంబంధించిన దరఖాస్తులు సెంటర్‌లో అందుబాటులో ఉన్నట్టు తెలిపారు. ఉత్తీర్ణులైనవారు నేరుగా బీటెక్ సెకండ్ ఇయర్‌లో చేరవచ్చని చెప్పారు. వివరాలకు 9440590141 ఫోన్ నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

మంత్రి ఆదినారాయణరెడ్డి దిష్టిబొమ్మ దహనం

ఎంవీపీ కాలనీ: ఎస్సీ, ఎస్టీలను అవమానిస్తూ చేసిన వ్యాఖ్యలకు నిరసనగా బుధవారం ఉదయం ఆంధ్రవిశ్వవిద్యాలయం ప్రధాన ద్వారం వద్ద వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ స్టూడెంట్ యూనియన్ ప్రతినిధులు రాష్ట్ర మంత్రి ఆదినారాయణరెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. పలు విద్యార్థి సంఘాల మద్దతుతో నిర్వహించిన కార్యక్రమంలో సంస్థ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.కాంతారావు మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీలను సోమరిపోతులని, మురికి వారని మంత్రి వ్యాఖ్యానించడం వారిని అవమానించడమేనన్నారు. ఇంతబాధ్యతా రహితమైన వ్యాఖ్యలు చేసిన మంత్రిపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. దళిత, గిరిజనుల మనోభావాలను గౌరవించే వ్యక్తి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అయితే వెంటనే ఆయనను మంత్రి పదవి నుంచి తప్పించాలని కోరారు. తక్షణం మంత్రి బేషరతు క్షమాపణ చెప్పాలని, తన పదవికి రాజీనామా



దిష్టిబొమ్మ దహనం చేస్తున్న విద్యార్థి సంఘాల ప్రతినిధులు

చేయాలని కోరారు. ఈ ఆందోళనలో విద్యార్థి సంఘాల ప్రతినిధులు బి.మోహన్‌బాబు, టి.సురేష్‌కుమార్, రెహ్మా వెంకటరమణ, ఏపీ నిరుద్యోగ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు మర్రివేముల శ్రీనివాస్, ఐఏఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్.నూకరాజు, ఎంఆర్‌పీఎస్ ప్రతినిధి నాగరాజు, దళిత విద్యార్థి నాయకుల పాల్గొన్నారు.



చిన్నారిలోకం పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న అతిథులు

చిన్నారి లోకం పుస్తకావిష్కరణ

అక్కయ్యపాలెం: రాంబిల్లి మండలం గోవిందపాలెం ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయుడు ఏఎస్‌జీ రత్నకుమార్ రచించిన చిన్నారి లోకం పుస్తకాన్ని జగదాంబ జంక్షన్‌లోని జిల్లా సర్వశిక్షా అభియాన్ కార్యాలయంలో ఆ విభాగం ప్రాజెక్టు అధికారి టి.శివరాం ప్రసాద్, విద్యా విషయ పర్యవేక్షణాధికారి పీఎస్ఎన్ మూర్తి బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒకటి, రెండు తరగతుల విద్యార్థులకు ఈ పుస్తకం ఎంతగానో ఉపయోగపడుతుందని చెప్పారు. అక్షరమాల, గుణింతాల ఆధారంగా బొమ్మలతో ఆకర్షణీయంగా ఈ పుస్తకాన్ని రూపొందించినట్టు తెలిపారు. కార్యక్రమంలో రచయిత ఏఎస్‌జీ రత్నకుమార్, ఉపాధ్యాయుడు కె.గంగాధర్ పాల్గొన్నారు.



కాన్వెంట్‌జంక్షన్‌లో తనిఖీలు చేస్తున్న ఎస్‌ఐ ఆర్.రామారావు

కాన్వెంట్ జంక్షన్‌లో ట్రాఫిక్ పోలీసుల తనిఖీలు

జ్ఞానాపురం: కాన్వెంట్ జంక్షన్‌లో బుధవారం హార్బర్ ట్రాఫిక్ ఎస్ఐ ఆర్.రామారావు నేతృత్వంలో తనిఖీలు నిర్వహించారు. ఈసందర్భంగా లైసెన్స్ లేని వాహనాలను పట్టుకున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ద్విచక్రవాహనాలపై ట్రిబుల్ రైడింగ్ చేస్తున్న వారిని, డ్రైవర్ పక్కన ప్రయాణికులను ఎక్కించుకున్న ఆటోవాలాలపై చర్యలు తీసుకున్నారు. వీరికి పదిహేను వేల రూపాయలు జరిమానాలు వసూలు చేశారు. ఎస్ఐ వెంట ఇతర సిబ్బంది ఉన్నారు.

56వ రోజుకి మద్యం వ్యతిరేక ఉద్యమం

జ్ఞానాపురం: మద్యం దుకాణాలను దూర ప్రాంతాలకు తరలించాలంటూ జ్ఞానాపురం వాసులు చేపడుతున్న మద్యం వ్యతిరేక ఉద్యమం బుధవారం నాటికి 56వ రోజుకి చేరుకుంది. ఈసందర్భంగా ప్రజలు యథావిధిగా ఆయా దుకాణాల ఎదుట బైఠాయించారు. తక్షణం ఈ ప్రాంతం నుంచి మద్యం దుకాణాలను తరలించాలని డిమాండ్ చేశారు.

ఎరుకుమాంబకు జలాభిషేకం

విశాఖపట్నం: దొండపర్తి ప్రజల ఇలవేల్పు ఎరుకుమాంబకు బుధవారం భక్తులు పసుపునీళ్లతో అభిషేకం నిర్వహించారు. అమ్మవారికి ప్రతి బుధవారం జలాభిషేకం చేస్తే కోరిన కోర్కెలు తీరుతాయని భక్తుల విశ్వాసం. అందుకోసం కొన్నేళ్ల నుంచి భక్తులు ఎరుకుమాంబకు పసుపు నీళ్లతో అభిషేకం చేస్తున్నారని గంగవరపు శ్రీనివాస్ తెలిపారు. గురువారం మధ్యాహ్నం పన్నెండు గంటలకు ఆలయంలో అన్నదానం జరుగుతుందన్నారు. దొండపర్తి, అక్కయ్యపాలెం, రామకృష్ణనగర్, కుమ్మరివీధి, శ్రీనివాసనగర్ ప్రాంతాల భక్తులు అమ్మవారికి జలాభిషేకం చేశారు.

నేడు ప్రేమ సమాజంలో సినీ సంగీత విభావరి

విశాఖపట్నం: రాగమాలిక సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 17న సాయంత్రం 6గంటలకు డాబాగార్డెన్స్ ప్రేమ సమాజం ఆడిటోరియంలో సినీసంగీత విభావరి నిర్వహిస్తున్నట్టు సంస్థ ప్రతినిధి కె.వి.సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. సంగీత ప్రియులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు.



వన్‌టౌన్‌లోని చిన్నంవారి వీధిలో రాళ్లు తేలిన రహదారి



పప్పుల వీధిలోని అధ్వానంగా మారిన రోడ్డు

అధ్వానంగా పాతనగరం రహదారులు

చిన్నంవారి వీధిలో రాళ్లు తేలిన రోడ్లు
గతుకులమయంగా పప్పులవీధి రహదారి
వాహనాలు పాడవుతున్నాయంటూ స్థానికుల ఆందోళన
మరమ్మతులు చేయాలంటూ డిమాండ్

వన్‌టౌన్: వన్‌టౌన్ కురుపాం మార్కెట్‌కు సమీపంలో ఉన్న చిన్నంవారి వీధి, పప్పులవీధిలో రహదారులు అధ్వానంగా ఉన్నాయి. ఈ రహదారులు కొన్నేళ్లుగా మరమ్మతులకు నోచుకోకపోవడంతో పూర్తిగా గతుకులమయమైంది. అధికారులు పట్టించుకోకపోవడంతో పాదచారులు, వాహనచోదకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇటీవల కాలంలో ఈ ప్రాంతంలో ప్రమాదాల సంఖ్య పెరిగిపోయింది. ఈ రహదారిలో వాహనదారులే కాకుండా పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు, మహిళలు, వృద్ధులు నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. అలాగే ఈప్రాంతంలో స్వర్ణకార దుకాణాలు కూడా పెద్ద సంఖ్యలో ఉండడంతో విని యోగదారులు కూడా వస్తుంటారు. అయితే రహదారిలో ప్రయాణించిన వారికి శరీరం హూనమవుతుంది.

రహదారులకు మరమ్మతులు చేయాలి



వన్‌టౌన్‌లోని రహదారులు గోతులమయంకావడంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. పాదచారులు, ద్విచక్ర వాహనచోదకులు ప్రమాదాల బారిన పడి గాయపడుతున్నారు. స్థానికుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని అధికారులు రహదారులకు త్వరగా మరమ్మతులు చేయాలి.

రామోజు విశ్వేశ్వరరావు, వన్‌టౌన్

అధికారులు పట్టించుకోవడం లేదు



వన్‌టౌన్‌లో రహదారుల సమస్యలపై పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా పట్టించుకోవడం లేదు. తరచూ ప్రమాదాలు జరుగుతూ ప్రజలు గాయపడి ఆస్పత్రుల పాలవుతున్నారు. అయినా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. రహదారుల సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలి.

వల్లి శ్రీనివాస్, వన్‌టౌన్

మరోవైపు పలుచోట్ల వీధిదీపాలు కూడా వెలగకపోవడంతో రాత్రి వేళల్లో ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇక వర్షం పడితే నీరు గోతుల్లో చేరి గోతులను గుర్తించలేక చాలామంది ప్రమాదాలకు గురైన సందర్భాలు ఉన్నాయి. ఈరహదారులకు మరమ్మతులు చేయాలని పలుమార్లు అధికారులు దృష్టికి తీసుకువెళ్లినా పట్టించుకోవడంలేదని స్థానికులు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రహదారులకు మరమ్మతులు చేయాలని, రహదారులపై తొలగించిన పలకలు పునఃరుద్ధరించాలని ప్రజలు కోరుతున్నారు.

వినాయక చవితి ఉత్సవాలకు సన్నాహాలు

వేదికలను సిద్ధం చేస్తున్న నిర్వాహకులు
ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా ఏర్పాట్లు
నిత్య పూజలు, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వాహణకు సన్నాహాలు

జ్ఞానాపురం: నగరంలోని పలు ప్రాంతాల్లో వినాయక చవితి ఉత్సవాల నిర్వహణకు కమిటీ ప్రతినిధులు ఏర్పాట్లు చేస్తున్నారు. వారం రోజుల్లో చవితి వేడుకలు ప్రారంభం కానున్నాయి. దీనిని దృష్టిలో పెట్టుకుని వేదికలు నిర్మించడంలో తలమునకలవుతున్నారు. నగరంలోని పలు వీధులు ఉత్సవ కమిటీ ప్రతినిధులతో కళకళలాడుతున్నాయి.

హోల్‌సేల్ కూరగాయల వర్తక సంఘం ఆధ్వర్యంలో...

కాన్వెంట్ జంక్షన్ హోల్‌సేల్ కూరగాయల వర్తక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలోని ఈనెల 25 నుంచి గణేష్ నవరాత్రి వేడుకలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ కూడలిలో 20 అడుగుల ఎత్తున్న వేదిక ఏర్పాటు చేస్తున్నారు. దీనిలో 11 అడుగుల ఎత్తులో వినాయక విగ్రహాన్ని ప్రతిష్ఠించేందుకు నిర్వాహకులు నిర్ణయించారు. 9 రోజులపాటు వేడుకలు కొనసాగించనున్నట్టు వర్తక సంక్షేమ సంఘ ప్రతినిధులు తెలిపారు. 9రోజులపాటు ఉదయం, సాయంత్రం ప్రత్యేక పూజలు, రాత్రి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. కూరగాయల వ్యాపారానికి, ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా వేడుకలు జరిపేందుకు సన్నాహాలు చేస్తున్నామని పేర్కొన్నారు.



కాన్వెంట్ జంక్షన్‌లో చవితి ఉత్సవ వేదిక

44వ వార్డు జ్ఞానాపురంలో...

జేఎన్ఎన్‌యూఆర్ఎం కాలనీ, గెడ్డ వీధి, ప్రధాన వీధుల్లో చవితి ఉత్సవాలకు సన్నాహాలవుతున్నాయి. ఎంఎస్ఎంకాలనీ, గూర్ఖాలైన్, వైర్లెస్ కాలనీ, డీటీకే కాలనీ, అల్లిపురం ప్రాంతాల్లో కూడా చవితి వేడుకలు నిర్వహించేందుకు సన్నాహాలు ప్రారంభించారు.

నేడు షిర్డీసాయి తిరువీధి ఉత్సవం

అల్లిపురం: వైర్లెస్‌కాలనీ కోదండరామాలయ కమిటీ ఆధ్వర్యంలో గురువారం షిర్డీ సాయి తిరువీధి ఉత్సవం నిర్వహించనున్నట్టు నిర్వాహకులు ఆదిమోహనరెడ్డి తెలిపారు. స్వామి వారి విగ్రహాన్ని పల్లకీలో ప్రతిష్ఠించి ప్రధాన వీధుల్లో ఊరేగిస్తారు.



సదస్సులో మాట్లాడుతున్న ట్రాఫిక్ సీఐ శ్రీనివాసరావు

రోడ్డు మధ్యలో వాహనాలు నిలపడం నేరం

ట్రాఫిక్ సీఐ శ్రీనివాసరావు

జ్ఞానాపురం: రహదారి మధ్యలో వాహనాలు నిలిపివేయడం నేరమని కంచరపాలెం ట్రాఫిక్ సీఐ శ్రీనివాసరావు అన్నారు. బుధవారం జ్ఞానాపురం హోల్‌సేల్ కూరగాయల మార్కెట్ వద్ద పలువురు వాహనచోదకులు, ఆటో సిబ్బందికి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ యన ఆయా వాహనదారులకు పలు సూచనలిచ్చారు. కొంతమంది రోడ్డు మధ్యలో వాహనాలు నిలిపివేయడం వల్ల ప్రమాదాలకు ఆస్కారం కలుగుతోందన్నారు. లైసెన్సు లేకుండా వాహనాలు నడపరాదన్నారు. ఆటో డ్రైవర్లు విధిగా యూనిఫాం ధరించాలన్నారు. ఆటోల్లో డ్రైవర్ల పక్కన ప్రయాణికులను ఎక్కించుకోవడం నేరమన్నారు. కారు డ్రైవ్ చేసే వారు విధిగా సీటు బెల్టు ధరించాలన్నారు. నేరాలు, ప్రమాదాలు జరిగేందుకు గల కారణాలను ఆయన వివరించారు. కార్యక్రమంలో ఎస్ఐ ఆర్.రామారావు, వర్తక సంక్షేమ సంఘం అధ్యక్షుడు కె.రామచంద్రరావు, కార్యదర్శి కొణతాల వీర్రాజు, కోరుబిల్లి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



మర్రిపాలెం జంక్షన్ వద్ద అలంకారప్రాయంగా సిగ్నల్ లైట్లు

- పలు కూడళ్లలో లైట్లు ఏర్పాటుకే పరిమితం
- ప్రారంభానికి నోచుకోని వైనం
- తీరని ట్రాఫిక్ సమస్య
- ప్రజాధనం వృథాపై పలువురి అసంతృప్తి



ఇండస్ట్రియల్ ఎస్టేట్ వద్ద నిరుపయోగంగా ఉన్న సిగ్నిల్ లైటు

ఏడాది దాటినా.. వెలగని సిగ్నల్ లైట్లు

మర్రిపాలెం : బీఆర్టీఎస్ రోడ్డు విస్తరణలో భాగంగా కంచరపాలెం నుంచి ఎన్ఏడీ కొత్త రోడ్డు వరకు ఉన్న ప్రధాన రహదారిని మూడు రోడ్ల రహదారిగా నిర్మించారు. ఈ క్రమంలో వాహనాల రద్దీ పెరగడంతో ట్రాఫిక్ నియంత్రణకు అంతరాయం కలగకుండా ఉండేందుకు పలు జంక్షన్లలో సిగ్నల్ లైట్లను ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా సుమారు ఏడాది కిందట ఇండస్ట్రియల్ ఎస్టేట్, మర్రిపాలెం ప్రధాన జంక్షన్ వద్ద ట్రాఫిక్ సిగ్నల్ లైట్లు ఏర్పాటు చేశారు.

అయితే వీటిని ఏర్పాటు చేసిన నాటి నుంచి వినియోగంలోకి తేలేదు. దీంతో అలంకారప్రాయంగా మారిన ఈ సిగ్నల్ లైట్ల చూస్తున్న వారంతా అధికారులు పని తీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా.. మర్రిపాలెం జంక్షన్ అత్యంత రద్దీగా ఉంటుంది. ఈ ప్రాంతంలో రైల్వేకు సంబంధించిన డీజిల్ లోకోషెడ్డు, ఎలక్ట్రికల్ ఉద్యోగులతో పాటు రైల్వేస్టేషన్‌కు వెళ్లే ప్రయాణికులు, ప్రధాన రహదారి నుంచి రాకపోకలు సాగించే వాహనాలతో ట్రాఫిక్ చాలా ఎక్కువగా ఉంటుంది.

రైల్వేయార్డ్‌కు పలు రాష్ట్రాల నుంచి వచ్చే సరుకులు ఎగుమతులు, దిగుమతులు అవుతుంటాయి. అందుకు సరుకు రవాణా వాహనాల రాకపోకలకు ఇదే రోడ్డును వినియోగిస్తుంటారు. ఈ పరిస్థితుల్లో ట్రాఫిక్ రద్దీగా మారి నానా ఇబ్బందులు ఎదురవుతున్నాయని స్థానికులు, వాహనదారులు వాపోతున్నారు. తరచూ ట్రాఫిక్‌కు అంతరాయంతో పాటు ప్రమాదాలు జరుగుతున్నాయని అంటున్నారు. ఈ నేపథ్యంలో ఇక్కడి ముఖ్య కూడళ్లలో ఏర్పాటు చేసిన సిగ్నల్స్ లైట్లను వినియోగంలోకి తెస్తే సమస్య చాలా వరకూ పరిష్కారం అవుతుందని అభిప్రాయ పడుతున్నారు. ట్రాఫిక్ పోలీసులు ఆ దిశగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న కిశోర్‌కుమార్

విజేతలకు బహుమతుల ప్రదానం

అక్కయ్యపాలెం : ఉషోదయ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నిర్వహించిన చిత్రలేఖనం, వ్యాసరచన పోటీల్లో విజేతలకు న్యాయవాది జీవీఎస్ కిశోర్‌కుమార్ బుధవారం అబీద్ నగర్‌లోని ట్రస్ట్ కార్యాలయంలో బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులంతా బాగా చదువుకోని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ వ్యవస్థాపకుడు కొయిలాడ మురళి, కన్వీనర్ కె.నవ్య, సభ్యులు ఎ.వెంకటరమణ, వేముల వినయ్, ఎం.వీరాస్వామి, కర్రి ఉమ, రాజగిరి కుమారి తదితరులు పాల్గొన్నారు.

మట్టి రోడ్డుతో మహా ఇబ్బందులు

సీసీ రోడ్డు నిర్మాణంపై నిర్లక్ష్యం

అక్కయ్యపాలెం : నగర పరిధి 12వ వార్డు చిన్నూరు మసీదు సమీపం శంకువానిపాలెంలో సరైన రహదారి సౌకర్యం లేక స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సీసీ రోడ్డు వేయాల్సిన స్థానంలో మట్టి కప్పి వదిలేశారని, దీంతో వర్షం వచ్చినపుడు ఈ మట్టి రోడ్డు బురదమయంగా మారిపోతున్నదని వాపోతున్నారు. దీంతో వర్షం వదిలినా కొన్ని రోజుల వరకూ రహదారిపై నడవ లేక పోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్నేళ్ళ నుంచి ఈ ప్రాంతంలో ఇళ్లు నిర్మించుకుని నివసిస్తున్నా సరైన రహదారి సౌకర్యం కల్పించకపోవడం అన్యాయమని అంటున్నారు. ఈ విషయాన్ని ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని, అధికారులు స్పందించడం లేదని అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మట్టి రోడ్డుపై రాకపోకలు సాగించలేక పోతున్నామని ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు సీసీ రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



శంకువానిపాలెంలోని మట్టిరోడ్డు



దుర్గాగణపతిని ఊరేగిస్తున్న భక్తులు

ఘనంగా దుర్గాగణపతి ఆలయ వార్షికోత్సవం

సీతంపేట : స్థానిక ప్రధాన రహదారిపై గల దుర్గాగణపతి ఆలయ 25వ వార్షికోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు నటరాజన్ దుర్గాగణపతికి ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం గణపతి హోమం, మహాభిషేకం నిర్వహించారు. సాయంత్రం దుర్గాగణపతి ఉత్సవ విగ్రహాన్ని పురవీధుల్లో ఊరేగించారు. పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్‌రాజు పాల్గొన్నారు. స్థానిక డీఆర్కే అల్యూమినియం దుకాణ యజమాని రామదాస్ పూజా కార్యక్రమాలకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇమంది రమణ, గ్రంధి గణేష్, రాజగోపాల్‌రెడ్డి, పల్ల జగన్నాథరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు లలితపీఠం లో కవితాగోష్ఠి

విశాఖపట్నం : విశాఖ సాహితి ఆధ్వర్యంలో ఈ నెల 17న సాయంత్రం 6 గంటలకు శ్రీలలితపీఠం ఆవరణలో దేశభక్తిపై కవితా గోష్ఠి కార్యక్రమం నిర్వహించనున్నట్టు సంస్థ కార్యదర్శి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ కందాళ కనకమహాలక్ష్మి అధ్యక్షత వహించనున్నారు. సాహితీప్రియులు, రచయితలు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

ఇండియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో రక్తదానం శిబిరం

సీతంపేట: ద్వారకానగర్‌లో గల ఇండియన్ బ్యాంక్‌లో బుధవారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. బ్యాంక్ 111వ వార్షికోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసినట్టు బ్యాంక్ డెప్యూటీ జనరల్ మేనేజర్ కేఎస్ సుధాకర్‌రావు తెలిపారు. బీజేపీ నాయకుడు పరుశురామ్‌రాజు ముఖ్య అతిథిగా విచ్చేసి శిబిరాన్ని ప్రారంభించారు. రోటరీ క్లబ్ బ్లడ్ బ్యాంక్ డాక్టర్ రాజా, టెక్నీషియన్ ఆర్వీఎల్ కృతార్థ, డీఎస్ ప్రకాష్ దాతల నుంచి రక్తాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ బ్యాంక్ చీఫ్ మేనేజర్ కె.కృష్ణమోహన్, ఎం.సంతోష్‌కుమార్, బి.ప్రసాదరావు, శ్రీనివాస్, ఏకే సాహూ, రోటరి వైజాగ్ మెట్రో అధ్యక్షుడు ఎం.మురళీధర్‌రావు, మహేష్, సుసుర్ల శ్రీనివాస్,, రోటరీ క్లబ్ ప్రతినిధులు శ్రీనివాస్, వినోద్‌కుమార్, ఎం.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



రక్తదాన శిబిరంలో పాల్గొన దాతలు, రోటరీ క్లబ్ ప్రతినిధులు

నివాసాల మధ్య చెత్తాచెదారం

చెత్త తరలింపుపై పారిశుధ్య సిబ్బంది నిర్లక్ష్యం

ఖాళీ ప్రదేశంలో వ్యర్థాలు వేస్తున్న కొందరు స్థానికులు



చెత్తతో నిండిపోయిన ఓ ఖాళీ ప్రదేశం

మాధవధార : పారిశుధ్య కార్మికుల నిర్లక్ష్యం, జీవీఎంసీ ప్రజారోగ్య విభాగం అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగా నగర పరిధి 39వ వార్డులోని అపరిశుభ్రత నెలకొంటున్నదని స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో మాధవధారలోని పలు ప్రాంతాలు చెత్తాచెదారంతో నిండిపోతున్నాయని అంటున్నారు.

మాధవధార ప్రధాన రహదారికి ఆనుకుని ఉన్న ఓ సందులోని ఖాళీ ప్రదేశం చెత్తాచెదారానికి నిలయంగా మారింది. శ్రీవత్స రెసిడెన్సీ ఎదురుగా సుమారు 300 గజాల్లో ఖాళీ ప్రదేశం ఉంది. దీన్ని ఆసరాగా తీసుకున్న పరిసర వాసులు కొందరు అక్కడే చెత్తను వేస్తున్నారు. ఫలితంగా.. అక్కడ చిన్నపాటి డంపింగ్‌యార్డులా తయారైంది. ఈ చెత్తాచెదారాలను పారిశుధ్య విభాగం సిబ్బంది సకాలంలో తొలగించకపోవడంతో తీవ్ర దుర్గంధం వెలువడుతున్నదని, దోమల బాధ అధికమై అనారోగ్యం పాలవుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోజూ చెత్తను తీసుకెళ్లే సిబ్బంది అసలు ఇటువైపు రాకపోవడం వల్లే నివాసితులకు వేరే గత్యంతరం లేక ఇందులో తప్పనిసరి పరిస్థితుల్లో చెత్త వేయాల్సి వస్తున్నదని పలువురు ఆరోపిస్తున్నారు. వర్షాకాలం కావడంతో చెత్తాచెదారంలో నీరు చేరి మరిన్ని సమస్యలు ఎదురవుతున్నాయని ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా జీవీఎంసీ ప్రజారోగ్యం అధికారులు స్పందించి ఈ వార్డులో పారిశుధ్య సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



క్రీడా సామగ్రిని అందజేస్తున్న మేనేజర్ చాణక్య, అజయ్‌బాబు

విద్యార్థులకు క్రీడా సామగ్రి పంపిణీ

కంచరపాలెం : జీవీఎంసీ 41వ వార్డు పరిధి ఆశవానిపాలెంలో వరల్డ్ విజన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బుధవారం విద్యార్థులకు క్రీడాసామగ్రిని పంపిణీ చేశారు. సంస్థ మేనేజర్ చాణక్య ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు షూస్, ట్రాక్ షూట్స్, టీ షర్ట్స్ షటిల్ బ్యాట్లు, రింగ్స్ తదితర వాటిని అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకుడు పెంటకోట అజయ్‌బాబు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ఆదరణ ఉన్నా.. వసతి సున్నా

- ప్రారంభం నుంచి పరాయి పంచన సబ్బవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల
- నిధులున్నా ప్రారంభం కాని నిర్మాణం
- ఆక్రమణలకు గురవుతున్న స్థలం
- అధికమవుతున్న విద్యార్థుల సంఖ్య
- చాలీచాలని తరగతి గదులతో అవస్థ



డిగ్రీ కళాశాల నిర్వహిస్తున్న జూనియర్ కాలేజీ భవనాలు

సబ్బవరం,రూరల్ : సబ్బవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలను పలు సమస్యలు వెంటాడుతున్నాయి. కళాశాల ప్రారంభించి ఏళ్ల గడుస్తున్నా మౌలిక వసతుల లేమితో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. మూడేళ్లుగా కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధిస్తున్నారు. 2008, సెప్టెంబర్ 21న అప్పటి ఎమ్మెల్యే గండి బాబ్జీ, మంత్రి కొణతాల రామకృష్ణ సబ్బవరంలో నూతన కళాశాల ఏర్పాటుకు ప్రారంభోత్సవం చేశారు. తాత్కాలికంగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తరగతులు ప్రారంభించారు. అప్పటి నుంచి డిగ్రీ కళాశాల సొంత భవనానికి ప్రయత్నాలు జరుగుతూనే ఉన్నాయి. సబ్బవరం సర్వే నెంబరు 255లో ఐదు ఎకరాలు ప్రభుత్వ భూమిని 2010లో అప్పటి తహసీల్దార్ అనిత కళాశాలకు కేటాయించారు. అయితే పనులు ప్రారంభం కాలేదు. తాత్కాలికంగా జూనియర్ కళాశాలలో భవనంలో ప్రారంభించిన తరగతులను నేటికి అక్కడే కొనసాగిస్తున్నారు. మరోవక్క కళాశాలలో చేరుతున్న విద్యార్థుల సంఖ్య అధికమవుతుండడంతో తరగతి గదులు సరిపోవడం లేదు. విద్యార్థుల సంఖ్యకు సరిపడా అధ్యాపకులు కూడా లేరు. అదేవిధంగా కళాశాలలో సైన్స్ విభాగం చదువుతున్న విద్యార్థులకు నగరంలోని కృష్ణా కళాశాలలో ప్రాక్టికల్స్ నిర్వహిస్తున్నారు. అక్కడికి వెళ్లి వచ్చే క్రమంలో విద్యార్థులు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రస్తుతం కళాశాలలో 11 మంది రెగ్యులర్ అధ్యాపకులు ఉన్నారు. రసాయన శాస్త్రం, కామర్స్‌కు అధ్యాపకులు లేరు. విద్యార్థులకు అవసరమైన మరుగుదొడ్లు కూడా లేవు. ఇక ఎన్ఎస్ఎస్ విభాగానికి ఓ గది కూడా లేదు. సొంత భవనం లేకపోవడంతో యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ నిధులు మంజూరు చేయడం లేదని అధ్యాపక సిబ్బంది చెబుతున్నారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో విద్యాభివృద్ధికి ప్రాధాన్యమిస్తున్నామని ప్రకటనలు చేస్తున్న ప్రభుత్వం సబ్బవరం డిగ్రీ కళాశాల విషయాన్ని పట్టించుకోవడం పట్ల పలు విమర్శలు వినిపిస్తున్నాయి. సబ్బవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల్లో ప్రతి ఏడాది 10 నుంచి 20 శాతం విద్యార్థుల సంఖ్య పెరుగుతుందని కళాశాల రికార్డులు ద్వారా తెలుస్తుంది. మూడేళ్లుగా 80 శాతం ఫలితాలు నమోదయ్యాయి. మంచి సదుపాయాలు కల్పిస్తే ఇంకా ఉత్తమ ఫలితాలు సాధించి సబ్బవరం డిగ్రీ కళాశాలను జిల్లాకే ఆదర్శంగా తయారుచేస్తామని సిబ్బంది అంటున్నారు.

ప్రారంభం కాని భవన నిర్మాణం

ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి కృషితో ప్రభుత్వం డిగ్రీ కళాశాల భవన నిర్మాణానికి గతేడాది రూ.1.60 కోట్లు మంజూరు చేసింది. ఇంత వరకూ భవన నిర్మాణం పనులు ప్రారంభం కాలేదు. దీంతో విద్యార్థులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి భవన నిర్మాణం పనులు ప్రారంభమయ్యేలా చూడాలని పలువురు కోరుతున్నారు.

ఆక్రమణకు గురవుతున్న కళాశాల స్థలం

సబ్బవరంలో సర్వే నెంబరు 255లో డిగ్రీ కళాశాలకు కేటాయించిన స్థలం ఆక్రమణలకు గురయ్యిందని రెవెన్యూ అధికారులు గుర్తించారు. ఇటీవల ఆక్రమణలను పరిశీలించడానికి వచ్చిన జేసీ సృజన మాట్లాడుతూ డిగ్రీ కళాశాలకు స్థలం తీసుకొని ప్రొటెక్ట్ చేసుకుంటారా?లేదా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కళాశాలకు వద్దంటే స్థలం చుట్టూ కంచె వేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు.



డిగ్రీ కళాశాలకు కేటాయించిన స్థలం

ఏపీఈడబ్ల్యూఐడీసీతో అగ్రిమెంట్ అయ్యింది



భవన నిర్మాణానికి సంబంధించి ఏపీఈడబ్ల్యూఐడీసీతో అగ్రిమెంట్ జరిగింది. ఆ సంస్థ ప్రస్తుతం ఏదో సమస్యల్లో ఉన్నట్లు తెలిసింది. సొంత భవనాలు లేకపోవడంతో యూజీసీ నిధులు రావు. మాకు కేటాయించిన స్థలం చుట్టూ ప్రహరీ కట్టుకునేందుకు ప్రత్యేక నిధులు ఉండవు. ఎమ్మెల్యే, ఎంపీ నిధులు నుంచే కేటాయించాలి.

- డాక్టర్ జి.చంద్రమౌళి, వైస్ ప్రిన్సిపాల్

సర్దార్ గౌతు లచ్చన్నకు ఘన నివాళి



గౌతులచ్చన్న విగ్రహానికి నివాళులర్పిస్తున్న కనకారావు, తదితరులు

పరవాడ: బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం సర్దార్ గౌతు లచ్చన్న చేసిన సేవలు శ్లాఘనీయమని గొర్లెవానిపాలెం సర్పంచ్ గొర్లె కనకారావు పేర్కొన్నారు. స్థానిక ఎస్‌జిఎల్ నగర్‌లో బుధవారం నిర్వహించిన గౌతులచ్చన్న 109వ జయంతి వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుత గౌతులచ్చన్న కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సర్పంచ్ మాట్లాడుతూ లచ్చన్న ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విశ్రాంతి ఉపాధ్యాయుడు గొర్లె సన్యాసిరావు, ఎస్‌జిఎల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు గోగాడ సన్యాసినాయుడు, ప్రతినిధులు ఆర్‌వీ నారాయణ, రేలంగి ధనరాజు, వీఎస్ఎన్ సత్యారావు, స్థానిక నాయకులు పైలా అప్పారావు, గొర్లె రామారావు, డి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసమస్యల పరిష్కారానికి కలిసి పనిచేద్దాం

సబ్బవరం తహసీల్దార్ పైల రామారావు



తహసీల్దార్‌ను సన్మానిస్తున్న రెవెన్యూ సిబ్బంది

సబ్బవరం : ప్రజాసమస్యల పరిష్కారానికి రెవెన్యూ సిబ్బంది కలిసికట్టుగా పని చేద్దామని సబ్బవరం తహసీల్దార్ పైలరామారావు పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ చేతులమీదుగా ఉత్తమ సేవ పురస్కారాన్ని అందుకున్న తహసీల్దార్ రామారావును బుధవారం రెవెన్యూ సిబ్బంది సన్మానించారు. వీఆర్వో సంఘం అధ్యక్షుడు రామకాసు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రామారావు మాట్లాడుతూ సిబ్బంది సహకారం వల్లే పురస్కారం లభించిందని అందరికీ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో డీటీ ఆనందకుమార్, ఆర్‌ఐలు రాజు. శివ, సర్వేయర్ వెంకటరమణ, వీఆర్వోలు రుక్మిణీ, బాబూరావు, రవి, వీఆర్‌ఏలు అప్పారావు, తారక్ పాల్గొన్నారు.

మండల పరిషత్ సూపరింటెండెంట్‌కు సన్మానం



కామేశ్వరరావును సన్మానిస్తున్న ఎంపీపీ, మండల పరిషత్ సిబ్బంది

పరవాడ: ఉత్తమ ఉద్యోగిగా అవార్డు పొందిన మండల పరిషత్ సూపరింటెండెంట్ కామేశ్వరరావును ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు, ఇతర సిబ్బంది సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కె.కరుణకుమారి, పంచాయతీ విస్తరణాధికారి వి.హేమసుందరరావు, ఎంపీటీసీ సభ్యుడు పైలా రథాల సన్యాసిరావు, మండల టీడీపీ అధ్యక్షుడు బొండా సన్నిదేముడు, సీనియర్ అసిస్టెంట్ రామకృష్ణారావు, పంచాయతీ కార్యదర్శులు మల్లేశ్వరరావు, త్రినాథ్, సుభాష్ మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

నోటు పుస్తకాల పంపిణీ



పుస్తకాలు పంపిణీ చేస్తున్న జనసేన ప్రతినిధులు

లంకెలపాలెం : జీవీఎంసీ 56వవార్డు పరిధి లంకెలపాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు స్థానిక జనసేన నాయకులు బుధవారం నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. జనసేన ప్రతినిధులు సర్వసిద్ధి సన్యాసిరాజు, కర్రి నర్సింగరావు, ప్రకాశ్‌లు విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యాభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరూ కృషి చేయాలి



మొక్కలు నాటుతున్న ఉమాదేవి

పరవాడ: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని గ్రాన్యూల్స్ ఇండియా లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఈడీ) చిగురుపాటి ఉమాదేవి సూచించారు. పారిశ్రామిక ఫార్మాసిటీలోని గ్రాన్యూల్స్ ఫార్మా కంపెనీలో బుధవారం నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని వివిధ రకాల మొక్కలు నాటారు. అనంతరం ఉమాదేవి మాట్లాడుతూ కాలుష్యం నుంచి రక్షించుకోవడానికి ప్రతి ఒక్కరూ తమ వంతుగా మొక్కలు నాటారు అనంతరం కంపెనీ ఉద్యోగులంతా కలిసి వెయ్యికిపైగా మొక్కలు నాటారు. గ్రాన్యూల్స్ ఇండియా లిమిటెడ్ అండ్ ఓమ్నికేమ్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో కంపెనీ ఉన్నతాధికారులు కెవివి రాజు, వేద ప్రకాశ్, ఫణీంద్రమోహన్, మురళీధర్, హెచ్‌ఆర్ ప్రతినిధులు పీఎస్ఎన్ మూర్తి, పీఎస్ఎన్ ఠాగూర్, కె.వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

'మంత్రి ఆదినారాయణరెడ్డిని పదవి నుంచి తొలగించాలి'

పరవాడ: రాష్ట్ర మార్కెటింగ్ శాఖ మంత్రి ఆదినారాయణరెడ్డిని మంత్రి పదవి నుంచి తొలగించాలని సీటు జిల్లా ఉపాధ్యక్షుడు గనిశెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. దళితులకు చదువు రాదని వారికి శుభ్రత తెలియదని, అందుకే వెనుకబడ్డారని మంత్రి మాట్లాడడం సరికాదన్నారు. అహంకార పూరిత వ్యాఖ్యలు చేసిన ఆదినారాయణరెడ్డిని మంత్రి పదవి నుంచి తొలగించాలన్నారు. దళితులకు వ్యతిరేకంగా టీడీపీ ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆరోపించారు. మంత్రి ఆదినారాయణరెడ్డిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని గనిశెట్టి డిమాండ్ చేశారు.

మంత్రి వ్యాఖ్యలు సిగ్గుచేటు

పెందుర్తి : రాష్ట్ర మార్కెటింగ్ శాఖ మంత్రి ఆదినారాయణ రెడ్డి దళితులను కించపరిచేలా చేసిన వ్యాఖ్యలు సిగ్గుచేటని జిల్లా బీఎస్పీ అధ్యక్షుడు బోను కృష్ణ పేర్కొన్నారు. సభ్య సమాజం తలదించుకునేలా మంత్రి వ్యాఖ్యలు ఉన్నాయన్నారు. ఆదినారాయణరెడ్డి అహంకార ధోరణి విడనాడాలని, లేదంటే దళితులు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. వెంటనే ఆయనను మంత్రి పదవి నుంచి తప్పించాలని డిమాండ్ చేశారు.

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, ఉత్సవాలు... తదితర కార్యక్రమాల వివరాలను మాకు తెలపండి

విలేకరుల ఫోన్ నంబర్లు

గోపాలపట్నం	7396557667
ఎన్ఏడీ జంక్షన్	9985403297
మల్కాపురం/శ్రీహరిపురం	9553235551
సింధియా	9985411688

పోలీస్ స్టేషన్ల ఫోన్ నంబర్లు

గోపాలపట్నం ట్రాఫిక్: 2760264

లా అండ్ ఆర్డర్: 2520933

రైతుబజారులో వర్తకులు, అధికారుల మధ్య కోల్డ్‌వార్

- స్టాళ్ల ముందున్న షెడ్డులు తొలగింపు
- గగ్గోలు పెడుతున్న వర్తకులు

ఆంక్షలు తగునా?



సూపర్‌బజారు స్టాల్ బయట తొలగించిన షెడ్డు

గోపాలపట్నం: ప్రతి నెలా వేల రూపాయలు మార్కెటింగ్ శాఖకు అద్దెలు చెల్లిస్తున్నా మార్కెటింగ్ శాఖ అధికారులు పెడుతున్న ఆంక్షలతో గోపాలపట్నం రైతుబజారులో పలువురు వర్తకులు ఆందోళన చెందుతున్నారు. బజారులోని దుకాణాల బయట ఎండ, వాన నుంచి నీడ కోసం ఏర్పాటుచేసుకున్న చిన్నపాటి షెడ్డుకూడా అడ్డంగా ఉందని తొలగించడంతో వర్తకులు కలవరపడుతున్నారు.రైతుబజారులోని సూపర్‌బజార్, డెయిరీ కౌంటర్, గృహమిత్రతో పాటు మరొక రెండు స్టాళ్ల బయట వర్తకులు సరుకులు విక్రయించుకోవడంలో సౌలభ్యం కోసం, ఎండవానల నుంచి కాస్త రక్షణ కోసం చిన్న షెడ్డులు ఏర్పాటు చేసుకుని సుమారు దశాబ్దకాలంగా వ్యాపారం చేస్తున్నారు. అయితే గత నెలలో మార్కెటింగ్ శాఖ అధికారులు స్టాళ్ల బయట నీడకోసం ఏర్పాటు చేసిన షెడ్డులు, చెక్క బల్లలను తొలగించాలని రైతుబజారుల ఎస్టేట్ అధికారులకు ఆదేశించారు. దీంతో ఈ స్టాళ్ల వద్ద వర్తకులు ఏర్పాటు చేసుకున్న చెక్క కౌంటర్‌లను తొలగించారు. దీంతో అప్పట్లో వర్తకులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. గోపాలపట్నం ప్రధాన రహదారిలో కూడా లేని విధంగా బజారులోని స్టాళ్లకు భారీగా అద్దెలు చెల్లిస్తే చాలీ చాలని స్టాళ్ల బయట వ్యాపార సౌలభ్యం కోసం ఏర్పాటు చేసిన బల్లలను తొలగించడం తగదని వాపోయారు. అయితే మార్కెటింగ్ శాఖ అధికారులను నిలదీసే ధైర్యంలేని వర్తకులు ఇబ్బందులు పడుతూనే వ్యాపారం చేసుకుంటున్నారు. కాగా ప్రస్తుతం స్టాళ్ల బయట ఏర్పాటు చేసిన చిన్నపాటి షెడ్డులను కూడా నీడ లేకుండా తొలగించడంతో అధికారుల తీరును వర్తకులు తప్పుబడుతున్నారు.

ఈ తొలగింపులపై అంతరార్థమేమిటి?

వాస్తవానికి బజారులో గల సూపర్‌బజార్, గృహమిత్ర వంటి కౌంటర్‌లు గోపాలపట్నం ప్రధాన రహదారిలో గల దుకాణాల కంటే ఎక్కువగానే అద్దెలు చెల్లిస్తున్నారు. శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో గల స్టాళ్లతో పోలిస్తే నగరంలోని రైతుబజారులకు గల అద్దెలే ఎక్కువ. కేవలం 8 అడుగుల పొడువు, 16 అడుగుల వెడల్పు ఉన్న ఈ కౌంటర్‌ల గుహమిత్ర స్టాల్‌కు నెలకు రూ.13300, సూపర్‌బజార్ స్టాల్‌కు రూ.13300 డెయిరీ కేంద్రానికి రూ.6000 అద్దె చెల్లిస్తుంటారు. ప్రభుత్వం నిర్మించిన ఈ స్టాళ్లు సరుకుల నిల్వకు, వ్యాపారం చేయడానికి ఏవిధంగానూ పరిపడవు దీంతో వ్యాపార సౌలభ్యం కోసం దాదాపు పదేళ్ల క్రితమే వర్తకులు స్టాళ్ల బయట షెడ్డులు, చిన్నపాటి కౌంటర్‌లు ఏర్పాటు చేసుకున్నారు. దీనివలన బజారుకు వచ్చే కొనుగోలుదారులకు గాని, ఇతర వ్యాపారులకు గాని ఎటువంటి ఇబ్బంది లేదు. ఇబ్బంది కలిగినట్టు గడిచిన పదేళ్లలో ఏ వినియోగదారుడుగాని ఫిర్యాదు చేసిన సందర్భాలు లేదు. అలాంటిది మార్కెటింగ్ శాఖ అధికారులు స్టాళ్ల వద్ద షెడ్డులు తొలగింపుపైనే ఎందుకు అంత శ్రద్ధ కనబరుస్తున్నారనే విషయం వర్తకులకు అంతుపట్టడం లేదు. రాష్ట్ర రైతుబజారుల కమిషనర్ కూడా బజారును ఎన్నోసార్లు సందర్శించినా ఏనాడు స్టాళ్ల బయట నీడ కోసం ఏర్పాటు చేసిన షెడ్డులు తొలగించాలని ఆదేశించలేదు. అలాంటిది గడిచిన పదేళ్లలో లేని ఇబ్బంది మార్కెటింగ్ శాఖ అధికారులకు ఇప్పుడే ఎందుకు కలిగిందనేని అంతుపట్టని ప్రశ్న. వర్తకులపై తమ ఆధిపత్యం చెలాయించడం కోసమా లేక మరేదైనా ఆశించి ఇలా ప్రవర్తిస్తున్నారా అనే విషయం చర్చనీయాంశంగా మారింది. అధికారుల ఆలోచన ఏదైనా బజారులోని వర్తకులు మాత్రం ఇబ్బందులు పడుతున్నారు. అయితే ఈ విషయంపై రైతుబజారుల ఉన్నతాధికారైన జాయింట్ కలెక్టర్ కల్పించుకుంటే గాని మార్కెటింగ్ శాఖ అధికారులు వర్తకుల ఇబ్బందిని అర్థం చేసుకునే పరిస్థితి కనిపించడం లేదు. బజారులో వర్తకులతో అధికారులకు జరగుతున్న కోల్డ్‌వార్ ముగియాలంటే జెసీ కల్పించుకోక తప్పదని వర్తకలు అభిప్రాయపడుతున్నారు.



సైకిల్ ర్యాలీలో పాల్గొన్న నేవీ ఉద్యోగులు

నేవీ ఉద్యోగుల సైకిల్ ర్యాలీ

ఎన్ఏడీ జంక్షన్: ఎన్ఏడీ కొత్తరోడ్డులో నేవీ ఉద్యోగులు బుధవారం సైకిల్ ర్యాలీ చేపట్టారు. ఐఎన్ఎస్ కులిష్ నౌక 16వ వార్షికోత్సవం సందర్భంగా ఉద్యోగులు సైకిళ్లపై డాక్‌యార్డ్ గేటు నుంచి ప్రారంభమై షీలానగర్, ఎయిర్‌పోర్ట్, ఎన్ఏడీ, గోపాలపట్నం, సింహాచలం మీదుగా తాటిపూడి జంక్షన్ వరకు ఈ ర్యాలీ వెళ్లింది. ప్రతి సంవత్సరం నౌక వార్షికోత్సవం సందర్భంగా ఇలా ర్యాలీ చేపడుతుంటామని ఉద్యోగులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో నేవీ ఉద్యోగులు పాల్గొన్నారు.



విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న ఎల్‌జీ పాలిమర్స్ సంస్థ ప్రతినిధి దక్షిణామూర్తి

విద్యార్థులకు ఎల్‌జీ పాలిమర్స్ పుస్తకాల వితరణ

గోపాలపట్నం: స్థానిక వెంకటాపురం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఎల్‌జీ పాలిమర్స్ సంస్థ సౌజన్యంతో పుస్తకాలు, బ్యాగ్‌లు, స్టేషనరీ అందజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సంస్థ హెచ్‌ఆర్ అండ్ ఐఆర్ బి.దక్షిణామూర్తి విద్యార్థులకు పుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎస్‌ఆర్ యాక్టివిటీలో భాగంగా తమ సంస్థ తరపున పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని ముఖ్యంగా వెంకటాపురం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్రతి యేటా పుస్తకాలు, స్టేషనరీ అందజేస్తున్నట్టు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని అన్నారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు జే.వి.రావు, ఈ.రామారావు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు



చంద్రన్న బీమా నగదును అందజేస్తున్న ప్రతినిధులు

చంద్రన్న బీమా పరిహారం అందజేత

శ్రీహరిపురం: రాష్ట్ర ప్రభుత్వం మృతుల కుటుంబాలను ఆదుకొనేందుకే చంద్రన్న బీమా పథకాన్ని ప్రవేశపెట్టిందని 46వ వార్డు టీడీపీ ప్రధాన కార్యదర్శి బర్రె సూర్యప్రకాశ్ అన్నారు. ఆయన వార్డు పరిధిలో ఇటీవల మృతి చెందిన ఒక్క కుటుంబానికి ప్రస్తుత సహాయంగా 5వేల రూపాయల చంద్రన్న బీమా పథకం సొమ్మును అందజేశారు .రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల మేలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా ఎన్ఎస్‌టీఎల్ ల్యాబ్ రైజింగ్ డే

ఎన్ఏడీ జంక్షన్: ఎన్ఎస్‌టీఎల్ 48వ ల్యాబ్ రైజింగ్ డే వేడుకలు నిర్వహించారు.వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిభిరానికి ముఖ్య అతిథిగా ఎన్ఎస్‌టీఎల్ సంచాలకులు ఓఆర్ నందగోపన్ హాజరై ప్రారంబించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం వల్ల పరోక్షంగా అత్యవసర స్థితిలో ఉన్న వారి ప్రాణాలు కాపాడగలుగుతామని అన్నారు.

ఏఎస్ రాజా బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిభిరంలో డాక్టర్లు అపర్ణ, శ్రీరామ రవిశంకర్, ఎన్ఎస్‌టీఎల్ మెడికల్ అధికారి సచిన్ భరద్వాజ్, హెచ్‌ఎన్ దాస్, సీహెచ్ వీఎస్‌ఎన్ మూర్తి, కె.అప్పలరాజు,సీహెచ్ చంద్రశేఖర్‌రావు, యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.



శిబిరాన్ని ప్రారంభిస్తున్న నందగోపన్



ఆరుబయట భోజనాలు చేస్తున్న భక్తులు

అప్పన్న దూర ప్రాంత భక్తుల ఇక్కట్లు

సింహాచలం: భక్తుల వసతుల కల్పనకే అధిక ప్రాధాన్యం ఇస్తున్నామంటూ ప్రకటనలు గుప్పిస్తున్న దేవస్థానం అధికారుల మాటలకు చేతలకు పొంతన ఉండడం లేదు. సింహాద్రినాథుడి దర్శనానికి దూర ప్రాంతాల నుంచి టూరిస్ట్ బస్సుల్లో వచ్చే భక్తులకు ఇబ్బందులు తప్పడం లేదు. సింహాచలం చేరుకుని వంటా వార్పు చేసుకుని కొండమీదకు వెళ్దామనుకునే భక్తులకు కాస్తంత నీడను కల్పించడంలో దేవస్థానం అధికారులు పూర్తిగా విఫలమయ్యారు. కొండదిగువ వారాంతపు సంత జరిగే ప్రాంతంలో గతంలో ఉండే భవనాన్ని ఆంధ్రాబ్యాంకు, ఎస్‌బీఐలకు అద్దె ప్రాతిపదికన కేటాయించారు. దీంతో అప్పటి వరకు భక్తుల ఏకైక నీడ కాస్తా కోల్పోయారు.

వైభవంగా జన్మాష్టమి వేడుకలు

గోపాలపట్నం: శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను పురస్కరించుకుని స్థానిక వెంకటాపురం గ్రామంలో శ్రీ కృష్ణ యాదవ యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా బుధవారం ఆలయంలో జరిగిన సామూహిక తులసి పుజా కార్యక్రమంలో పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వైసీపీ పశ్చిమ ఇన్‌చార్జ్ మళ్ల విజయప్రసాద్, నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బెహరా భాస్కరరావు, సంఘం అధ్యక్షులు పైడిరాజు, ఉరుకూటి మహాలక్ష్మి, స్థానిక నేతలు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



పూజాకార్యక్రమంలో పాల్గొన్న మళ్ల విజయప్రసాద్

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, ఉత్సవాలు... తదితర కార్యక్రమాల వివరాలను మాకు తెలపండి

విలేకరుల ఫోన్ నంబర్లు

గాజువాక	9985411180	ఉక్కుటౌన్‌షిప్	9966240100
గాజువాక టౌన్	9985411688	అగనంపూడి	9160903339
కూర్మన్నపాలెం	9246673446	పెదగంట్యాడ	7386962447
అక్కిరెడ్డిపాలెం	9618114765	ఆటో నగర్	9030939948

ప్రాంగణంలో పశువుల సంచారం

పిచ్చిమొక్కలు, పొదలతో అస్తవ్యస్తం

ఇదీ.. ఆటోనగర్ డి-బ్లాక్‌లోని పార్కు దుస్థితి

పేరుకే పార్కు!



(ఆటోనగర్) అధునాతన రీతిలో మోడల్ పార్కుగా అభివృద్ధి చేసి పారిశ్రామిక ప్రాంత ప్రజలకు, ఆటోనగర్ కార్మికులకు అంకితం చేస్తామని ఇచ్చిన హామీలు.. అలానే మిగిలిపోయాయి. ఆటోనగర్ డి బ్లాకులో అధునాతన రీతిలో పార్కును నిర్మించి తీరుతామని ఏపీఐఐసీ, ఐలా సిబ్బంది చేసిన తీర్మానం తెరమరుగయ్యింది. పార్కు అభివృద్ధి పేరుతో వెచ్చించిన నిధులు గంగలో కలిసిపోయాయి. పిల్లలకు ఆట వస్తువులు, స్విమ్మింగ్ పూల్, పెట్ పార్కు తదితర సదుపాయాలు కల్పిస్తామని చెప్పిన పార్కు ఆవరణలో పిచ్చి మొక్కలు, తుప్పలు వ్యాపించి ఉన్నాయి. ఖరీదైన క్రోటన్ మొక్కలు సంరక్షణ కరువై ఎండిపోయాయి. వాకింగ్ ట్రాక్ చుట్టూ ఉన్న పొదలు విష సర్పాలు, క్రిమి కీటకాలకు ఆవాసంగా మారాయి. సమీప కాలనీల్లోని పశువుల కాపరులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ఉన్న కొద్ది పాటి సౌకర్యాలను వినియోగించుకోవాలని వస్తున్న ఉత్సాహవంతులకు తరచూ తాళం వేసి ఉన్న పార్కు గేటు వెక్కిరిస్తూ కనిపిస్తోంది. కొంతలో కొంతయినా పార్కును అభివృద్ధి చేసి కనీస సదుపాయాలు కల్పించాలని పలువురు కోరుతున్నారు.




పార్కుకు తాళం!



ఎండి పోతున్న క్రోటాన్ మొక్కలు

ఆరాధన

నూకాంబిక అమ్మవారి ఆలయ వార్షికోత్సవం



పెదగంట్యాడ: చిననడుపూరులోని శ్రీనూకాంబిక అమ్మవారి ఆలయ నాలుగో వార్షికోత్సవ కార్యక్రమాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా బుధవారం కుంకుమ పూజలు, హోమాలు నిర్వహించారు. గురువారం అనుపు మహోత్సవం సందర్భంగా సుగంధ ద్రవ్యాలతో పంచామృతాభిషేకం నిర్వహిస్తామన్నారు. భారీ అన్నసమారాధన, అమ్మవారి ఊరేగింపు ఉంటుందని ఆలయ కమిటీ సభ్యులు ఇందల ఈశ్వరరావు, జగన్నాధరామునాయుడు, పెద వెంకటరమణ, కరణం అప్పారావు, ఇందల అప్పారావు, రాంబాబు, సోము నాయుడు, పెద రాంబాబు తెలియజేశారు.

విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ



విద్యా సామాగ్రిని అందజేస్తున్న మంత్రి రాజశేఖర్

అగనంపూడి: ఉక్కు నిర్వాసిత కాలనీ దిబ్బపాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు జాగృతి చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో బుధవారం స్టడీ మెటీరియల్, విద్యా సమాగ్రి అందజేశారు. ఈ కార్యక్రమానికి ఉక్కు గుర్తింపు యూనియన్ కార్యదర్శి మంత్రి రాజశేఖర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా చదువుకుని ఉత్తమ పౌరులుగా ఎదగాలన్నారు. కార్యక్రమంలో గుర్తింపు యూనియన్ అధ్యక్షుడు గంధం వెంకటరావు, సంస్థ చైర్మన్ ఎల్‌వీ రమణయ్య, ఎల్.గిరిజ, గుదే సుశీలగజేంద్రరావు, శీరంశెట్టి గోవిందరావు, పెదిరెడ్ల హరినాథ్, దానబాల పైడికొండ, ఉపాధ్యాయులు కరుణ, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

‘జీవీ కృష్ణారావు సేవలు భేష్’



కృష్ణారావును సత్కరిస్తున్న దృశ్యం

ఆటోనగర్: మాజీ కార్పొరేటర్ జీవీ కృష్ణారావు జన్మదినాన్ని పురస్కరించుకుని బుధవారం నియోజక వర్గ ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్యవైశ్య సంఘ సేవాదళ్ కార్యదర్శి సోము సతీష్‌కుమార్ మాట్లాడుతూ నియోజక వర్గ పరిధిలో ఆర్యవైశ్యుల సంక్షేమానికి జీవీ కృష్ణారావు కృషి అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సేవాదళ్ సభ్యులు మధుసూధన్ శెట్టి, జిల్లా కోశాధికారి కారుమూరి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

బూత్ కమిటీల నియామకానికి సన్నాహాలు: తిప్పల

కూర్మన్నపాలెం: వైసీపీతోనే అభివృద్ధి సాధ్యమని నియోజకవర్గ కన్వీనర్ తిప్పల నాగిరెడ్డి అన్నారు. 53 వార్డు సీడబ్ల్యూసీ కార్యాలయంలో వార్డు స్థాయి బూత్ కమిటీ, ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగిరెడ్డి మాట్లాడుతూ ఈ నెల 19వ తేదీన 5000 మందితో నియోజకవర్గ స్థాయి బూత్ కమిటీ కార్యక్రమానికి సన్నాహాలు చేస్తున్నామన్నాని తెలిపారు. కార్యక్రమంలో చిత్రాడ వెంకటరమణ, ప్రగడ వేణుబాబు, ఎన్నేటి రమణ, దుగ్గపు దానప్పలు, ముద్దపు దామోదర్, బొడ్డ సన్యాసిరావు, ఆడారి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

నిరంతర శిక్షణతోనే కళాభివృద్ధి సాధ్యం



కళాకారులకు బహుమతి ప్రదానం



నృత్యం చేస్తున్న కళాకారులు

ఉక్కు టౌన్‌షిప్: నిరంతర శిక్షణతోనే కళాభివృద్ధి సాధ్యమని సినీ దర్శక, నిర్మాత కారం వినయ అన్నారు. ప్రజానాట్య మండలి ఆధ్వర్యంలో ఉక్కు సీడబ్ల్యూసీ-1లో బుధవారం పలు ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కారం వినయ మాట్లాడుతూ క్రమశిక్షణ కలిగిన కళాకారుడికి సమాజంలో మంచి గుర్తింపు వుంటుందన్నారు. నాట్యమండలి ద్వారా కొత్త కళాకారులకు అవకాశం లభస్తుందన్నారు. మరో ముఖ్యఅతిథి ఉక్కు జీఎం కె.రంగారెడ్డి మాట్లాడుతూ కళా ప్రదర్శనల ద్వారా మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. రాజస్థాన్ కళాకారులు సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. కార్యక్రమంలో సీహెచ్ రామచంద్రరరావు, గుర్రం రమణ, చిరంజీవి, కేశవరావు, సంగమేశ్వరరావు, వివి రమణ, రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

మహిళాభ్యున్నతికి టీడీపీ పెద్దపీట: ఎమ్మెల్యే పల్లా



శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే పల్లా

ఆటోనగర్/ అక్కిరెడ్డిపాలెం: మహిళాభ్యున్నతికి తెలుగుదేశం పార్టీ విశేష కృషి చేస్తున్నదని ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. వేంకటేశ్వర కాలనీలో పద్మావతి మహిళా వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుల కోసం నిర్మిస్తున్న భవనానికి బుధవారం శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా పల్లా మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆది నుంచీ మహిళలకు పెద్ద పీట వేస్తోందని అన్నారు. డ్వాక్రా మహిళలకు మార్గదర్శకాలు చూపిస్తూ తక్కువ వడ్డీకే రుణాలు మంజూరు చేస్తోందని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఈగల పాటి యువశ్రీ, తులసి, సునంద తదితరులు పాల్గొన్నారు.

‘ఎస్సీ, ఎస్టీలపై అనుచిత వాఖ్యలు తగదు’

ఉక్కుటౌన్‌షిప్: ఎస్సీ, ఎస్టీలను కించపరిచే విధంగా రాష్ట్ర మంత్రి చేసిన వాఖ్యలను తక్షణమే విరమించుకోవాలని, ఎస్సీ, ఎస్టీల మనోభావాలను మంత్రి దెబ్బతీశారని స్టీల్‌ప్లాంట్ మాల మహానాడు నాయకులు బి.జగ్జీవన్‌రామ్, బయ్యే మల్లయ్య అన్నారు. ఈమేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఎస్సీ, ఎస్టీల ఓట్లతో పదవులు అనుభవించిన మంత్రి చివరకు దళితులను అవమానించడం సిగ్గుచేటన్నారు. మంత్రి చేసిన అనుచిత వాఖ్యలకు నిరసనగా గురువారం ఉదయం స్టీల్‌ప్లాంట్ ట్రైనింగ్ వద్ద భారీ ధర్నా నిర్వహించనున్నామని పేర్కొన్నారు.

పట్టాలోని షరతులను రద్దు చేయాలి: తిప్పల



మాట్లాడుతున్న వైసీపీ సమన్వయకర్త తిప్పల నాగిరెడ్డి

గాజువాక టౌన్: గాజువాక హౌస్ కమిటీ క్రమబద్ధీకరణలో ఇచ్చిన పట్టాలో షరతులను తొలగించాలని నియోజవవర్గ వైసీపీ సమన్వయకర్త తిప్పల నాగిరెడ్డి డిమాండ్ చేశారు. గాజువాక తహసీల్దార్ కార్యాలయం వద్ద బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టాలు ఎంతో అట్టహాసంగా ఇచ్చిన ప్రభుత్వ పెద్దలు, ఇందులోని షరతుల వల్ల చాలా ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. అనంతరం తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు మార్టుపూడి పరదేశి, వి.అప్పారావు, ఎన్నేటి రమణ, అప్పారావు, జివి.రమణ పాల్గొన్నారు.

‘26న చలో తహసీల్దార్ కార్యాలయం’

ప్రజలకు చెల్లని పట్టాలు ఇచ్చి ప్రభుత్వం చాలా మోసం చేసిందని సీపీఐ(ఎం) నాయకులు ఆరోపించారు. యూనియన్ కార్యాలయంలో బుధవారం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ పట్టాలో ఇచ్చిన షరతులను తొలగించలని డిమాండ్ చేశారు. ఈ నెల 23న గాజువాకలో భారీ బహిరంగ సభ నిర్వహించి కార్యాచరణ ప్రకటిస్తామని పేర్కొన్నారు. 26న చలో ఎంఆర్ఓ ఆఫీసు కార్యక్రమాన్ని చేపడుతున్నామని, వేలాది మంది ప్రజలు హాజరుకావాలని కోరారు. కార్యక్రమంలో బి.గంగారాం, ఎం.రాంబాబు, జి.సుబ్బారావు, కె.కిరీటం పాల్గొన్నారు.